


నేటి దినపత్రిక

# సూర్య

ఉత్తరాంధ్ర

మంగళవారం
04-02-2025
పేజీలు 9

www.suryaa.com

విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం

విజయనగరం శ్రీకాకుళం


## ఏపీకి 200 వందే భారత్.. 100 నవ భారత్ రైళ్లు

### - దశల వారీ కేటాయింపులకు కేంద్రం అంగీకారం
### - రాష్ట్రంలో రైల్వే అభివృద్ధికి రూ. 9147 కోట్లు
### - వెయ్యి కిలోమీటర్ల ప్రయాణానికి రూ. 450 మాత్రమే
### : వాల్తేర్ డీఆర్ఎం మనోజ్ కుమార్ సాహు



**విశాఖపట్నం, ఫిబ్రవరి 3, మేజర్‌న్యూస్**

విశాఖ కేంద్రంగా ఉన్న వాల్తేర్ రైల్వే డివిజన్ త్వరలోనే మరింత వేగంగా అభివృద్ధి చెందుతుందని వాల్తేర్ డీఆర్ఎం మనోజ్ కుమార్ సాహు ఆశాభావం వ్యక్తం చేశారు. సోమవారం డీఆర్ఎం కార్యాలయంలో రైల్వే అధికారులు బడ్జెట్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేటాయింపులపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఏపీలో రైల్వే కోసం రూ. 9147 కోట్లు బడ్జెట్‌లో కేటాయించారని వివరించారు. అలాగే రాష్ట్రాని కి 200 వందే భారత్, 100 నవ భారత్ రైళ్లను దశలు వారిగా కేటాయింపునకు కేంద్రం అంగీకారం తెలిపిందన్నారు. అమృత భారత్ స్టేషన్‌ల అభివృద్ధికి రూ. 800 కోట్లు కేటాయించిందని చెప్పారు. దువ్వాడ, సింహాచలం, కొత్తవలస, నౌపడ, అరుకు, చీపురుపల్లి, విజయనగరం, బొబ్బిలి, పార్వతీపురం, జైపూర్ తదితర స్టేషన్లు అమృత్ భారత్ స్టేషన్ల.. విశాఖ జోన్‌లో ఉండటం సంతోషంగా ఉందన్నారు. కేంద్రం ప్రకటించిన బడ్జెట్‌తో వాల్తేర్ రైల్వే డివిజన్ శరవేగంగా అభివృద్ధి చెందుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. రూ.500 కోట్లతో విశాఖపట్నం స్టేషన్ ఆధునీకరణకు కేటాయించారని త్వరలోనే ఆ పనులు వేగవంతమవుతాయని వివరించారు. వాల్తేర్ డివిజన్‌లో అధికంగా రైళ్లు కేటాయింపునకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామని డిఆర్ఎం మనోజ్ కుమార్ సాహూ స్పష్టం చేశారు. అమృత్ భారత్ రైల్‌లో ప్రయాణం తక్కువ ధరలో ఇచ్చేందుకు రూపకల్పన చేసినట్లు తెలిపారు. 1000 కిలో మీటర్ల రైలు ప్రయాణానికి రూ. 450గా టికెట్ ధరను నిర్ణయించినట్లు తెలిపారు. ప్రస్తుతం విశాఖపట్నం నుంచి నాలుగు వందే భరత్ ట్రెయిన్లు నడుపుతున్నామని పేర్కొన్నారు. 300 కిలోమీటర్లు ఆధునీకరణతో రైల్వే ట్రాక్ నూతనంగా నిర్మిస్తున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో రైల్వే అభివృద్ధి కేటాయించిన నిధులను వివరించారు. ఇది యూపీఏ హయాంలో కంటే 11 రెట్లు అధికమన్నారు. అలాగే రాష్ట్రంలో రూ. 84,559 కోట్ల ప్రాజెక్టు పనులు జరుగుతున్నాయని చెప్పారు.

## ఘనంగా వసంత పంచమి వేడుకలు

**విజయనగరం టౌన్ , ఫిబ్రవరి 3, మేజర్ న్యూస్**

వసంత పంచమి సందర్భంగా రెండో బాసరగా ప్రసిద్ధి గాంచిన విజయనగరంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో సోమవారం సామూహిక అక్షరాభ్యాసాలు ఘనంగా జరిగాయి. పిల్లలకు అక్షరాభ్యాసాలు చేసేందుకు రాష్ట్ర నలుమూలల నుంచే కాకుండా ఒడిశా, చత్తీస్‌ఘడ్ రాష్ట్రాల నుంచి సైతం వేలాదిగా తరలి వచ్చారు. రెండు నెలల ముందు నుంచే అక్షరాభ్యాసాల కోసం టోకెన్లు పొందడంతో ఆదివారం రాత్రికే ఇతర ప్రాంతాల వారంతా విజయనగరం చేరుకున్నారు. ఈనేపథ్యంలో జిల్లా కేంద్రంలో హోటళ్లు, లాడ్జీలు కిటకిటలాడాయి. సోమవారం వేకువ జాము నుంచే అక్షరాభ్యాసాలు ప్రారంభమై బ్యాచ్‌ల వారీ సాయంత్రం వరకు కొనసాగాయి.



# గోపాలపట్నం జెడ్పీ స్కూల్లో దుర్గంధం..!

### 13 మంది విద్యార్థులకు అస్వస్థత - ఉలిక్కిపడ్డ జిల్లా యంత్రాంగం
### -ఆఘమేఘాలపై వైద్య సేవలు అందించిన అధికారులు - అదుపులో పరిస్థితి



**విశాఖపట్నం, ఫిబ్రవరి 3, మేజర్‌న్యూస్ :**

మహా నగరంలోని గోపాలపట్నం దరి వెంకటాపురం బీసీ కాలనీలోని జిల్లా పరిషత్ పాఠశాల్లో పలువురు విద్యార్థులు సోమవారం తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. తరగతి గదుల్లో తీవ్ర దుర్వాసన వచ్చింది. దీంతో13 మంది విద్యార్థులకు వాంతులయ్యాయి. అనంతరం వారు కళ్లు తిరిగి కింద పడిపోయారు. పాఠశాలలోని ఉపాధ్యాయులు, సిబ్బంది వెంటనే స్పందించి.. సమీపంలోని గోపాలపట్నం ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అయితే ప్రస్తుతం విద్యార్థుల పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు వెల్లడించారు. బాధితులంతా 8, 9 తరగతుల విద్యార్థులని పాఠశాల సిబ్బంది వెల్లడించారు. విద్యార్థులకు తీవ్ర అస్వస్థతపై జిల్లా ఉన్నతాధికారులు సైతం స్పందించారు. ఈ ఘటనపై వారు ఆరా తీశారు. విద్యార్థులకు మెరుగైన చికిత్స అందించాలని ప్రభుత్వ వైద్యులను ఆదేశించారు. అలాగే పాఠశాలలోని తరగతి గదుల్లో అపరిశుభ్రతపై ప్రధాన ఉపాధ్యాయుడితోపాటు సిబ్బందిపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాల తరగతి గదులతోపాటు పరిసర ప్రాంతాలను శుభ్రం చేయాలని ఆదేశించారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలంటూ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడిని ఆదేశించారు. ఈ నేపథ్యంలో ఈ వ్యవహారంపై ప్రభుత్వం సైతం సీరియస్ అవుతుంది. ఇప్పటికే విద్యా శాఖ మంత్రి నారా లోకేష్.. ఈ తరహా ఘటనలపై ఆయన ఆరా తీస్తున్నారు. ఈ తరహా ఘటనలు చోటు చేసుకుంటే.. వెంటనే జిల్లా అధికారులు అప్రమత్తం కావాలని ఆయన ఇప్పటికే ఆదేశాలు జారీ చేసిన విషయం విధితమే. జరిగిన సంఘటన తెలిసిన వెంటనే స్థానిక ఎమ్మెల్యే గణబాబు తనయుడు మౌర్యసింహా ఆస్పత్రికి వెళ్లి బాధితులను పరామర్శించి వారికి మెరుగైన వైద్యం అందేలా చర్యలు చేపట్టారు. పరిస్థితిని ఎప్పటికప్పుడు తండ్రి గణబాబుకు అందిస్తూ జిల్లా యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ జగదీశ్వరరావు ఆరోగ్య కేంద్రానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్, స్థానిక నేతలు పెద్ద ఎత్తున ఆస్పత్రికి చేరుకుని విద్యార్థులను పరామర్శించారు. విద్యార్థులంతా క్షేమంగా ఉన్నారని తెలుసుకున్న యంత్రాంగం ఊపిరి తీసుకుంది.

## రథసప్తమి ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్



**శ్రీకాకుళం, ఫిబ్రవరి 3, మేజర్ న్యూస్**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన అరసవిల్లి సూర్యనారాయణ స్వామి ఆలయంలో రథసప్తమి వేడుకలు రేపు జరగనున్నాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ భక్తుల సౌకర్యార్థం చేసిన ఏర్పాట్లను పరిశీలిస్తున్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా స్వామివారిని దర్శించుకునేందుకు క్యూలైన్లను ఏర్పాటు చేశారు. తాగునీటి సౌకర్యం, వైద్య సదుపాయం, పారిశుద్ధ్యం, భద్రత వంటి ఏర్పాట్లను కూడా పర్యవేక్షిస్తున్నారు. అలాగే పలు సూచనలు చేశారు. కలెక్టర్ స్వప్నిల్ దినకర్ మాట్లాడుతూ, “భక్తుల సౌకర్యానికి అన్ని ఏర్పాట్లు చేశాం. ఎలాంటి ఇబ్బందులు లేకుండా స్వామివారిని దర్శించుకునేలా చూస్తాం” అని అన్నారు.

## సమన్వయం, సమయస్ఫూర్తితో విధులు నిర్వర్తించాలి

### భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు
### :జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి

**శ్రీకాకుళం ఫిబ్రవరి 3, మేజర్‌న్యూస్**

రథసప్తమి వేడుకలకు పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేశామని కట్టుదిట్టమైన బందోబస్తు రథసప్తమి వేడుకలు ప్రశాంతంగా జరిగేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టడం జరిగిందని శ్రీకాకుళం జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర్ రెడ్డి తెలిపారు., రథసప్తమి సందర్భంగా నేటి రాత్రి నుంచి శ్రీ అరసవిల్లి సూర్యనారాయణ స్వామివారి దర్శనానికి వచ్చిన భక్తులకు ఎటువంటి మిగతా 2లో



## గ్రామాభివృద్ధికి నిధులు సద్వినియోగం చేసుకోండి

### రాష్ట్ర వ్యవసాయశాఖ శాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

కోటబొమ్మాళి, ఫిబ్రవరి 3, మేజర్ న్యూస్: గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు కోసం మంజూరు చేసిన నిధులను కార్యకర్తలు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర వ్యవసాయశాఖ, మత్స్యకార, పాడిపరిశ్రమ శాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పిలుపు నిచ్చారు. సోమవారం స్థానిక ఎన్టీఆర్ భవనంలో ఆయన మాట్లాడుతూ డ్రైనేజీలు, లింకురోడ్లు, సీసీరోడ్లు, పాఠశాల ప్రహారీలు అను నిర్మాణం చేపట్టాలని, ప్రతి కార్యకర్త గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా పని చేయాలని పిలుపు నిచ్చారు. కార్యకర్తలు, నాయకులు వీర్భాబావాలకు పోకుండా అభివృద్ధి చేసుకోవాలని, ప్రజాసంక్షేమమే ధ్యేయంగా పని చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. ప్రతి ఒక్కరి సమస్య అంచలంచలుగా నెరవేర్చేందుకు కృషి చేస్తానని, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలన్ని నెరవేర్చేందుకు కట్టుబడి ఉందని ఆయన హామీ ఇచ్చారు. సూపర్ సిక్స్ అమలలో ఎటువంటి రాజీ లేదని , ఇప్పటికే కొన్ని పథకాలు అమలు చేశామని, మిగిలినవి త్వరలో అమలు చేసేందుకు సిద్దంగా ఉందని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో ఆయనతోపాటు మాజీ పీఏసీఎస్ అధ్యక్షుడు కింజరాపు హరివరప్రసాద్, టీడీపీ నేతలు చౌదరి బాబ్జి, బోయిన గోవిందరాజులు తదితరులు పాల్గొన్నారు.



### ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

## ముందస్తు జన్మదిన వేడుకలు ప్రారంభం

### కూటమి శ్రేణుల ఆధ్వర్యంలో భారీ స్థాయిలో వేడుకలు



**విశాఖపట్నం, ఫిబ్రవరి 3, మేజర్‌న్యూస్**

దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ముందస్తు జన్మదిన వేడుకలు సోమవారం ప్రారంభమయ్యాయి. వంశీ అభిమానులు, పార్టీ నాయకులు, స్థానిక మున్సిపల్ స్టేడియం వద్ద ఉన్న కళ్యాణ మండపంలో ప్రజలు అట్టహాసంగా ఈ వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు మధ్య ఆయన భారీ కేక్ కట్ చేశారు. అనంతరం వంశీ ప్రసంగిస్తూ గత ఎన్నికలలో దక్షిణ నియోజకవర్గంలో 35 వార్డు ప్రజలు తనకు అత్యధిక మెజార్టీ ఇచ్చారని, వారి అభిమానాన్ని ఎన్నటికీ మర్చిపోలేనని చెప్పారు. ఈ నియోజకవర్గ ప్రజలు తనకిచ్చిన అధికారాన్ని సద్వినియోగం చేసుకొని ఈ ప్రాంత ప్రజలకు ఎప్పటికీ గుర్తుండిపోయేలా అభివృద్ధి కార్యక్రమాలు చేప డతానని తెలియజేశారు. ఈ సందర్భంగా అభిమానులు, టీడీపీ, జనసేన, బిజెపి నాయకులతో కలిసి వంశీకృష్ణ విందులో పాల్గొన్నారు.

## కేజీహెచ్‌లో ఇక పేదలకు క్యాన్సర్ వైద్యం

### రూ.40 కోట్లతో అందుబాటులోకి లేనాక్ మిషన్ -ఇన్‌స్టాలేషన్ ప్రక్రియ పూర్తి -మరో మూడు నెలల్లో రోగులకు సత్వర సేవలు -బ్రెయిన్ ట్యూమర్ రోగులకు వారంలోనే మెరుగైన వైద్యం -గతేడాది కాలంలో భారీగా పెరిగిన ఓపి, ఐపి సేవలు : కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ పి.శివానంద

**విశాఖపట్నం, ఫిబ్రవరి 3, మేజర్‌న్యూస్**



క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న రోగులకు ఇకపై కింగ్ జార్జ్ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించనున్నట్టు ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్. పి.శివానంద వివరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి ఎం.టి కృష్ణ బాబు, డిఎంఈ నరసింహులు సూచనలు, సలహాలు పాటిస్తూ కేజీహెచ్ ఆసుపత్రిలోని సమగ్ర క్యాన్సర్ విభాగం ద్వారా మెడికల్ ఆంకాలజీ,రేడియేషన్ ఆంకాలజీ, సర్జికల్ ఆంకాలజీ మూడు విభాగాల్లో రోగులకు ఎక్కడ ఎటువంటి ఇబ్బంది లేకుండా వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు. గతేడాదిలో కేజీహెచ్ లో ఈ మూడు విభాగాలకు సంబంధించి భారీగా ఓపి,ఐపి మైనర్, మేజర్ సర్జరీలు జరిగినట్లు వారు తెలిపారు. ముఖ్యంగా మెడికల్ ఆంకాలజీ విభాగ అధిపతి డాక్టర్ కే.శిల్ప, రేడియేషన్ ఆంకాలజీ విభాగధిపతి డాక్టర్ పాండురంగ కుమారి, సర్జికల్ ఆంకాలజీ విభాగ అధిపతి డాక్టర్ నాయక్ ఆధ్వర్యంలో రోగులకు పూర్తిస్థాయిలో ఉచితంగా ఖరీదైన వైద్యం అందించడంతోపాటు లక్షలాది రూపాయలు విలువగల ఆపరేషన్లు కూడా సకాలంలో అందిస్తున్నట్లు సూపర్డెంట్ తెలిపారు. ఉత్తరాంధ్ర జిల్లాలలతో పాటు మిగతా 2లో

# కేజీహెచ్‌లో ఇక పేదలకు క్యాన్సర్ వైద్యం

(మొదటి పేజీ తరువాయి)



తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాలో ఒడిస్సా, అండమాన్ నికోబార్ ప్రాంతాల నుంచి కూడా రోగులు కేజీహెచ్ లో క్యాన్సర్ వైద్య సేవలకు తరలివస్తున్నట్లు పేర్కొన్నారు. ఒక్క రేడియేషన్ అంకాలజీ విభాగానికి ఏడాదికి ఎనిమిది వందల మంది వరకు చికిత్స పొందుతున్నట్లు ఆయా విభాగ అధిపతి డాక్టర్ పాండురంగకుమారి తెలిపారు. ఇప్పటివరకు రేడియేషన్ అవసరమైన రోగులకు కోబాల్ట్60 మిషన్ ద్వారా వైద్యం చేస్తున్నట్లు ఇకపై రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా అందుబాటులో తెచ్చిన 40 కోట్ల విలువ గల లినాక్ మిషన్ ద్వారా క్యాన్సర్ రోగులకు శరీరంలో ఏ ప్రాంతంలో క్యాన్సర్ కణాలు ఉన్న గుర్తించి వాటికి సకాలంలో వైద్య సేవలు అందించనున్నట్లు ఆమె తెలిపారు. ఈ అడ్వాన్స్డ్ మిషన్ ద్వారా బ్రెయిన్ ట్యూమర్ వంటి రోగాలను సైతం వారం రోజులు వ్యవధిలోనే పూర్తిస్థాయిలో నయం చేసే విధంగా చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. వాస్తవానికి ఇదే వైద్య సేవలు ప్రైవేట్ ఆసుపత్రులకు వెళితే రెండు నుంచి పది లక్షల వరకు ఖర్చు అవుతుందని, కానీ కేజీహెచ్ లో మాత్రం పూర్తిగా ఉచితంగానే ఆయా వైద్య సేవలు అందిస్తున్నట్లు ఆసుపత్రి సూపరింటెంట్ శివానంద్ పేర్కొన్నారు. అయితే ప్రభుత్వం 40 కోట్లతో విలువ చేసిన ఈ లినాక్ మిషన్ ఇన్స్టలేషన్ ప్రక్రియ పూర్తయినప్పటికీ రోగులకు సేవలు అందించేందుకు మరో మూడు నెలల సమయం పడుతుందని పూర్తిస్థాయిలో మిషన్ రన్నింగ్‌లోకి వచ్చిన తర్వాత రోగులకు మరింత మెరుగైన వైద్యం అందించనున్నట్లు తెలిపారు.

**విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు**

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతి గ్రామస్థాయి నుంచి ప్రజలకు క్యాన్సర్ వ్యాధిపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు కల్పిస్తున్నామని గ్రామస్థాయిలో క్యాన్సర్ రోగులను గుర్తించి వారికి మెరుగైన వైద్యం అందించేందుకే కేజీహెచ్ ఔట్ రీచ్ చేస్తున్నారని, వారంరోజులకి కేజీహెచ్ లో అవసరమైన పరీక్షలు నిర్వహించి ఉచితంగా సేవలు అందిస్తున్నట్లు సూపరింటెంట్ డాక్టర్ శివానంద తెలిపారు. వారంలో రెండు రోజులు ఇలా ప్రత్యేకంగా ఓపి సేవలు నిర్వహించి రోగులకు ఇబ్బంది లేకుండా చూస్తున్నట్లు పేర్కొన్నారు. సాధారణ క్యాన్సర్ తో పాటు బ్రెస్ట్ క్యాన్సర్ పై కూడా మహిళలకు పూర్తిస్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నారని ఆసుపత్రికి వచ్చే ఇతర ప్రాంతాల నుంచి రోగులకు కూడా వైద్య సేవలతో పాటు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

# సమన్వయం, సమయస్ఫూర్తితో విధులు నిర్వర్తించాలి

(మొదటి పేజీ తరువాయి)

అసౌకర్యం కలగకుండా విధులు నిర్వర్తించాలని పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ దిశ నిర్దేశలు చేశారు. భక్తుల దర్శనానికి, వాహనాల రాకపోకలకు ఎటువంటి అంతరాయం కలగకుండా ప్రతి ఒక్కరు నిబద్ధతతో పనిచేసే రథసప్తమి వేడుక ప్రశాంతంగా జరిగేటట్లు విధులు నిర్వహించాలని పోలీసు అధికారులకు సిబ్బంది కు సోమవారం అరసవల్లి లో రథసప్తమి వేడుకలకు బందోబస్తు విధులు నిర్వహించడానికి వచ్చిన పోలీసు అధికారులు , సిబ్బందికి జిల్లా ఎస్పీ పలు అంశాలపై దిశ నిర్దేశాలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎంతో భక్తి శ్రద్ధలతో దర్శనమనకు రానున్న భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా క్యూ లైన్లలో భక్తులను దర్శనానికి అనుమతించాలని ఎస్పీ తెలిపారు. ద్విచక్ర వాహనాలు, ఆటోలు, కార్లు బస్సులు నిలుపెందేకు పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేయడమైనదని భక్తులు పై విషయాన్ని గమనించి పార్కింగ్‌నకు నిర్దేశించిన స్థలాల్లో వాహనాలను పార్కింగ్ చేయించాలన్నారు. దాతలు, టికెట్ల మేరకు ప్రత్యేక దర్శన మార్గాలు ఏర్పాటు చేయడం మనదని అన్నారు. భక్తులకు, విధులు నిర్వహించటానికి వచ్చిన సిబ్బందికి ఎటువంటి అసౌకర్యం లేకుండా వైద్య శిబిరాలు, మంచినీళ్లు ఏర్పాటు చేసి అవసరాననికి తగ్గట్టుగా అందుబాటులో ఉంచాలని అధికారులను ఎస్పీ ఆదేశించారు.మొత్తం బందోబస్తుని 20 సెక్టార్ లగా విభజించి ముగ్గురు అదనపు ఎస్పీలు పర్యవేక్షణలో, డీఎస్పీలు తోపాటు ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది మొత్తంగా సుమారు 2300 మంది సిబ్బందితో బందోబస్తును సెక్టార్ లగ విభజించామన్నారు. బందోబస్తును విజయవంతంగా పూర్తి చేయుటకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయడమైనది ఎస్పి తెలిపారు. సమయస్ఫూర్తితో పోలీసు అధికారులు సిబ్బంది వ్యవహరించి భక్తుల రద్దీ దృష్ట్యా ప్రత్యమ్నాయ చర్యలు చేపట్టి భక్తులు ప్రశాంతంగా దర్శనం చేసుకున్న విధంగా చర్యలు చెట్టలన్నారు. భక్తులకు అందుబాటులోను ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. సిబ్బంది ప్రతి ఒక్కరు ఎవరికి నియమించిన స్థానంలో అప్పగించిన విధులు నిర్వర్తించి, భక్తులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించి ఎటువంటి తోపులాట్లు, అవాంతరాలు జరగకుండా అంకితభావంతో విధులు నిర్వర్తించి రథసప్తమి వేడుక బందోబస్తును విజయవంతంగా పూర్తి చేస్తారని జిల్లా ఎస్పీ ఆకాంక్షించారు. అనంతరం జిల్లా కలెక్టరు స్వప్నల్ దినకర్ పుండ్కర్‌తో జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి ఆలయ ప్రాంగణంలో సందర్శించి దర్శన మార్గాలు, క్యూలైన్లు ప్రదేశాలను పరిశీలించారు. ఈ సమావేశంలో శ్రీకాకుళం అదనపు ఎస్పీలు కెవి రమణ, పి.శ్రీనివాస రావు, అనకాపల్లి అదనపు ఎస్పీ దేవా ప్రసాద్, పార్వతీపురం ఏఎస్పి అంకిత సురాన, డీఎస్పీలు ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# రథసప్తమిలో హెలికాప్టర్ సందడి

## ప్రజల డిమాండ్ మేరకు ఫిబ్రవరి 5వ తేది వరకు పొడిగింపు

శ్రీకాకుళం, ఫిబ్రవరి 3, మేజర్‌న్యూస్

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన అరసవల్లి సూర్యనారాయణ స్వామి ఆలయంలో రథసప్తమి వేడుకలు రాష్ట్ర ప్రభుత్వ పండగగా నిర్వహించిన మొదటి సంవత్సరం జిల్లా యంత్రాంగం చేసిన ఏర్పాట్లు భక్తులు, పర్యాటకుల మనస్సును హత్తుకున్నాయి. మూడు రోజుల ఉత్సవాల్లో భాగంగా చేసిన ఏర్పాట్లు పై పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రేపటితో ముగియనున్న హెలికాప్టర్ రైడ్ ప్రజల డిమాండ్ మేరకు ఫిబ్రవరి 5వ తేది వరకు పొడిగింపు చేయడం జరుగుతుందని డ్వామా పి.డి బి. సుధాకర తెలిపారు. తొలి రోజైన ఆదివారం ఉదయం 80ఫీట్ రోడ్లో సూర్యనమస్కారాలు, ఎన్ టి ఆర్ మునిసిపల్ హై స్కూల్ మైదానంలో గ్రామీణ క్రీడలు, సాయంత్రం ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజల హృదయాల్లో పదిలమయ్యాయి. అయితే, ఈ వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది హెలికాప్టర్ రైడ్. భక్తులు హెలికాప్టర్‌లో ఎక్కి ఆలయ పరిసరాలను విహరించడం ఎంతో ఆనందాన్ని కలిగించింది. ఈ హెలికాప్టర్ రైడ్ చాలా మందికి కొత్త అనుభూతిని అందించింది. తొలి రోజు బుకింగ్స్ ఊహించ లేకపోయారు. ఒకేసారి వేలాది మంది వెబ్ సైట్ సందర్శించడంతో టికెట్స్ బుక్ చేసేయడంతో వెబ్ సైట్ సర్వర్ పై ఒత్తిడి పడింది. మొత్తానికి ఒక ట్రిప్పులో ఆరుగు చొప్పున 8 నిమిషాల పాటు విహరించడం నగర వాసుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. ఇక మధ్యాహ్నం 3.00 కాలేజీ రోడ్డు నుండి ప్రారంభమైన శోభాయాత్ర కూడా ఒక ప్రత్యేక ఆకర్షణగా ప్రజల హృదయాల్లో నిలిచింది. ఈ శోభాయాత్రలో సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మొత్తం మీద, ఈ సంవత్సరం రథసప్తమి వేడుకలు హెలికాప్టర్ రైడ్, శోభాయాత్రతో ఎంతో వైభవంగా జరిగాయి.

# హిందూ ధర్మప్రచార పరిషత్ ఆధ్వర్యంలో రథసప్తమి వేడుకలు

విశాఖపట్నం, ఫిబ్రవరి 3, మేజర్‌న్యూస్

తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మ ప్రచార పరిషత్ విశాఖపట్నం జిల్లా శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం విశాఖ నగరంలోని మురళీనగర్ వైశాఖి స్పోర్ట్స్ పార్కులో రథసప్తమి వేడుకలు ఘనంగా నిర్వహిస్తామని ప్రోగ్రాం అసిస్టెంట్ చల్లా సత్యన్నారాయణ సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. దీనికి సంబంధించిన బ్యానర్ ను ప్రదర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మంగళవారం ఉదయం ముందుగా ఆదిత్య పారాయణం చేసి, అనంతరం సూర్య నమస్కారాలు యోగా చేస్తామన్నారు. అనంతరం ప్రముఖుల దార్మికోపన్యాసం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమాన్ని విశాఖపట్నం జిల్లా హిందూ ధర్మ ప్రచార కమిటీ మరియు ఆర్ట్ ఆఫ్ లివింగ్ సమన్వయంతో నిర్వహిస్తా రన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మ ప్రచార పరిషత్ సభ్యులు పి.సత్యకుమార్, ఎంకెవివి సత్యన్నారాయణ, వి.వి.గోపాలరావు, ఎం.కాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.




# ఫీజు పోరుకు తరలిరండి

## రాష్ట్ర కళింగకార్పోరేషన్ మాజీ డైరెక్టర్ హేమసుందరరాజు



కోటబొమ్మాళి, ఫిబ్రవరి 3, మేజర్ న్యూస్:

మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్. జగన్మోహన్‌రెడ్డి పిలుపు మేరకు రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న విద్యార్థుల ఫీజు బకాయిలు విడుదల చేయాలని కోరుతు టెక్కలి నియోజకవర్గ సమన్వకర్త పేరాడ తిలక్ ఆధ్వర్యంలో ఈనెల 5న శ్రీకాకుళం కలెక్టర్ కార్యాలయం వద్ద ఫీజుపోరు కార్యక్రమానికి వైకాపా నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరు కావాలని రాష్ట్ర కళింగ కర్పోరేషన్ మాజీ డ్కెరెక్టర్ సంపతిరావు హేమసుందరరాజు సోమవారం పిలుపు నిచ్చారు. విద్యార్థులకు ప్రభుత్వం ఫీజులు చెల్లింకపోవడంతో కళాశాల యాజమాన్యం విద్యార్థులు పై ఒత్తిడి పెట్టి పీజులు కట్టాలని గట్టిగా చెప్పడంతో విద్యార్థులు, తల్లిదండ్రులు నానా ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం ఫీజు చెల్లించే వరకు ఉద్యమం చేసి ప్రజలకు అండగా ఉందామని ఆయన పిలుపు నిచ్చారు. అలాగే ఇటీవల టెక్కలి నియోజకవర్గంలో 26 కమిటీల అధ్యక్షులకు అయన అభినందనలు తెలియజేశారు.

## జిల్లా కి వంద పడకల క్యాన్సర్ ఆసుపత్రి కావాలి :భీశెట్టి బాబ్జి



విజయనగరం టౌన్ , ఫిబ్రవరి3 ( మేజర్ న్యూస్ ):

విజయనగరం, శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం జిల్లాల్లో పెరిగిపోతున్న క్యాన్సర్ రోగులకు ఆధునిక చికిత్స అందించే వంద పడకల క్యాన్సర్ ఆసుపత్రిని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మంజూరు చేయాలని జిల్లా పౌర వేదిక అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి రాష్ట్ర ప్రభుత్వాని డిమాండ్ చేశారు. సోమవారం పౌర వేదిక బృందం తో కలిసి పెద్ద చెరువు గట్టున ఉన్న మహాత్మా గాంధీ విగ్రహం కి నివాళులు అర్పించి ప్లకార్డులు చూపిస్తూ ఒక గంట సేపు మౌన దీక్ష నిర్వహించారు. అనంతరం భీశెట్టి మాట్లాడుతూ విజయనగరం, శ్రీకాకుళం, పార్వతీపురం జిల్లాల్లో క్యాన్సర్ బాధితులకు సరైన వైద్యం అందక రాకాసి కణాలతో తెగించి పోరాటం చేస్తూనే ప్రాణాలు కోల్పోతున్నారని,క్యాన్సర్ బాధితుల కుటుంబాల పరిస్థితి చూసి మనసు కుదేలయిపోతుందని ముఖ్యంగా యువతకు గొంతు క్యాన్సర్, మహిళలకు గర్భాశయ క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్ లు తీవ్రంగా ఉన్నాయని,రాష్ట్ర ప్రభుత్వం సర్వే ప్రకారం ప్రతి వంద ఇళ్లలో ఒక క్యాన్సర్ బాధితుడు ఉన్నాడని,క్యాన్సర్ మహమ్మరి గా మారిపోయి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతోందని క్యాన్సర్ లక్షణాలు బయట పడేటప్పటికే మొదటి దశ,రెండో దశ, మూడో దశ దాటిపోయి మృత్యువాత పడుతున్నారని మంత్రి నారా లోకేష్ యువ గళం పాదయాత్రలో జిల్లా కి ప్రభుత్వ క్యాన్సర్ ఆసుపత్రి మంజూరు చేస్తామని హామీ ఇచ్చారని దాని అమలు చెయ్యాలని భీశెట్టి కోరారు.ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హ్యాండ్స్ ఇబ్రాస్ అసోసియేషన్ ప్రతినిధులు మీనా, స్రవంతి, దవడ కొండబాబు, శ్రీను,జె.ఈశ్వర ప్రసాద్,టి. రామ్మోహన్ రావు, టి.రాజారావు,శ్రీను,రమణ,తిరుపతి రావు,చిరంజీవి, నాగభూషణం, తదితరులు పాల్గొన్నారు.

# నాటకరంగాన్ని బ్రతికించండి

## - సీనియర్ నటి కేశిరెడ్డి.రాజ్యలక్ష్మి - శ్రీకాకుళంలో ఉభయ రాష్ట్రాలకు నాటక పోటీలు



శ్రీకాకుళం ఫిబ్రవరి 3 మేజర్ న్యూస్

నాటకరంగానికి ప్రాణంపోసి బ్రతికించాలని, శ్రీ ముత్యాలమ్మ కళానికేతన్ వ్యవస్థాపకులు కేశిరెడ్డి రాజేశ్వరి సోమవారం అన్నారు. పిఎన్ కోలనీలో జరిగిన కార్యక్రమంలో శ్రీ ముత్యాలమ్మ కళానికేతన్ వ్యవస్థాపకురాలు కేశిరెడ్డి రాజేశ్వరి మాట్లాడుతూ నాటకరంగానికి పూర్వవైభవం తేవాలని, నాటక రంగంపై మక్కువతో చాలా మంది నటీ, నటులు ఇప్పటికీ వీటిమీద ఆధారపడుతున్నారని గుర్తుచేశారు. ఇందులో భాగంగా శ్రీ ముత్యాలమ్మ కళానికేతన్, పి.కె.ఎంటర్టైన్మెంట్ వారి సంయుక్త ఆధ్వర్యంలో ఉభయ రాష్ట్రాల ఆహ్వాన నాటిక పోటీలు నిర్వహిస్తున్నామని, స్థానిక బాపూజీ కళామందిర్ లో ఫిబ్రవరి 9,10,11 తేదీలలో సాయంత్రం 6 గంటల నుండి జరగుతాయని, కేశిరెడ్డి రాజేశ్వరితోపాటు, పి.కె.ఎంటర్టైన్మెంట్ నిర్వహకులు ప్రసాద్, కుమారి ప్రజలందరికీ ఆహ్వానం పలికారు. అందరూ ఈ 3రోజుల కార్యక్రమానికి విచ్చేసి నాటికలను వీక్షించి, మన సంస్కృతిని కాపాడుకోవాలని చెప్పారు. అలాజె మాకార్యక్రమ నిర్వాహణకు ప్రముఖులు అండగా నిలిచారని, ప్రతీ ఒక్కరికీ పేరు, పేరుపేరునా ధన్యవాదాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ ముత్యాలమ్మ కళానికేతన్ వ్యవస్థాపకులు కేశిరెడ్డి రాజేశ్వరి, శ్యామ్ కుమార్, పి. కె ఎంటర్టైన్మెంట్ నిర్వహకులు ప్రసాద్,కుమారి, సభ్యులు రొక్కం భాస్కర్, కీర్తి, అభిరామ్, గోవింద(ఆర్టిఎఫ్), పూర్విశ్రీ, విశ్వ చైతన్య నల్లి, రమణ, శ్రీనివాస్, రాజశేఖర్, లక్ష్మి నారాయణ, విశ్వంత్ తదితరులు పాల్గొన్నారు..

# ఆంధ్ర మెడికల్ కాలేజ్ విద్యార్థికి పారా అథ్లెటిక్స్‌లో కాంస్య పతకం



విశాఖపట్నం, ఫిబ్రవరి 3, మేజర్‌న్యూస్

ఆంధ్ర మెడికల్ కాలేజ్ ప్రథమ సంవత్సరం విద్యార్థి ఆధవన్ (2024 బ్యాచ్) 7వ ఏపీ స్టేట్ పారా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ 2025లో షాట్‌పుట్ విభాగంలో కాంస్య పతకం గెలిచారు. ఈ పోటీ మంగళగిరి, గుంటూరులో జరిగిం ది. ఈ విజయంపై ప్రిన్సిపాల్ డా. జి. బుచ్చి రాజు, స్పోర్ట్స్ వైస్ ప్రెసిడెంట్ డా. ఆర్. సునీల్ కుమార్ మరియు ఫిజికల్ డైరెక్టర్ డా.ఎం.ఎస్.ఎన్. పాత్రుడు అభినందనలు తెలిపారు. కాలేజీ నుంచి ఆయనకు రూ.5,000 నగదు బహుమతి అందజేశారు. ఈ విజయానికి ప్రోత్సా హం అందించిన ఏపీ స్టేట్ పారా స్పోర్ట్స్ అసోసియేషన్ సెక్రటరీ రామస్వామికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేశారు.

## షిరిడి సాయిబాబా ఆలయంలో వసంతపంచమి సందర్భంగా

# సామూహిక అక్షరాభ్యాసాలు

పాతపట్నం, ఫిబ్రవరి 3, మేజర్‌న్యూస్:



వసంతపంచమి పుణ్య దినం సందర్భంగా శిరిడి సాయి ఆలయ ప్రాంగణంలలో సామూహిక అక్షర స్వీకరాలు షిరిడి గిరి శ్రీ షిరిడి సాయిబాబా ధ్యాన మందిరం లో.100కు పైగా చిన్నారులకు. సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించడం జరిగింది. వసంత పంచమి పవిత్ర పర్వదినము నందు ఈ కార్యక్రమం చేయడం వల్ల పిల్లల చదువు భవిష్యత్తు లో మంచి ఫలితాలు వుంటాయని పెద్దల నమ్మకం అనేది ఆచారంగా వస్తుంది.

# కస్తూరిబాలో సరస్వతి పూజ



ఆమదాలవలస రూరల్, ఫిబ్రవరి 3, మేజర్‌న్యూస్

జగ్గుశాస్త్రుల పేట వద్ద గల కస్తూరిబా గాంధీజీ పాఠశాలలో వసంత పంచమి సందర్భంగా సత్య సాయి సేవ సమితి విద్యాజ్యోతి శాఖ ఆధ్వర్యంలో సోమవారం విద్యార్థినిలచే సరస్వతీ పూజ ఘనంగా నిర్వహించారు. అనంతరం విద్యార్థినిల తల్లులకు వారి పిల్లలు తో పాదపూజ నిర్వహించారు. విద్యార్థుల్లో పొదుపు ఆవశ్యకతను తెలియజేసేందుకు హుండీ అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ పి. శిరీష తో పాటు సత్య జోనల్ కన్వీనర్ ఎం. జనార్ధన్ రావు వేద పండితులు సునీల్ జిల్లా సత్యసాయి సేవా సంస్థ ఇంచార్జ్ పి.తరుణయ్య శెట్టి తదితరులు ఉన్నారు.

# ఖాతాదారులకు మెరుగైన సేవలు: ఏపీజీవీబీ చైర్మన్

అరకులోయ, ఫిబ్రవరి 3, మేజర్ న్యూస్:



తమ బ్యాంకులు ఖాతాదారులకు మెరుగైన సేవలు అందజేస్తున్నాయని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ (ఏపీజీవీబీ) రాష్ట్ర చైర్మన్ కె.ప్రతాప్ రెడ్డి తెలిపారు.ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ అరకులోయ బ్రాంచిని ఆయన సోమవారం తనిఖీ చేసి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా తనను కలిసిన విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఇతర బ్యాంకుల కంటే తమ బ్యాంకులు గొప్పగా సేవలు అందిస్తున్నాయన్నారు. ఖాతాదారులు అసంతృప్తికి గురికాకుండా వారిని దూరం చేసుకోకుండా సేవలు అందిస్తూ సంపూర్ణంగా ఆనందిస్తున్నట్టు ఆయన చెప్పారు.ఏ ఖాతాదారులకు నష్టం,కష్టం కలిగించకుండా సేవలందించాలన్నదే తమ ముఖ్యోద్దేశమన్నారు. తమ బ్యాంకుల ద్వారా ఖాతాదారులకు అన్ని విధాల సేవలందిస్తూ చేయి చేయి కలిపి బ్యాంకుల అభివృద్ధికి కృషి చేస్తున్నట్టు ఆయన తెలిపారు.అన్ని బ్యాంకుల కన్నా అతి తక్కువ వడ్డీతో ఖాతాదారులకు రుణ సదుపాయం కల్పిస్తున్నామని, అదేవిధంగా డిపాజిట్లు చేసే ఖాతాదారులకు అత్యధిక వడ్డీ చెల్లిస్తున్నట్టు ఆయన చెప్పారు.బంగారు ఆభరణాలపై రుణ సౌకర్యం కల్పిస్తున్నామని, గృహ,వ్యాపార,విద్య,వ్యవసాయ రుణాలు మంజూరు చేస్తున్నామని,చిన్న,మధ్య తరహా పరిశ్రమల ఏర్పాటుకు సంబంధించి కూడా తమ బ్యాంకుల ద్వారా రుణ సదుపాయం కల్పిస్తున్నట్టు ఆయన వివరించారు.ఈమేరకు ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకుల సేవలను ఖాతాదారులు సద్వినియోగం చేసుకొని బ్యాంకుల అభివృద్ధికి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.వరంగల్ ప్రధాన కార్యాలయం కేంద్రంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో తమ కార్యాలయాలను విభజించడం జరిగిందని ఆయన తెలిపారు. రాష్ట్రాల విభజన ప్రక్రియలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 278, తెలంగాణ రాష్ట్రంలో 493 చొప్పున బ్యాంకులను విభజించారన్నారు. రాష్ట్రాల విభజనకు ముందు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 771 గ్రామీణ వికాస్ బ్యాంకులు సేవలు అందించేవని ఆయన చెప్పారు.నవ్యాంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 20వేల కోట్ల రూపాయల డిపాజిట్లతో బ్యాంకులు నడుస్తున్నాయని,విభజన ప్రక్రియ పూర్తి కావడంతో బ్యాంకులలో ఖాతాదారుల పెంపు, డిపాజిట్ల సేకరణ, లబ్ధిదారుల నుంచి రుణ వసూళ్ల కార్యక్రమాలపై ప్రత్యేకంగా దృష్టి కేంద్రీకరించినట్టు ఆయన తెలిపారు.బ్యాంకు సేవలను మరింతగా విస్తృతపరిచి లక్ష్యానికి మించి డిపాజిట్లు సేకరించేందుకు చర్యలు తీసుకుంటూ సిబ్బందిని అప్రమత్తం చేస్తున్నట్టు ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ చైర్మన్ కె. ప్రతాప్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో అనకాపల్లి ఏపీజీవీబీ ప్రాంతీయ కార్యాలయం మేనేజర్ సతీష్ చంద్ర, గ్రామీణ వికాస్ బ్యాంక్ అరకులోయ బ్రాంచ్ మేనేజర్ వి.రాజేంద్రప్రసాద్, నగదు అధికారి టి.శరత్ కుమార్,ఫీల్డ్ ఆఫీసర్ ఎం.గిరిబాబు నాయక్,క్యాషియర్ ఎస్.సతీష్, సిబ్బంది టి.నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

# 300 మంది చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం



కోటబొమ్మాళి, ఫిబ్రవరి 3, మేజర్ న్యూస్:

మండలం యర్నాగులపేట జంక్షన్ వద్ద ఉన్న అదిత్య ఇంగ్లీష్ మీడియం పాఠశాల అవరణలో ఉన్న సరస్వతి మందిరంలో వసంత పంచమి సందర్భంగా కరస్పాండెట్ చింటు రాజారావు, ప్రిన్సిపాల్ శిమ్మ అప్పన్న అద్యక్ష్యతన సోమవారం ఉచితంగా 300 మంది చిన్నారులకు వేదపండితులు సుసరాపు అరుణ్‌కుమార్ శర్మ మంత్రోర్చరణల మధ్య సామూహిక అక్షరాభ్యాసం ఘనంగా నిర్వహించారు. విశ్రాంతి ఉపాధ్యాయులు వారణాసి రామారావు, మెండ రామినాయుడు, రాళ్ళపాటి నర్సింగరావు, బొడ్డేపల్లి పాపారావు మాస్టర్ల చేతులు మీదుగా ఈ అక్షరాభ్యాసం ఘనంగా నిర్వహించారు. ఇంత మంది ఉపాధ్యాయులుచే అక్షరాభ్యాసం చేయటం ఎంతో సంతోషంగా ఉందని చిన్నారుల తల్లిదండ్రులు అనందం వ్యక్తం చేశారు. అక్షరాభాస్యం చేసిన చిన్నారులకు పాఠశాల యాజమాన్యం ఉచితంగా పలక, బలం అందజేశారు. ఇంత గొప్ప కార్యక్రమం చేయటం చాలా సంతోషకరంగా ఉందని పాఠశాల యాజమాన్యంకు ఎంఈవో ఎల్వీ ప్రతాప్‌తో పాలు పలువురు అభినందించారు. అలాగే ఊడికలపాడు శ్రీరామమందిరంలో ప్రవచనకారులు, ఉపాధ్యాయులు సనపల కరుణ్‌కుమార్ ఆద్వర్యంలో చిన్నారులకు సామూహిక అక్షరాభాస్యం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త సనపల రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు ఇంటి స్థలాలు, సాగుభూమి సాధించేవరకు పోరాటం



**గంట్యాడ , ఫిబ్రవరి3 , మేజర్ న్యూస్ :**

కూటమి ప్రభుత్వ ఎన్నికల హామీలో బాగంగా పట్టణాల్లో 2సెంట్లు, గ్రామాల్లో 3సెంట్లు స్థలం, ఇంటి నిర్మాణానికి 5లక్షలు, 2ఎకరాల సాగుభూమి హామీ తక్షణం అమలు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ డిమాండ్ చేశారు. సోమవారం ఉదయం గంట్యాడ మండలం నరవ గ్రామంలో మండల సిపిఐ కార్యదర్శి కాళ్ళ కృష్ణ నేతృత్వంలో జరిగిన ప్రచార కార్యక్రమానికి సిపిఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ, జిల్లా సహాయ కార్యదర్శి బుగత అశోక్ లు హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఒమ్మి రమణ గత ప్రభుత్వం జగనన్న కాలనీల నిర్మాణం కేవలం 1 సెంటు స్థలంలో ఇండ్లు నిర్ధిష్ట కాలవ్యవధిలో పూర్తి చేసుకోవన్న షరతులకు బయపడి అధిక వడ్డీలకు అప్పు తెచ్చి ఇంటి నిర్మాణం పూర్తి కాకుండానే ఖండింపు ఆయకంలో ఇండ్లును కోల్పోవలసి వచ్చింది. ఇంటి స్థలం, నిర్మాణ వ్యయం సరిపోదని నూటికి తొంబైశాతం ప్రజలు నిర్మాణానికి ముందుకు రాలేదు అన్నారు. పాలక ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక ఆర్ధిక విధానాల మూలంగా ఇంటిపన్ను, నీటిపన్ను, కరెంటు బిల్లు, నిత్యావసర వస్తువు ధరలు అమాంతం పెరగిన పర్వావస్థానం, ఇంటి నిర్మాణ వ్యయం అమాంతం పెరగడం వాటి ప్రభావం ఇంటి బాడుగలు దినసరి కూలీకి పోయి జీవనం సాగిస్తున్న సామాన్య, పేద, మధ్య తరగతి ప్రజలు చెల్లించలేని స్థాయికి చేరుకున్నది అని ఆవేదన వ్యక్తం చేశారు. పోనీ సొంతంగా ఇంటి నిర్మాణం చేసుకోవాలంటే ఒక జీవిత కాలం సరిపోవడం లేదు. జీవితంలో సొంతింటి కల నెరవేర్చుకోవాలన్న సంకల్పం సాకారం కాక అధికారులు, పాలక ప్రభుత్వాల చుట్టూ కాళ్ళు అరిగేలా తిరుగుతున్నా ఫలితం దక్కడంలేదు అన్నారు. గత ప్రభుత్వంలో ఇంటి స్థలం పక్కా గృహం మంజూరయ్యి కట్టుకొని లబ్ధిదారులకు కూటమి ప్రభుత్వం పట్టణాల్లో రెండు సెంట్లు గ్రామాల్లో మూడు సెంట్లు ఇంటి స్థలం అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీలు అమలు చేసే వరకు భారత కమ్యునిస్టు పార్టీ (సిపిఐ) పేదల పక్షాన నిలబడి దశల వారీగా పోరాటాలు చేస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నరవ గ్రామ సిపిఐ సభ్యులు మరియు ఇళ్ళ లబ్ధిదారులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ అంచనాల కమిటీ సభ్యునిగా సురేష్ బాబు

**నెల్లిమర్ల, ఫిబ్రవరి 3, మేజర్ న్యూస్:**



ఎమ్మెల్సీ పెనుమత్స వరాహ వెంకట సూర్యనారాయణ రాజు(సురేష్ బాబు)కు అరుదైన గౌరవం దక్కింది. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ అంచనాల కమిటీలో సభ్యునిగా నియమితులయ్యారు. సదరు కమిటీకి చైర్మన్ తో పాటు మరో 11 మంది సభ్యులను నియమించగా, అందులో సురేష్ బాబుకు చోటు దక్కింది. ఈ సందర్భంగా సురేష్ బాబు మాట్లాడుతూ అంచనాల కమిటీ సభ్యునిగా తనను నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. తన విధులను సక్రమంగా నిర్వహిస్తానని చెప్పారు. శాసన మండలిలో ప్రతిపక్షనేత బొత్స సత్యనారాయణ, జిల్లాపరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, నెల్లిమర్ల నియోజకవర్గ వైసీపీ నాయకులు అంబల్ల శ్రీరాములనాయుడు, గదల సన్యాసినాయుడు, చిక్కాల సాంబశివరావు, సారిక వైకుంఠం, పతివాడ సత్యనారాయణ, రేగాన శ్రీనివాసరావు తదితరులు సురేష్ బాబును ఈ సందర్భంగా అభినందించారు.

ఫోటో రైటప్: సురేష్ బాబు

# 8న రామతీర్థంలో రాములోరి పెళ్లి

### -6న క్షేత్ర పాలకులు ఉమా సదాశివస్వామి వారి కల్యాణం

### -11న రథయాత్ర మహోత్సవం

**నెల్లిమర్ల, ఫిబ్రవరి 3, మేజర్ న్యూస్:**





పవిత్ర పుణ్యక్షేత్రం రామతీర్థంలో సీతారాముల తిరుక్కల్యాణ మహోత్సవం(దేవుని పెళ్లి) ఈ నెల 8వ తేదీన నిర్వహించనున్నారు. కల్యాణ మహోత్సవానికి మంగళవారం పందిరి రాటతో శ్రీకారం చుట్టనున్నారు. రథసప్తమి పర్వదినం సందర్భంగా ఉదయం 8.30 గంటలకు రామస్వామి వారి ఆలయ ప్రాంగణంలో పందిరి రాట వేయడానికి ఆలయ అధికారులు ఏర్పాట్లు పూర్తిచేశారు. రామతీర్థం క్షేత్రపాలకులు శ్రీ ఉమాసదాశివస్వామి వారి కల్యాణ మహోత్సవం 6న రాత్రి 9 గంటలకు శివాలయంలో అర్చకులు నిర్వహించనున్నారు. 7న కల్యాణ మహోత్సవానికి అంకురారోపణ చేస్తారు. 8వ తేదీ ఉదయం 8 గంటల నుంచి ఆలయంలో స్వామి వారి కల్యాణ మహోత్సవం ప్రారంభమవుతుంది. 8 గంటలకు శ్రీమద్రామాయణ పారాయణం, వేద పఠనం జరుగుతుంది. సాయంత్రం 4 గంటలకు విష్వక్సేన ఆరాధన, పుణ్యాహవచనం, అగ్నిప్రతిష్ఠాపన, బలిహరణం, ధ్వజారోహణం కార్యక్రమాలు నిర్వహిస్తారు. రాత్రి 7 గంటలకు స్వామి వారి మూడు వాహనాల సేవ, ఎదురు సన్నాహ మహోత్సవం జరిపిస్తారు. రాత్రి 10 గంటలకు సీతారాముల తిరుక్కల్యాణము అర్చకులు నిర్వహిస్తారు. కల్యాణం అనంతరం నిర్వహించే రథయాత్ర మహోత్సవం ఈ నెల 11వ తేదీన రాత్రి 10 గంటలకు నిర్వహించనున్నారు. ఉత్సవాలకు సంబంధించిన ఏర్పాట్లు చేస్తున్నట్లు దేవస్థానం అధికారులు తెలిపారు. 1) రామతీర్థం దేవస్థానం 2)ఆలయంలో కొలువైన సీతారాములు

## కుష్టు వ్యాధి బాధితులకు రూ.10 వేలు విరాళం

**నెల్లిమర్ల, ఫిబ్రవరి 3, మేజర్ న్యూస్:**



కుష్ఠువ్యాధి బాధితులకు ప్రత్యేక పాదరక్షలు నిమిత్తం నెల్లిమర్ల నియోజకవర్గ నాయకులు బొత్స చైతన్యబాబు రూ.10 వేలు విరాళం అందజేశారు. విజయనగరంలో వైసిపి నాయకులు పతివాడ సత్యనారాయణ ఆధ్వర్యంలో బొత్స చైతన్య జన్మదినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లెప్రా సొసైటీ రిసోర్స్ ఎగ్జిక్యూటివ్ లెంక రమణకు బొత్స చైతన్య రూ.10 వేలు విరాళం అందించారు. లెంక రమణ మాట్లాడుతూ జిల్లాలో లెప్రా సొసైటీ జిల్లా ప్రభుత్వ మహారాజ ఆసుపత్రిలో జిల్లా కుష్ఠు నివారణ అధికారి సహకారంతో బాధితులకు అంగవైకల్యం నివారణకు రిఫరెల్ సెంటర్ ద్వారా సేవలు అందిస్తున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా కుష్ఠువ్యాధి బాధితులకు ఉచితంగా ప్రత్యేక పాదరక్షలు, సెల్ఫ్ కేర్ కిట్లు, ఫిజియో థెరపీ సేవలు అందించనున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగా దాతలు నుండి విరాళాలు సేకరిస్తున్నట్లు చెప్పారు. బొత్స చైతన్య బాబు మాట్లాడుతూ కుష్టు వ్యాధిగ్రస్తులకు సహాయ సహకారాలు అందించించడానికి దాతలు ముందుకు రావాలని కోరారు. వారిపై వివక్ష చూపకుండా ప్రేమతో ఆదరించాలని చెప్పారు.

# ఆదివాసీలు సమర్పించిన అన్ని ఫిర్యాదులను గ్రీవెన్స్ పోర్టల్ లో నమోదు చేయాలి

### -ఆదివాసీ సంఘ గౌరవ సలహాదారు పిఎస్ అజయ్ కుమార్



**రావికమతం ఫిబ్రవరి 3 మేజర్ న్యూస్ :**

మండలంలో చీమలపాడు లో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఆదివాసీలు ఇచ్చిన అన్నీ ఫిర్యాదులను గ్రీవెన్స్ పోర్టల్ లో నమోదు చేయాలని ఈ సంఘ గౌరవ సలహాదారు పిఎస్ అజయ్ కుమార్ డిమాండ్ చేశారు. తాసిల్దార్ కార్యాలయం వద్ద సోమవారం అజయ్ కుమార్ ఆధ్వర్యంలో చీమలపాడు పంచాయతీకి చెందిన గిరిజనులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఏడాది డిసెంబర్ 13న చీమలపాడు లో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఈ పంచాయతీకి చెందిన ఆదివాసీలు 13 ఫిర్యాదులు అధికారులకు అందజేసరన్నారు. వీటిలో నాలుగు మాత్రమే గ్రీవెన్స్ పోర్టల్ లో నమోదు చేయడం వెనుక . ఆదివాసులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్కువ చేసి చూపడం సమస్య లను ఉన్నతాధికారులు దృష్టికి వెళ్లకుండా అడ్డుకట్ట వేయడానికి స్థానిక రెవెన్యూ అధికారుల ఎత్తుగడలా ఉందని ఆయన అనుమానం వ్యక్తం చేశారు . తక్షణం అన్ని ఫిర్యాదులను ఆన్లైన్లో నమోదు చేయడం తో పాటు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం ఈ డిమాండ్ తో కూడిన వినతిపత్రాన్ని తాసిల్దార్ బి. వెంకటరమణకు అందజేశారు. రెవెన్యూ సదస్సులో అందిన అన్ని ఫిర్యాదులను పరిష్కరిస్తామని తాసిల్దార్ హామీ ఇచ్చారు.

# అయ్యన్న విద్యాసంస్థల్లో ఘనంగా వసంత పంచమి వేడుకలు.

**కె.కోటపాడు, ఫిబ్రవరి03(మేజర్ న్యూస్)**





చదువులతల్లి శ్రీ సరస్వతి దేవి పుట్టినరోజు వసంత పంచమి (శ్రీ పంచమి) పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం అయ్యన్న విద్యాసంస్థలలో శ్రీ సరస్వతి దేవి విశేషఅర్చన సామూహిక అక్షరాభ్యాసన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా చేశారు. శ్రీ సరస్వతిదేవి పూజకోసం, సామూహిక అక్షరాభ్యాసం కోసం, ప్రత్యేకంగా వేదికను పాఠశాల ప్రాంగణం ఏర్పాటుచేశారు. సరస్వతి దేవి ప్రత్యేక పూజలో అర్చకులు గోరుగొంతు రమేష్ బాబు మంత్రోచ్ఛరణ, చిన్నారుల నోట సరస్వతి శ్లోకాలతో పాఠశాల ప్రాంగణం ప్రతిధ్వనించింది. అయ్యన్న విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఖాశీం, నూర్జహాన్ దంపతులతో ఆధ్వర్యంలో జరిగిన పూజాకార్యక్రమం అనంతరం సుమారు 40 మంది చిన్నారులకు సామూహికంగా అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా పాఠశాల బాలికలసాంస్కృతిక నృత్య ప్రదర్శనలు అలరించాయి. ఈ కార్యక్రమంలో మండలంలో పలు గ్రామాలకు చెందిన తల్లితండ్రులు, విద్యాసంస్థల విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనులకు అన్యాయం చేయొద్దు

**పార్వతిపురం రూరల్ ఫిబ్రవరి 3 (మేజర్ న్యూస్):**



మండలం లోని డోకి శీల పంచాయతీ పరిధిలో గల అనేక గ్రామాలు ఎన్నో ఏళ్లుగా సాగు చేస్తున్న భూములు గుర్తించి ప్రభుత్వం పట్టాలు, డి-పట్టాలు మంజూరు చేసింది.ఆ భూముల నూట భూములను ఆధారంగా చేసుకుని అనేక గిరిజన కుటుంబాలు జీడి పంటను సాగుచేస్తూ జీవన ఉపాధి పొందుతున్నారు. భారతమాత రోడ్డు కొరకు జైపూర్ నుంచి విశాఖపట్నం వరకు ఆ రోడ్డును వేసే ప్రయత్నంలో భాగంగా ఇప్పుడేమో అటవీశాఖ అధికారులు వచ్చి ఉన్నపలంగా భూములను వదిలేయాలని అమాయక గిరిజనులపై ఒత్తిడి తీసుకొస్తున్నారని ఇది సరైన పద్ధతి కాదని సిపిఎం పార్టీ నాయకులు పి రాము తక్షణమే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని అమాయక గిరిజనుల పొట్ట మీద కొట్టవద్దని డిమాండ్ చేస్తూ గిరిజనులందరితో కలిసి సోమవారం డోకి శీల సచివాలయం ఎదుట ఆందోళన చేపట్టి వినతిపత్రం ఇచ్చారు.ఆ రోడ్డుకు లక్షలాది మొక్కలు పాడైపోయినందువలన దానికి బదులుగా మా భూములపై వెదురు, టేకు మా పట్టా భూములపై వేస్తామని ఫారెస్ట్ అధికారులు డి.ఎఫ్ సిబ్బంది అందరూ వచ్చి గంజి గడ్డ , కొయ్య మెట్టవలస హెచ్చరించారని పేర్కొన్నారు. ఈ విషయంపై ఐటిడి అధికారులు స్పందించాలని %ూ.ఉ% గ వెంటనే జోక్యం చేసుకొని మొక్కలు వేయకుండా నిలిపివేయాలని డిమాండ్ చేశారు.

# రథసప్తమి వేడుకలకు సిద్ధం

### -విద్యుత్ దీపాలతో సూర్య పీఠం -క్యూలైన్లు ప్రత్యేక ఏర్పాట్లు..



**పార్వతీపురం రూరల్ ఫిబ్రవరి 3 (మేజర్ న్యూస్):**

రథసప్తమి వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధల మధ్య జరుపుకునేందుకు పట్టణ శివారులో ఉన్న సూర్య పీఠం సర్వాంగ సుందరంగా ముస్తాబయింది. ఇందులో భాగంగా సూర్య భగవంతుని దర్శనం కోసం అధిక సంఖ్యలో తరలివచ్చే భక్తులకు ఇబ్బందులు లేకుండా పీఠం వ్యవస్థాపకులు అశేష శేముషినిధి బ్రహ్మశ్రీ వేమకోటి నరహరి శాస్త్రి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఎక్కడ కూడా భక్తుల రద్దీ దృష్ట్యా తోపులాట జడకుండా ప్రత్యేక క్యూ లైన్ లను ఏర్పాటు చేస్తూ ఎక్కడికక్కడ ఉపవాస దీక్షలో ఉండే భక్తులు త్రాగేందుకు మంచినీరు మజ్జిగ వంటివి సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. అలాగే వ్రతాలు చేస్తూ సూర్యభగవానికి నైవేద్యంగా ఏర్పాటు చేసేందుకు ప్రత్యేక స్థలాన్ని కూడా అందుబాటులో ఉంచారు. ప్రతి ఏడాది రథసప్తమి వేడుకలు సూర్యా పీఠంలో అంగరంగ వైభవంగా భక్తిశ్రద్ధల మధ్య నిర్వహిస్తుంటారు. ఈ ఏడాది కూడా మంగళవారం రథసప్తమి కావడంతో జిల్లా కేంద్రం కావడంతో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో గ్రామీణ ప్రాంత తో పాటు పట్టణ ప్రజలు,భక్తుల సంఖ్య అధికంగా ఉంటుందని గుర్తించి ప్రత్యేక ఏర్పాట్లతో పాటు ఎక్కడ ఎవరికి ఇబ్బందులు లేకుండా ప్రసాద పంపిణీ త్రాగునీరు వంటివి అందుబాటులో ఉంచారు. భక్తుల తాకిడి వేకువ జాము నుంచే అధికంగా ఉంటుందని గుర్తించిన సూర్యా పీఠం నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లతో పాటు ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టారు. విద్యుత్ కాంతులు నూతన శోభను తీసుకువచ్చాయి.

# గాదెకు ఆదివాసి టీచర్ల మద్దతు



**పార్వతిపురం రూరల్ ఫిబ్రవరి 3 (మేజర్ న్యూస్):**

ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో ఉన్న గాదే శ్రీనివాస నాయుడుకు తమ పూర్తి మద్దతు అని మన్యం జిల్లా ఆదివాసి టీచర్ల అసోసియేషన్ తెలిపింది. ఇందుకు సంబంధించి పట్టణంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో జరిగిన కార్యక్రమంలో ఉపాధ్యాయులందరూ పాల్గొనే వారి మద్దతును తెలిపారు. ఆదివాసి ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ముచ్చల అమర్నాథ్ మన్యం జిల్లా అధ్యక్షులు పైడ్రాజు తదితరులు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని వారి మద్దతును గాదే శ్రీనివాసరావుకు ప్రకటించారు. ఈనెల 27వ తేదీన జరగనున్న ఎన్నికల్లో ఆదివాసి టీచర్లు అందరూ సమిష్టిగా వారి యొక్క ఓటును మొదటి ప్రాధాన్యత ఓటును శ్రీనివాస్ నాయుడుకు వేసి విజయం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులు నాయుడుతో పాటు పి ఆర్ టి యు ఉపాధ్యాయ సంఘం నాయకులు కాగాన విజయ్, అమరాపు సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం నిర్ణయించిన వ్యక్తి నే గెలిపించాలి

### -శిశు సంక్షేమ , గిరిజన శాఖ మాత్యులు సంధ్యారాణి







**పార్వతీపురం, ఫిబ్రవరి 03, మేజర్ న్యూస్ :**

జిల్లాను అభివృద్ధి సాధించడంలో , అర్హులు కు సంక్షేమ పథకాలు అందించాలంటే మంచి సమాజాన్ని నిర్మించడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సంధ్యారాణి పేర్కొన్నారు.పార్వతీపురం లోని సాయిస్ ప్యాలస్ లో ఎమ్మెల్యే విజయ్ చంద్ర ఆధ్వర్యంలో ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సన్నద్ధ త సమీక్ష కార్యక్రమం నిర్వహించారు . ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మద్యం దుకాణాల వద్ద ఉపాధ్యాయులను కాపలా వుంచి అవమానపరిచిన వైకాపా ప్రభుత్వ తీరును ప్రతి ఉపాధ్యాయులు గుర్తుంచుకోవాలని మంత్రి అన్నారు. ఉపాధ్యాయులకు చెల్లించవలసిన బకాయిలను చెల్లించకుండా జగన్మోహన్ రెడ్డి ఉపాధ్యాయ ఉద్యోగులను ఎంతో ఇబ్బంది పెట్టారని వాటిని ఉపాధ్యాయులు గుర్తు చేసుకోవాలని ఆమె అన్నారు. ఎమ్మెల్యే విజయచంద్ర మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయుని పాత్ర చాలా కీలకమని అటువంటి ఉపాధ్యాయులపై కూటమి ప్రభుత్వానికి మంచి గౌరవభావం ఉందిన్నారు. తెలుగుదేశం, భాజపా జనసేన శ్రేణులు అధిష్టానం ప్రకటించిన అభ్యర్థి గెలుపునకు కృషి చేయాలని ఆయన సూచించారు. అధిష్టానం సూచనలు మేరకు ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించుకునేందుకు పూర్తిస్థాయిలో కృషి చేస్తామని ఎమ్మెల్యే విజయ్ చంద్ర పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అరకు పార్లమెంటు అధ్యక్షులు శ్రావణ్ కుమార్, కురుపాం ఎమ్మెల్యే జగదీశ్వరి, బిజెపి జిల్లా అధ్యక్షులు ద్వారపు రెడ్డి శ్రీనివాసరావు, జనసేన నాయకులుబాబు పాలూరి, టిడిపి నాయకులు కొప్పల వెలమ డైరెక్టర్ గొట్టాపు వెంకట నాయుడు, బార్నాల సీతారాం, పెంకి వేణుగోపాల్ నాయుడు, రౌతు వేణు, బోను చంటి, గుండ్రెడ్డి రవికుమార్, లక్ష్మణరావు, బడే గౌర్నాయుడు, కోల మధు, అక్కెనశివ రెడ్డి శివ, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో దివ్యంగుల పరిస్థితి అద్వాన్నం

-ఇదీ నేటి కూటమి ప్రభుత్వ పరిస్థితి... -దివ్యంగులు , దీర్ఘకాల వ్యాధిగ్రస్తులు పునః పరిశీలన పేరుతో జిల్లా కేంద్రం ఆసుపత్రుల చుట్టూ తిప్పుతున్న వైనం -మాజీ ఎమ్మెల్యే జోగారావు కి తమ కష్టాన్ని వెళ్ళబుచ్చుకుని బాధపడిన ఓ బాధిత కుటుంభం







**పార్వతీపురం, ఫిబ్రవరి 03, మేజర్ న్యూస్ :**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వికలాంగుల పరిస్థితి దిన దిన గండంలా దాపురించింది. ఒకవైపు వైకల్యంతో జీవితాన్ని నెట్టుకొస్తున్న వారిపై కూటమి ప్రభుత్వం తెచ్చిన ఆంక్షలతో తమ పింఛను ఉంటుందో, ఊడుతుందో తెలియక మానసికంగా కుంగిపోతూ కాలం వెళ్లదీస్తున్న వారికి ప్రభుత్వం నోటీసులు ఇచ్చి నడవలేని కనీసం కూర్చోలేని స్థితిలో ఉన్న వికలాంగులను మళ్ళీ ఎక్కడో దూరంగా ఉన్న జిల్లా ఆసుపత్రులకు వెళ్లి పునః పరిశీలన చేసుకోవాలని అధికారులు ఆదేశాలు జారీ చేయడంతో వారి కుటుంబ సభ్యులు ఎన్నో కష్టాలు పడి వారిని ఆసుపత్రికి తీసుకు వెళ్లి మళ్ళీ పరీక్షలు చెపించుకుని తీసుకువెళుతున్న దుస్థితి. ఈ క్రమంలో వికలాంగులు, దీర్ఘ వ్యాధి గస్తులు ప్రాణాలను చేతిలో పెట్టుకుని ప్రయాణాలు చేయాల్సిన పరిస్థితిని కల్పించిన కూటమి ప్రభుత్వంపై చాలా తీవ్ర స్థాయిలో అసహనం వ్యక్తం చేస్తూన్నారు.ఇది ఇలా వుండగా పార్వతీపురం నియోజకవర్గం, బలిజీపేట మండలం, చిలకలపల్లి గ్రామానికి చెందిన ముప్పాల జగదీశ్వరి, 65 ఏళ్లు దీర్ఘకాల వ్యాధితో బాధపడుతున్న ఆమెకు మళ్ళీ వికలాంగుల పునః పరిశీలన చేసుకోవాలని మండల అధికారులు ఆదేశాలు జారీ చేయడంతో నేడు వాళ్ళు పార్వతీపురం జిల్లా ఆసుపత్రికి వాళ్ళ కుమారుడు ఆటోలో తీసుకువచ్చి పరిశీలన చేయించుకుని తిరిగి వారి గ్రామం వెళుతున్న సమయంలో మార్గ మధ్యంలో బలిజిపేట నుంచి వస్తున్న మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు ని చూసి ఆతిలోనుంచి ఆపగా వెంటనే తన వాహనాన్ని ఆపి ఆటోలో ఉన్న మామ్మ పరిస్థితిని చూసి విశయం తెలుసుకొనగా ఆమె కుమారుడు ఇదీ మా అమ్మ మాపరిస్తితి అని, కనీసం ఆమె కూర్చోలెని పరిస్థితుల్లో ఇలా ఆసుపత్రులు చుట్టూ తిప్పిస్తూ మానసిక ఆందోళనకు ఈ ప్రభుత్వం గురి చేస్తుంది అని తన ఆవేదనను వ్యక్తం చేయడం జరిగినది. ఈ పరిస్థితి చూసిన మాజీ ఎమ్మెల్యే వారిని వాదార్చి మీ తప్పక న్యాయం జరుగుతుంది అని, మీ అమ్మ పించనకు ఏవిధమైన సమస్యా ఉండదు. అని భరోసా ఇస్తూ వారిని అక్కడి నుంచి పంపించడం జరిగినది.

# తెదేపా శ్రేణులు ఘన సన్మానం



**పార్వతీపురం రూరల్ ఫిబ్రవరి 3 ( మేజర్ న్యూస్):**

స్థానిక ఎమ్మెల్యే విజయ్ చంద్రకు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఘన సన్మానం నిర్వహించారు. పట్టణంలోని ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో జరిగిన కార్యక్రమంలో తెదేపా మండల పార్టీ అధ్యక్షులు బోను చంటి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. విదేశీ పర్యటనకు వెళ్లిన ఎమ్మెల్యే ఇటీవల తిరిగి రావడంతో పాటు విదేశీ పర్యటనలో ప్రతి అంశం రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రధానంగా యువతకు ఉపాధి అవకాశాలు చూపించండి అని ఈ సందర్భంగా వక్తలు పేర్కొన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ జిల్లా అభివృద్ధి కోసం ఎమ్మెల్యే తీసుకుంటున్న చర్యలు ఎంతో హర్షిత్ తగవని ప్రధానంగా ఈ ప్రాంతం అన్ని విధాలుగా ముందడుగులో ఉండాలన్న ఆలోచనతో విజయ్ చంద్ర నిర్ణయాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు తో పాటు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిఎస్ఎన్ఎల్ టవర్స్ ను ప్రారంభించాలి.

## -లుంబేసు, మాలజమ్ము గ్రామస్తులు నిరసన.

**గుమ్మలక్ష్మీపురం, ఫిబ్రవరి 3 (మేజర్ న్యూస్)**

మండలంలోని లుంబేసు, మూలజమ్ము గిరిజన గ్రామాల్లో నిర్మించిన



బిఎస్ఎన్ఎల్ టవర్ ను ప్రారంభించాలని గిరిజనులు సోమవారం నిరసన తెలిపారు. పై రెండు గ్రామాల్లో టవర్ లు నిర్మించి రెండేళ్లు గడుస్తున్న నేటి వరకు ప్రారంభించకపోవడంతో సెల్ నెట్వర్క్ సేవలు తమకు అందుబాటులో లేకుండా పోయావని తెలిపారు. ముఖ్యమైన సమాచారం తెలుసుకోవాలని, తెలియజేయాలన్న సెల్ఫోన్ సేవలు అందుబాటులో లేకపోవడంతో చాలా ఇబ్బందులు పడాల్సి వస్తుందని సిపిఎం మండల నాయకులు ఎం.సన్యాసిరావు తెలిపారు. లుంబేసు పంచాయతీ మారుమూల ప్రాంతం కావడంతో అన్ని రకాలుగా ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. ఈ మేరకు అధికారులు స్పందించి సెల్ టవర్ లను ప్రారంభించి సమాచార వ్యవస్థ అందుబాటులకు తీసుకురావాలని కోరారు.లుంబేసు సెల్ టవర్ ముందు నిరసన తెలుపుతున్న గిరిజనులు.

# చింతలగూడ వీధి పాఠశాలలో పలువురు విద్యార్థులచే అక్షరాభ్యాసం.

## -వసంత పంచమి సందర్భంగా అక్షరాభ్యాస కార్యక్రమం.





**గుమ్మలక్ష్మీపురం, ఫిబ్రవరి 3 (మేజర్ న్యూస్).**

నేడు వసంత పంచమి సందర్భంగా స్థానిక చింతలగూడ వీధిలో ఉన్న ఏయిడేడ్ ఎలిమెంటరీ పాఠశాలలో పలువురు విద్యార్థులు చేత అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. చదువుల తల్లి సరస్వతి దేవి పుట్టినరోజు సందర్భంగా వచ్చిన వసంత పంచమి రోజు చిన్నారుల చేత అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహిస్తే ఆ విద్యార్థులు చదువులో ముందుండి ఉన్నత విద్యాభ్యాసాన్ని కొనసాగిస్తారని నానుడి ఉంది. ఈ మేరకు స్థానిక చింతలగూడ వీధి ప్రాథమిక పాఠశాలలో పాఠశాల మేనేజర్ బేత కృష్ణమూర్తి నాయుడు ఆధ్వర్యంలో పలువురు విద్యార్థుల చేత అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించిన విద్యార్థులు పాఠశాలల్లో ఉన్న విద్యార్థులందరికీ మిఠాయిలను పంచిపెట్టారు ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం కుమారస్వామి వాలంటీర్లు సునీత, ప్రశాంతి పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రముఖ రంగస్థల నటులు సీతారాకు నంది అవార్డు

-తెలుగు వెలుగు సాహిత్య వేదిక ఆధ్వర్యంలో నంది అవార్డు అందజేత

-నాటక రంగమే తన ఊపిరిగా భావించిన సీతారా%శీ%నాయుడు

-సీతారామనాయుడుకు నంది పురస్కారం రావడం పట్ల అభినందనల వెల్లువ

-కళారంగంలో మేటి అయిన సీతారాంకు కళాభిమానుల ప్రశంసలు




**గరుగుబిల్లి,ఫిబ్రవరి 3, మేజర్ న్యూస్:**

నాటక రంగమే తన ఊపిరి గా భావించిన ప్రముఖ రంగస్థలం నటులు గంట సీ తా రా % శీ % నా య ు డ ు సేవలను గుర్తించిన తెలుగు వెలుగు సాహితీ వేదిక నంది అ వా ర్డు ను అందించింది. గరుగుబిల్లి మండలం రావివలస గ్రామానికి చెందిన గంట సీతారామునాయుడుకు కలపై ఉన్న మక్కువతో గడిచిన 35 సంవత్సరా ల నుండి ఎన్నో వ్యయ ప్రయాసల కోర్చుతూ పౌరాణిక నాటక రంగంలో పలు పాత్రలలో తనదైన ప్రతిభ కన బరిచి పలువురు మన్ననలు పొంద డంతో పాటు, కళాభిమానులతో ఎన్నో సన్మానాలు, సత్కారాలు, జరి పించుకున్నారు. ఉమ్మడి విజయ నగరం జిల్లాతో పాటు, శ్రీకాకుళం జిల్లాలో గంట సీతారామునాయుడు మంచి పేరు ప్రఖ్యాతులు సంపాదిం చుకున్నారు. పౌరాణిక నాటక రంగం లో హరిచంద్ర పాత్రలో సీతారాము నాయుడు చక్కని ప్రతిభ కనబరు స్తూ తనదైన శైలిలో అభినయాన్ని ప్రదర్శిస్తూ కళాభిమానులు ప్రేక్షకుల మన్ననలు పొందారనడములో ఎటువంటి సందేహము లేదని చెప్పక తప్పదు. సీతారామునాయుడు ఎంతోమంది కళాకారులను తయా రు చేశారు. నాటక రంగమే తన ఊపిరిగా భావించిన గంట సీతా రామునాయుడుకు తెలుగు వెలుగు సాహితి వేదిక ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలు సందర్భముగా విజయవాడ తుమ్మ లపల్లి కళాక్షేత్రంలో ఆ సంస్థ జాతీయ చైర్మన్ పోలోజ్ రాజ్ కుమార్, అవని గడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్, సంస్థ కోఆర్డినేటర్లు బాణాల రాజు చారి, జోనిగోని యాదగిరిగౌడ్ లు ఘనంగా సన్మా నించడముతో పాటు నంది అవార్డును ప్రధానం చేశారు. సీతారామునాయుడు నంది అవార్డు ను అందుకోవడం పట్ల గ్రామానికి చెందిన పలువురు అభినందించారు.

# ఎస్ డబ్ల్యూపిసిని త్వరిత గతిన పూర్తి చేయాలి

-మండల ఈ ఓ పి ఆర్ డి ఎల్ గోపాలరావు వెల్లడి

-రావుపల్లిలో సర్పంచ్ మహేష్ తో కలిసి ఎస్ డబ్ల్యూ పి సి షెడ్ పరిశీలన

-త్వరిత గతిన పూర్తికి చర్యలు సర్పంచ్ బొంతాడ మహేష్





**గరుగుబిల్లి, ఫిబ్రవరి 3,మేజర్ న్యూస్:**

అసంపూర్తిగా నిలిచిపోయిన చెత్త నుండి సంపద తయారీ కేంద్ర మును త్వరిత గతిన పూర్తి చేసేం దుకు చర్యలు చేపట్టాల్సి ఉందని మండల ఈ ఓ పి ఆర్ డి ఎల్ గోపాల రావు అన్నారు. మండల పరిధిలోని రావుపల్లి గ్రామపంచాయతీలో సోమ వారం గ్రామపంచాయతీ సర్పంచ్ బొంతాడ మహేశ్వర రావు (మహేష్), తో కలిసి అసంపూర్తి పనులతో నిలిచిపోయిన చెత్త నుండి సంపద తయారీ కేంద్రం షెడ్డును పరిశీలిం చారు. ఈసందర్భంగా ఈ వో పీ ఆర్ డి గోపాలరావు మాట్లాడుతూ అసం పూర్తిగా నిలిచిపోయిన చెత్త నుండి సంపద తయారీ కేంద్రం షెడ్డు నిర్మా ణ పనులను తక్షణమే ప్రారంభించా లని సర్పంచ్ మహేష్ కు సూచించా రు. పనులు ప్రారంభించిన అనంత రం బిల్లులు మంజూరుకు చర్యలు చేపట్టనున్నామని తెలియజేశారు. ఈమేరకు గ్రామపంచాయతీ సర్పంచ్ బొంతాడ మహేశ్వరరావు మాట్లాడు తూ బిల్లులు మంజూరు కాని కార ణంగా చెత్త నుండి సంపద తయారీ కేంద్రం షెడ్డు పనులను నిలుపుదల చేశామన్నారు. అయితే బిల్లులు మంజూరు చేస్తే తక్షణమే పనులు ప్రారంభించడం జరుగుతుందని ఈ వో పీ ఆర్ డి కి సర్పంచ్ మహేష్ తెలియజేశారు.ఈపరిశీలనలో గ్రామ పంచాయతీ కార్యదర్శి బలగ వెంకట సాయికృష్ణ, ఉపాధి హామీ పథకం క్షేత్ర సహాయకులు మర్రాపు శంక ర్రావు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నిక నోటిఫికేషన్ విడుదల

-విడుదల చేసిన మండల తహసిల్దార్ పి బాల

-తహసిల్దార్ కార్యాలయం నోటీసు బోర్డులో అతికించిన నోటిఫికేషన్

-ఎన్నికల ప్రవర్తన నియమావళి కచ్చితంగా అమలు చేయాలి



**గరుగుబిల్లి, ఫిబ్రవరి 3, మేజర్ న్యూస్:**

ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ శాసనమండలి సభ్యుల ఎన్నికకు సంబంధించి గ్రామాల్లో ఎన్నికల ప్రవర్తన నియమావళిని కచ్చితంగా అమలు చేయాల్సి ఉందని మండల తహసిల్దార్ పి బాల వెల్లడించారు. మండల తహసిల్దార్ కార్యాలయం లో సోమవారం ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన నోటిఫికేషన్ ను విడు దల చేశారు. ఈసందర్భంగా తహసి ల్దార్ పి బాల మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల ప్రవర్తన నియమావళిని అమలు చేయాల్సి ఉందని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో మండల ఉప తహ సిల్దార్ బూరాడ సుందర్రావు, సీని యర్ సహాయకులు తామరకండి రమేష్ ,రెవిన్యూ సహాయకులు ఎస్ ఎస్ జి ప్రసాదరావు, జూనియర్ సహా యకులు గులిపల్లి రవితేజ, తదిత రులు పాల్గొన్నారు.

# సైబర్ టెక్నాలజీ మీద పోలీస్ సిబ్బంది పరిణితి చెందేలా శిక్షణా తరగతులు నిర్వహించాలి

-సైబర్ నేరాల పై ఆధునిక సాంకేతికతను ఉపయోగించి దర్యాప్తు చేపట్టాలి

-జిల్లా ఎస్ పి. ఎస్ వి మాధవ్ రెడ్డి ఐ పి ఎస్





**పార్వతీపురం, ఫిబ్రవరి 03, మేజర్ న్యూస్ :**

ఎన్ సి ఆర్ పి /1930 కి వచ్చిన పిర్యాదుపై వెంటనే చర్యలు చేపట్టాలి మరియు సైబర్ నేరాల కేసులలో త్వరగా స్పందించి పోయిన నగదును వీలైనంతవరకు రికవరీ చేసేలా చూడాల ని జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి,ఐపిఎస్ పేర్కొన్నారు.సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో సైబర్ సెల్, ఐటి కోర్ టీం అధికారులు, సిబ్బంది పనితీరుపై జిల్లా ఎస్పీ మాధవ్ రెడ్డి, ఐపిఎస్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో సైబర్ నేరాలు ఎక్కువగా నమోదవుతున్నాయని. వీటి వళ్ళ ప్రజలు కష్టబడి సంపాదించుకున్న నగదు గుర్తుతెలియని వ్యక్తులు దోచుకుంటున్నారని అందువల్ల సైబరు మోసాలు జరగకుండా ప్రజలకు సైబరు మోసాలు పట్ల అవగాహన కల్పించి , సైబరు మోసానికి గురైతే 1930 కు లేదా సైబరు క్రైమ్ పోర్టల్ లో ఫిర్యాదు నమోదు అయ్యే విధంగా ప్రజలలో చైతన్యం తీసుకురావాలని అధికారులని ఆదేశించారు. , బ్యాంకు ఖాతాల్లో ఫ్రీజ్ అయిన నగదు బాధితులకు అందే విధంగా తగు చర్యలు చేపట్టాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. అదే విదంగా కాలానుగుణంగా మనము కూడా టెక్నాలజీ మీద పరిణితి చెందాలని సూచించారు. అందుకు అనుగుణంగా పోలీస్ సిబ్బంది అందరికి సైబర్ నేరాల సాంకేతికతపై ప్రతి శనివారం శిక్షణా తరగతులు నిర్వహించాలని సైబర్ సెల్, ఐటి కోర్ టీం అధికారులు,సిబ్బందికి జిల్లా ఎస్పీ ఆదేశిస్తూ,పలు సూచనలు, సలహాలు చేశారు. ఈ సమావేశంలో సోషల్ మీడియా, సైబర్ సెల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస రావు , ఎస్సై రవీంద్ర రాజు, సైబర్ సెల్, ఐటి కోర్ టీం సిబ్బంది పాల్గొన్నారు.



# కార్మికులను నిరాశపర్చిన కేంద్ర బడ్జెట్

**నెల్లిమర్ల, ఫిబ్రవరి 3, మేజర్ న్యూస్:**

కేంద్ర బడ్జెట్ కార్మికులను నిరాశపరిచిందని సిపిఐ మండల కార్యదర్శి మొయిద పాపారావు చెప్పారు. నెల్లిమర్ల మండలం కొండగుంపాలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎన్నో ఏళ్లగా కనీస పింఛను పై ఆందోళన చేస్తున్న 74 పింఛన్లదారులను తీవ్ర నిరాశ మిగిల్చిందని చెప్పారు. పిఎం కిసాన్ పథకం కింద ఏడాదికి రూ.10 వేలకు పెంచుతారని రైతుల ఆశలను నిరాశపర్చిందన్నారు. ఏపీకి కేంద్ర బడ్జెట్ లో అరకొర కేటాయింపులు చేసినా కూటమి నాయకులు మిన్నకుండపోవడం అన్యాయమన్నారు. సమావేశంలో పోలిపల్లి సూరి పాల్గొన్నారు. మాట్లాడుతున్న పాపారావు

## అంబేద్కర్ ఆశయ సాధనే ధ్యేయంగా కలిసి పని చేస్తాం

### - మండల దళిత సంఘాల ఐక్యవేదిక తీర్మానం

### - నూతన సంఘం ఆవిర్భావం, కార్యవర్గం ఏర్పాటు



**కే కోటపాడు: ఫిబ్రవరి: 03( మేజర్ న్యూస్)**

అంబేద్కర్ ఆశయ సాధనే ధ్యేయంగా దళితులంతా ఒక తాటిపై కొచ్చి కలిసి పని చేస్తామని మండల దళిత సంఘాల ఐక్యవేదిక నిర్ణయించింది. మండల స్థాయి దళిత సంఘాల ఐక్యవేదిక సమావేశం స్థానిక శ్రీ సన్యాసమ్మ ఆలయం వద్ద సోమవారం జరిగింది. మండల నాయకులు కాటపల్లి అప్పారావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పలు సంఘాల నాయకులు పాల్గొని మాట్లాడారు. ప్రస్తుతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అణగారిన వర్గాలను అణిచివేసే కుట్ర చేస్తున్నాయని ఆరోపించారు. గ్రామాలలో వివిధ శాఖలుగా ఉన్న దళిత సంఘాలు అన్నీ కలిసి మండల అంబేద్కర్ ఆశయ సాధన సమితిగా ఆవిర్భవించిందన్నారు. అంతకుముందు అంబేద్కర్ చిత్రపటానికి దళిత నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం నూతన కార్యవర్గ సభ్యుల్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సంఘానికి సమన్వయకర్తగా సబ్బవరపు మాలిబాబును నియమించారు. నూతన కార్యవర్గం గౌరవ అధ్యక్షులుగా కార్లి సాయి సుందరరావు (వడ్రాపాలెం), అధ్యక్షులుగా కాటపల్లి అప్పారావు (దేవరాపల్లి), ఉపాధ్యక్షులుగా దువ్వాడ రమేష్ (పెదనందిపల్లి), ప్రధాన కార్యదర్శిగా పతివాడ నాగభూషణం (ములకలాపల్లి), సహాయ కార్యదర్శిగా తాడి అప్పారావు (వెంకటరాజపురం), కోశాధికారిగా కంచిమాల అప్పారావు (దేవరాపల్లి), ఆర్గనైజింగ్ కార్యదర్శిగా మచ్చ రామారావు (పెదనందిపల్లి), కార్యవర్గ సభ్యులుగా రొప్పల వెంకటరమణ, తాడి ఎర్ని బాబు, గంగాధర్ శివరామకృష్ణ, కణితి విశాల్, ఇనపచప్ప బుజ్జి, సహాయ కార్యవర్గ సభ్యులుగా సబ్బవరపు శివశంకర్, ఉల్లి శ్రీను, ఉల్లి నరసింహమూర్తి, సబ్బవరపు దారప్ప, సబ్బవరపు అప్పారావులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉల్లి దేవ

## ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి

### -జిల్లా రవాణా శాఖ అధికారి టి దుర్గా ప్రసాద్ రెడ్డి





**పార్వతీపురం,ఫిబ్రవరి 03, మేజర్ న్యూస్ :**

ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పని సరిగా ధరించాలని జిల్లా రవాణా శాఖాధికారి టి.దుర్గా ప్రసాద్ రెడ్డి అన్నారు. రహదారి భద్రతా మాసోత్సవాలు 2025లో భాగంగా సోమవారం స్థానిక సురేష్ స్కూల్ లో సుమారు 210 మంది స్కూల్ విద్యార్థులకు రహదారి ప్రమాదాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనాన్ని నడిపే వ్యక్తి తప్పని సరిగా ఐ ఎస్ ఐ మార్క్ కలిగిన హెల్మెట్ ధరించాలని పేర్కొన్నారు. ద్విచక్ర వాహనంపై ఇద్దరికి మించి ప్రయాణించడం చట్టరీత్యా నేరమని, అందుకు భారీ జరిమానాతో పాటు మూడు నెలలు డ్రైవింగ్ లైసెన్స్ క్యాన్సిల్ చేసే అవకాశం ఉందన్నారు. ఓవర్ స్పీడ్ తో వాహనంను నడిపి ప్రమాదాలకు గురికావద్దని తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడిపినవారిపై చట్ట రీత్య చర్యలు తీసుకుంటానన్నారు.పరిమితికి మించి అధికంగా ప్రయాణికులతో వాహనము నడపరాదని అన్నారు.స్కూల్ పిల్లలను తీసుకు వెళ్ళే బస్సులు, ఆటోల డ్రైవర్లు ఎక్కువ మంది పిల్లలను వాహనంలో ఎక్కించి ప్రయాణించడం వల్ల తరచు ప్రమాదాలకు గురౌతున్నారని, పరిమితికి మించి పిల్లలను వాహనంలో ఎక్కించవద్దని కోరారు. ప్రతీ వాహనదారుడు ట్రాఫిక్ సిగ్నల్స్ పై అవగాహన కలిగి ఉండాలన్నారు. అనంతరం విద్యార్థులకు రహదారి భద్రతకు సంబంధించి మాక్ టెస్ట్, క్విజ్ పోటీని నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సహాయ మోటారు వెహికల్ ఇన్స్పెక్టర్స్ జి.సత్యనారాయణ,ఎ. వరప్రసాద్, మెడికల్ ఆఫీసర్ పి.నారాయణరావు, సురేష్ స్కూల్ ప్రిన్సిపాల్ జి.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## రావివలస శ్రీసంతోషిమాత ఆలయంలో అక్షరాభ్యాసాలు

### -వసంత పంచమి సందర్భంగా అక్షరాభ్యాసం కార్యక్రమం

### -అక్షరాభ్యాసాలు చేసిన ఆలయ అర్చకులు వెంకటలక్ష్మీనరసింహాశర్మ

### -పలు గ్రామాల నుంచి వచ్చే పిల్లలకు అక్షరాభ్యాసాలు



**గరుగుబిల్లి, ఫిబ్రవరి3, మేజర్ న్యూస్:**

మండల పరిధిలోని రావి వలస గ్రామంలోని శ్రీ సంతోషిమాత ఆలయంలో సోమవారం వసంత పంచమి సందర్భంగా అక్షరాభ్యా సాలు కార్యక్రమమును నిర్వహించా రు. ఈసందర్భంగా శ్రీ సంతోషిమాత ఆలయ ప్రధాన అర్చకులు తామర పల్లి వెంకటలక్ష్మీనరసింహమూర్తిశర్మ ఆధ్వర్యంలో అక్షరాభ్యాసాలు కార్య క్రమమును నిర్వహించారు.రావి వలస గ్రామంతో పాటు, జి ఎం వల స, వీరఘట్టం మండలాలకు చెందిన ఆయా గ్రామాల నుంచి అధిక సంఖ్య లో అక్షరాభ్యాసాలు కార్యక్రమము నకు హాజరయ్యారు. ఈసందర్భంగా సరస్వతి దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు వెంకటలక్ష్మినర సింహమూర్తిశర్మ అక్షరాభ్యాసాలు చేశారు.

## నీలబంధ గ్రామంలో తొలిసారి విద్యుత్ వెలుగులు:

### -డిప్యూటీ ఈఈ కె.వి త్రినాద్ ను అభినందించిన సిఎండి.





**నర్సీపట్నం ఫిబ్రవరి 3 మేజర్ న్యూస్:**

విద్యుత్ శాఖ అధికారులు కృషి ఫలితంగా వెలుగును చూడని రోలుగుంట మండలం నీలబంధ గిరిజన గ్రామంలో విద్యుత్తు వెలుగులు నింపారు. సుమారు 6 కిలోమీటర్లు కాలినడక వెళ్లి విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేయడానికి 74 విద్యుత్తు పోల్చును అమర్చి ఆ గ్రామంలో విద్యుత్ సౌకర్యం కల్పించారు . దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 77 ఏళ్లు అవుతున్నా, ఆ గ్రామం కరెంట్ కనెక్షన్ లేక ఇన్నేళ్లుగా చీకట్లోనే మగ్గింది. తొలిసారిగా విద్యుత్ సౌకర్యం రావడం, మొదటి లైట్ వెలగడంతో ఆ గిరిజనుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. అదే అనకాపల్లి జిల్లా రోలుగుంట(మ) అర్ల పంచాయతీలోని నీలబంద గ్రామం. 3 కుటుంబాలు, 26 మంది ఉండే ఈ ఊర్లో తొలిసారి విద్యుత్ వెలుగులు చూసి థింసా నృత్యం చేస్తూ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఎంతో శ్రమకు ఓర్చి ఆ గ్రామానికి విద్యుత్తు సౌకర్యానికి కృషిచేసిన విద్యుత్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.వి త్రినాద్ ను సిబ్బందిని సిఎండి అభినందించారు.

## ప్రతికూల వార్తలపై అధికారులు తక్షణమే స్పందించాలి

### -మిషన్ సూర్య ఘర్ డ్రైవ్ చేపట్టాలి -గృహాలు కావలసిన వారి వివరాలు సేకరించండి -ఫిబ్రవరి మాసాంతంలోగా పల్లె పండగ పనులు పూర్తయి బిల్లులు చెల్లించాలిల -జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్





**పార్వతీపురం, ఫిబ్రవరి 03, మేజర్ న్యూస్ :**

జిల్లాలో సంస్థాగతంగా ప్రజలకు సేవలు అందించడంలో లోపాలు పట్ల వివిధ పత్రికల్లో వస్తున్న ప్రతికూల వార్తలపై జిల్లా అధికారులు తక్షణమే స్పందించి చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా, మండల అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి అధికారి పూర్తిస్థాయిలో ప్రజలకు సేవలు అందించాలని కోరారు. చిన్నపాటి సమస్యలతో ప్రజలకు ఎటువంటి నష్టం వాటిల్లరాదని, కార్యాలయాల్లో అందించే సమయం, సేవలు వంటి సమాచారాన్ని అందరికి తెలిసేలా ఏర్పాటుచేయాలని అన్నారు. మీడియాలో వస్తున్న వార్తలపై ఖచ్చితంగా పని జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. సూర్య ఘర్ యోజన మంచి కార్యక్రమమని, దీనిపై ప్రజలకు అవగాహన కల్పించి అందరూ వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. పీజీఆర్ఎస్ లో వచ్చిన దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని, వాటిపై ఎప్పటికప్పుడు అధికారులు దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని అన్నారు. పల్లె పండగ పనులన్ని ఈ మాసాంతంలోగా శత శాతం పూర్తి చేయాలని, పూర్తిచేసిన వాటికి చెల్లింపులు జరగాలని పేర్కొన్నారు. నిర్మాణ దశలో ఉన్న గృహ నిర్మాణాలు పూర్తికావాలని తెలిపారు. ఈ సమావేశంలో సంయుక్త కలెక్టర్ ఎస్.ఎస్.శోబిక, డీఆర్వో కె.హేమలత, కెఆర్ఆర్సీ ఎస్డీసి పి.ధర్మచంద్రారెడ్డి, ఐసీడిఎస్, డ్వామా పీడీలు డా. టి.కనక దుర్గ, కె.రామచంద్రరావు, డీఈఓ డా.ఎన్.తిరుపతినాయుడు, డీపీఓ టి.కొండలరావు, ఏపీఈపి డిసిఎల్ ఎస్ఈ కె.చలపతిరావు,ఎల్డీఎం ఎన్.విజయస్వరూప్, డీఎంసీఎస్ పి.శ్రీనివాసరావు, డిఐపిఆర్ఓ ఎల్.రమేష్, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వచ్చే ఉగాది నుంచి పల్లె బాట పట్టి ప్రతీ కార్యకర్తను కలవనున్నాం మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు

### -పార్టీ పటిష్టతకు పిలుపు ఇస్తూ సీతానగరం మండలం నాయకులతో మాటా మంతీ కార్యక్రమం నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు

### -పార్టీ శ్రేణులలో ఉత్తేజం కలిగిస్తూ గ్రామాలలో పార్టీ బలోపేతం చేసేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చిన మాజీ ఎమ్మెల్యే జోగారావు



**సీతానగరం జనవరి 3 మేజర్ న్యూస్:**

నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అలజంగి జోగారావు సారధ్యంలో సీతానగరం మండల కేంద్రంలో పార్టీ సీనియర్ నాయకులు ఆర్వీ నివాసం వద్ద మండల ప్రజా ప్రతినిధులు, నాయకులతో కలిసి మాటా మంతీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన నాయకులను ఉద్దేశించి మాట్లాడుతూ మన పార్టీ ఓటమి చెందిన అనంతరం ఇప్పటి వరకు ఏవిధంగా ఐతే సమిష్టిగా ఉన్నారో అలానే భవిష్యత్లో కూడా అందరూ ముందుకు సాగుతూ గ్రామాల్లో పార్టీని మరింత బలోపేతం చేసే విధంగా కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసుకుంటూ ముందుకు వెళ్లాల్సిన ఆవశ్యకత మన అందరిపై అన్నది అని కావున అందుకు తగ్గట్టుగా మీరంతా కూడా సిద్ధం కావాలని, నాయకులుగా మీరు ధైర్యంగా ఉండాలని ఆయన పిలుపు ఇవ్వడం జరిగింది. వచ్చే ఉగాది నుంచి ప్రతీ గ్రామం సందర్శించి ప్రతి కార్యకర్త కుటుంబాన్ని కలుసుకోవడం జరుగుతుంది అని పార్టీని క్షేత్రస్థాయి నుంచి నియోజకవర్గం వరకు మరింత బలోపేతం చేసేందుకు సిద్ధమవడం జరుగుతుందని కావున పార్టీ శ్రేణులు అందరు కూడా నూతన ఉత్సాహంతో యాక్టివ్ గా ఉండాలని, ఎవరికి ఏ కష్టం వచ్చినా ఇలాంటి ఇబ్బంది వచ్చిందా మీ అందరికీ అండగా ఉంటానని, నెలలో ప్రతీ వారం మనవాళ్ళందరితి కలిసి ఈవిధంగా సమావేశం అవుదామని పిలుపు ఇవ్వడం జరిగింది. అలానే మన పార్టీని మనం కాపాడుకుంటేనే భవిష్యత్తులో మళ్లీ మన అందరికీ మంచి రోజులు తప్పక తిరిగి వస్తాయని తెలియజేస్తూ భవిష్యత్ కార్యక్రమాల సన్నద్ధత లో భాగంగా రాష్ట్ర పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్ గారు ఆదేశాలను అనుసరించి ప్రజా పోరు బాట పట్టేందుకు అందరూ సన్నద్ధం కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు బలగ శ్రీరాములు నాయుడు, పార్టీ అధ్యక్షులు బొంగు చిట్టి రాజు, జడ్పీటీసీ మామిడి బాబ్జీ, వైస్ ఎంపీపీలు, జిల్లా పార్టీ ప్రతినిధులు ముకుంద, శ్రీనివాసరావు, నియోజకవర్గ స్థాయి మహిళా విభాగం అధ్యక్షురాలు దాసరి నాగరత్నం, రైతు విభాగం అధ్యక్షులు ఆర్వీ, రాష్ట్రస్థాయి విభాగాల అధ్యక్షులు శివ, తవుడు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తాగునీటి సమస్య పరిష్కారం చేయక పోతే ఆందోళన .

### -గిరిజన సంఘం డిమాండ్.



**డుంబ్రిగుడ, ఫిబ్రవరి 03, మేజర్ న్యూస్:-**

మండలంలోని గుంటసీమపంచాయతీ సరియవలస గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారం చేయాలని కోరుతూ గిరిజనసంఘం ఆద్యర్యంలో ఆ గ్రామస్తులు సోమవారం ఆందోళన చేపట్టారు.ఈ సందర్భంగాగిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడుటి సూర్యనారాయణ మాట్లాడుతూ గత ఏడాదిలో జల జీవన్ పథకం ద్వారా తవించిన బోరు నిరుపయోగంగా ఉండడం వల్ల మంచి నీరు అందక గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. తక్షణమే అధికారులు నిరుపయోగంగా ఉన్న బోరును వినియోగంలో తెచ్చి మంచినీరుసౌకర్యం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు తిలక్ ,శ్రీనివసరావు. కె రాందాస్ కె సీతారాం,పి జగత్.తిరుపతి.తదితరులు పాల్గొన్నారు.

## సమతానగర్ పార్కుకీ బెంచీలు వితరణ

**గాజువాక, ఫిబ్రవరి 3 ,మేజర్ న్యూస్**



సమతా నగర్ పార్కుకీ ఉదయం సాయంత్రం నడిచేందుకు వచ్చి కూర్చొని సేద తీరేందుకు బెంచీలను పానిపల్లి అప్పారావు వితరణ చేశారు. సోమవారం నాడు సమతా నగర్ పార్కు లో బెంచీలు వితరణ కార్యక్రమానికి సమతా నగర్ కాలనీ అధ్యక్షుడు హేమంత్ ముఖ్యఅతిథిగా పాల్గొని కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో పానిపల్లి అప్పారావు భార్య అప్పలనరసమ్మ మరణించడంతో ఆమె గుర్తుగా పార్కులో నడవడానికి వచ్చే మహిళలు వృద్ధులు కూర్చొని సేద తీర్చుకునేందుకు బెంచీలు వితరణ చేయడం ఎంతో ఆనందకరమైన విషయం అన్నారు. అదేవిధంగా పార్కు మరింత అభివృద్ధి పరిచేందుకు కాలనీ ప్రజలందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సమతా నగర్ సాయిబాబా ఆలయ చైర్మన్ సత్యంబాబు, మాజీ చైర్మన్ నక్కా లక్ష్మణరావు, డి.యల్. రెడ్డి, రవి శేఖర్, బొడ్డు పైడి రాజు, అధిక సంఖ్యలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకంలో వంద రోజులు పని కల్పించాలి

**మునగపాక ఫిబ్రవరి 3 మేజర్ న్యూస్**



మండలంలో గణపర్తి గ్రామంలో మహాత్మా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం దళిత కూలీలు ఈ ఆర్థిక సంవత్సరంలో చట్టాన్ని అనుసరించి ప్రతి కుటుంబానికి వంద రోజులు పని పూర్తి చేసుకునేలా చర్యలు చేపట్టాలని అలాగే మండల ఉపాధి కార్యాలయం వారు ఉపాధి పని కల్పించినప్పటికీ ఆ పని ప్రదేశాలు చుట్టూ ఉన్న కొంతమంది వ్యక్తులు పనిచేయకుండా అది మా సొంత భూమి అని పంట కాలువలు తవ్వినప్పుడు చెరువులు తవ్వినప్పుడు గడ్డలు తగినపుడు అడ్డగిస్తున్నారు దీనివలన కూలీలు పనిచేయలేకపోతున్నారు. సెంటు భూమి కూడా లేని దళితులు వ్యవసాయ కూలీలుగాను ఉపాధి కూలీలుగాను జీవనాన్ని గడుపుతున్నారు. వారు 100 రోజులు పని పూర్తి చేయకుండా ఆపేయడం వలన ఉపాధి పని కోల్పోతున్నారు. ప్రభుత్వ అధికారులు పనిని అడ్డగించిన వారిపై చర్యలు తీసుకొని ఈ ఆర్థిక సంవత్సరంలో సాధ్యమైనంతవరకు వందరోజుల పనిని ప్రతి కుటుంబం పూర్తిచేసేలా అధికారులు చర్యలు చేపట్టాలని కోరుకుంటూ స్థానిక మండల అభివృద్ధి అధికారి ఎం ఉషారాణి కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమం అంబేద్కరిజమే పునాది అసోసియేషన్ కార్యదర్శి అయిన పిట్ట అప్పారావు ఆధ్వర్యంలో జరిగింది. అలాగే స్థానిక ఎమ్మార్వో కార్యాలయం వద్ద దళిత కాలనీ సమస్యలను పరిష్కరించాలని కోరుకుంటూ ఎమ్మార్వో కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కరిజమే పునాది అసోసియేషన్ అధ్యక్షులు రాజాన బుజ్జిబాబు, వార్డ్ మెంబర్, కే గోపాల్ రావు, వి రాజు, రవి, నూక రత్నం, సన్యాసమ్మ, అమ్మాజీ, మరి కొంతమంది ఉపాధి కార్మికులు పాల్గొన్నారు.

## క్రైండ్ హార్ట్ లవ్ ఫౌండేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదానం

**భీమునిపట్నం, ఫిబ్రవరి 03, మేజర్ న్యూస్ :**



గత కొన్ని సంవత్సరాలు నుండి ఎన్నో సేవలు చేస్తూ చదువుకుంటూ ఎంతో మంది కి ఆదర్శంగా తీసుకుని అందులో తన వంతు సమయం నిరు పేదలకు వృద్దులకు అంధులకు మానసిక వికలాంగుల కోసం దాచుకున్న మొత్తాన్ని సేవ కార్యక్రమాల్లో వెచ్చించి చురుగ్గా పని చేస్తూ వున్న నర్సీపట్నం వాస్తవ్యులు సి.హెచ్. శివ సాంబ మూర్తి (20ఇయర్స్) తను ఉద్యోగంలో వచ్చిన కొంత ధనాన్ని సోమవారం ఎండాడ ది పౌల్ భవన్ లో వున్న 55మంది మానసిక వికలాంగుల కోసం రాత్రికాల టిఫెన్ ఏర్పాటు చేశారు. వారు మరెన్నో చేస్తూ ముందుకు సాగిపోవాలని మనసార కోరుకుంటూ హృదయ పూర్వక ధన్యవాదములు తెలిపారు.ఈ కార్ర్యమంలో పాల్గొన్న వారు క్రైండ్ హార్ట్ లవ్ ఫౌండేషన్ ట్రస్ట్ సభ్యులు మరియు కిరణ్ కుమార్ ,శివ స్నేహితులు పాల్గొన్నారు. ఇతరులకు సహాయం చేయాలని అనుకుంటే మమ్మలిని సంప్రదించాలని కోరారు. క్రైండ్హార్ట్ లవ్ ఫౌండేషన్ ట్రస్ట్ చిట్టివలస, భీమునిపట్నం విశాఖపట్నం జిల్లా, 8074493030

# పాయకరావుపేటలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ధ్వంసం.



పాయకరావుపేట ఫిబ్రవరి 3 మేజర్ న్యూస్.

పాయకరావుపేట అంబేద్కర్ పార్కులో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు.సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ధ్వంసమైన అంబేద్కర్ విగ్రహాన్ని పరిశీలించి ఆధారాల కోసం తనిఖీ చేశారు. సమాచారం తెలుసుకున్న టిడిపి మండల అధ్యక్షుడు పెదిరెడ్డి చిట్టిబాబు సంఘటన స్థలానికి చేరుకుని ధ్వంసమైన అంబేద్కర్ విగ్రహాన్ని పరిశీలించారు. విగ్రహం ధ్వంసం చేసిన దోషులను పట్టుకుని కఠినంగా శిక్షించాలని పోలీసులను ఆదేశించారు.ధ్వంసమైన విగ్రహం స్థానంలో కొత్త విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు.కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు పెదిరెడ్డి శ్రీను,పల్లా విలియం కేరి,చింతకాయల రాంబాబు,మల్లపు రెడ్డి రమాకుమారి,బోడపాటి శ్రీను,ముంజులూరి దుర్గాప్రసాద్,దువ్వ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వాడ్రపల్లిలో సరస్వతి దేవి పూజ



ఫిబ్రవరి 3 మేజర్ న్యూస్

మండలంలో వాడ్రాపల్లి గ్రామంలో పెద్ద రామాలయంలో చదువు తల్లి సరస్వతి దేవి జన్మదినం కార్యక్రమమునకు రాష్ట్ర వైఎస్సార్ పార్టీ ప్రధాన కార్యదర్శి బొడ్డేడ.ప్రసాద్ హాజరయ్యి జ్యోతి వెలిగించడం జరిగినది అలాగే ప్రసాద్ మాట్లాడుతూ సరస్వతి దేవి దయ ఉంటే ఎంతో మందికి విద్యాబుద్ధులు వస్తాయని ఇలాంటి కార్యక్రమాలు చేయడం మన గ్రామాల్లో ఎంతో విలువలతో కోరుకున్న ఇలాంటి కార్యక్రమం చేయడం గ్రామాలకు ఎంతో మంచిదని, ఆధ్యాత్మిక దైవచింతన కార్యక్రమాలలో ప్రజలందరూ పాల్గొనాలని ప్రసాద్ అన్నారు ఈ కార్యక్రమంలో పెతకం శెట్టి రామ .జోగినాయుడు, ఎస్.జగన్నాథరావు మల్ల.అప్పలనాయుడు, మాధవి,కే.శివరామకృష్ణ యల్లపు.పారు నాయుడు దాడి.గణేష్ పీ.లీలా భాస్కర్ కాండ్రేగుల.శ్రీనివాసరావు పాల్గొనడం జరిగినది

# డాక్టర్ విధులకు హాజరు కాకపోయినా నిమ్మకు

## -వ్యవహరిస్తున్న అధికారులు ప్రజాప్రతినిధులు



కొయ్యూరు జనవరి 3మేజర్ న్యూస్ :

కొయ్యూరు మండలకేంద్రం, రాజేంద్రపాలెం పీహెచ్సీలో డాక్టర్ల కొరత కారణంగా తెలిసి తెలియని నర్సుల వైద్యంతో కొంతమంది రోగులకు రోగాలు వెన్నంటుతున్నాయి. సక్రమంగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ మనోజ్ఞను బదిలీ చేశారు. వారానికి ఒక్కరోజు, అది యును వీలైనప్పుడు , మైదాన ప్రాంతాల నుండి నామమాత్రంగా ఆరోగ్య కేంద్రాన్ని సందర్శిస్తున్న డాక్టర్ ను మండల కేంద్ర ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారిగా కొనసాగిస్తూ, అధికారులు ఉదార స్వభావం చూపించడం గమనార్హం.ఈ పరిస్థితులలో సకాలంలో డాక్టర్ సేవలు రోగులకు అందడం లేదు. అత్యవసర పరిస్థితులలో మైదన ప్రాంతంలో మఖామ్ ఉంటున్న డాక్టర్ ఫోన్ సలహా ద్వారా నర్సులు వైద్యం చేస్తున్నారు. ఈ పద్ధతి మండల ఆరోగ్య కేంద్రంలో సంవత్సరాలు తరబడి కొనసాగుతుంది. సంబంధిత ఉన్న అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తూ, సహకరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. మండల కేంద్ర పిహెచ్సిలో డాక్టర్ వైద్య సేవలు కరువైనప్పటికీ సంబంధిత ఉన్నతాధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పట్టించుకోకపోవడం దురదృష్టం.ఈ మండల కేంద్ర ఆరోగ్య కేంద్రానికి చుట్టుపక్కల కొయ్యూరు, మంప, రేవళ్లు, గంగవరం,పైడిపనుకుల,మర్రివాడ,బూదరాళ్ల, చీడి పాలెం మొదలగు పలు పంచాయతీల నుండి ప్రతిరోజు వందల సంఖ్యలో వైద్యం నిమిత్తం రోగులు వస్తుంటారు . ఇంతటి ప్రాధాన్యత కలిగిన ఆరోగ్య కేంద్రానికి డాక్టర్ల కొరత ఏర్పడడం శోచనీయం.ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి మైదాన ప్రాంతాలలో మకాం ఉంటూ, సక్రమంగా విధులు నిర్వహించలేని డాక్టరు ను బదిలీ చేసి, ఆరోగ్య కేంద్రానికి అందుబాటులో ఉంటూ క్రమం తప్పకుండా విధులు నిర్వహించగలిగిన డాక్టర్లను మండల కేంద్ర ఆరోగ్య కేంద్రంలో నియమించాలని కొంతమంది రాజకీయ నాయకులు, పలువు మండల వాసులు కోరుకుంటున్నారు.

# ఎస్సీ కార్పొరేషన్ ను పునరుద్ధరించాలి యువతకు చేయూత ఇవ్వాలి



పార్వతీపురం రూరల్ ఫిబ్రవరి 3 ( మేజర్ న్యూస్):

ఎస్సీ కార్పొరేషన్ ను పునరుద్దరించి, నిరుద్యోగ యువతకు చేయూత నిచ్చే విదంగా రాష్ట్ర అసెంబ్లీ సమావేశంలో ప్రభుత్వాన్ని కోరాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట జీవన్న సోమవారం స్థానిక ఎమ్మెల్యే విజయ్ చంద్ర కలిసి వినతి పత్రాన్ని అందజేసి ఆవేదాన్ని వెళ్ళబుచ్చారు. ఎస్సీకార్పొరేషన్ ను పునరుద్ధరించి ఎస్సీ నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని, సబ్ ప్లాన్ నిధుల దుర్వినియోగాన్ని అరికట్టాలని,శాసనసభ సమావేశాల్లో ప్రస్తావించాలని కోరారు. కార్పొరేషన్ల ద్వారా %హాజ% నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధికై రుణాలు మంజూరు చేసి ఆదుకునేది, ఆ రుణ సాయ%శీ%తో %హాజ% నిరుద్యోగ యువత చిన్న, చిన్న వ్యాపారాలను చేసుకుని తన కుటుంబాలను పోషించుకునేవారు, విభజన తర్వాత %హాజ% కార్పొరేషన్ ను నిర్వీర్యం చేయడంతో కార్పొరేషన్ ద్వారా రావలసిన రుణాలు రాకపోవడంతో లక్షలాదిగా ఉన్న %హాజ% నిరుద్యోగ యువత నిరుత్సాహానికి గురవుతున్నది, ఫలితముగా డిగ్రీలు ఆ పైన చదువుకున్న %హాజ% నిరుద్యోగ యువత కుటుంబాలతో సహా వలసలు పోవడం, లేక స్థానికంగా కూలినాలి చేసుకుంటే గానీ రోజు గడవని పరిస్థితులు ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో దళితులకు ఉన్న కొద్దిపాటి 27 పథకాలను రద్దు చేయడంతో దళితుల సంక్షేమం అధ:పాతానికి చేరింది, తద్వారా %హాజ% సబ్ ప్లాన్ ద్వారా దళిత పేటలు మౌలిక సదుపాయాలకు దూరంగా జరగడం జరిగింది, %హాజ% అట్రాసిటీ చట్టం పగడ్బందీగా అమలు కాకపోవడం వలన దళితులపై దాడులు నిత్య కృత్యం అవుతున్నాయి, 21వ శతాబ్దంలో కాలంలో కూడా కుల వివక్షత, అంటరానితనం సర్వసాధారణంగానే కొనసాగుతున్నది , ఎస్సీల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు., దళితులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను అసెంబ్లీ సమావేశాల్లో ప్రస్తావించాలని ,%హాజ% కార్పొరేషన్ ను పునరుద్దరించి, ఎస్సీ నిరుద్యోగ యువతకు రుణ సౌకర్యం కల్పించి, వారి స్వయం ఉపాధికి చేయూత కల్పించే విధంగా, రాబోయే రోజుల్లో జరుగు అసెంబ్లీ సమావేశంలో ప్రస్తావించి, దళితుల సమస్య పరిష్కారం కోసం కృషి చేయగలరని కోరారు,

## సముద్రంలో మునగపాక కు చెందిన వైద్య విద్యార్థి గల్లంతు



మునగపాక ఫిబ్రవరి 3 మేజర్ న్యూస్

మండల కేంద్రమైన మునగపాక గ్రామానికి చెందిన పెంటకోట షణ్ముఖ నాయుడు (19) నెల్లూరు జిల్లా ముత్తుకూరు మండలంలో నేలటూరు గ్రామ సమీపంలో వైద్య కళాశాలలో రెండవసంవత్సరం ఎంబిబిఎస్ చదువుతున్నాడు, ఆదివారం ఏపీ జెన్కో పంప్ హౌస్ వద్ద సముద్ర తీరంలో 9 మంది స్నేహితులుతో కలిసి సముద్ర స్నానానికి వెళ్లారు,పెద్ద కెరటాలతో, సముద్ర స్నానం చేస్తున్న పెంటకోట షణ్ముఖ నాయుడు దురదృష్ట సా వత్తు గల్లంతయ్యాడు, సమీపంలో ఉన్న జాలర్లు వెతికిన లభ్యం కాలేదు, సమాచారం తెలుసుకున్న నెల్లూరు జిల్లా ముత్తుకూరు సిఐ రవి నాయక్, ఎస్సై శ్రీనివాసులు రెడ్డి సంఘటన స్థలానికి వెళ్లి జాలర్లు, గజ ఈతగాలతో గాలింపు చర్యలు చేపట్టారు, సాయంత్రానికి మృతదేహం లభ్యమైనది, మునగపాకలో విషాదఛాయలు వైద్య విద్యార్థి షణ్ముఖ నాయుడు మృతితో మునగపాకలో విషాదఛాయలు అలుముకున్నాయి,

# భీమిలి నియోజకవర్గం వైసిపి సోషల్ మీడియా ఇంచార్జ్ పదవికి రాజీనామా చేసిన భాగం సుధాకర్





భీమునిపట్నం,ఫిబ్రవరి 03, మేజర్ న్యూస్ :

విశాఖపట్నం జిల్లా,(భీమిలి నియోజవర్గం) భీమిలి మండలం, తాటితూరు పంచాయతీ వైసిపి పార్టీ తరుపున భీమిలి నియోజకవర్గం వైసిపి పార్టీ సోషల్ మీడియా ఇంచార్జ్ గా పని చేస్తున్నానని భాగం స్వాతి సుధాకర్ రాజీనామా పత్రంను మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ సీపీ పార్టీ వ్యవస్థాపకులు వై. ఎస్. జగన్మోహన్ రెడ్డికి పంపి నట్లు సోమవారం స్థానిక విలేకరులకు ఓ ప్రకటనలో తెలిపారు. వినతి పత్రంలో మీరు నాపై ఎంతో నమ్మకం ఉంచి ఇచ్చిన పదవిని అంతే నమ్మకంగా బాధ్యత తో నిరంతర శ్రామికుడు వలే పని చేయడం జరిగిందని, నా వ్యక్తిగత కారణాలు వలన మీరు ఇచ్చిన సోషల్ మీడియా ఇంచార్జ్ (కన్వీనర్) పదవికి రాజీనామా చేస్తున్నానని భాగం స్వాతి సుధాకర్ తెలిపారు. అనంతరం మీపై ఉన్న అభిమానం తో వైసిపి పార్టీ కి మంచి కార్యకర్త గా పని చేస్తాను.తమరు నా యందు దయతలచి నా విన్నపం మన్నించి నా సోషల్ మీడియా ఇంచార్జి పదవి రాజీనామా ను అంగీకరిస్తారని ప్రార్థిస్తూ ఉన్నానని వైస్సార్సీపీ పార్టీ అధినేత, మాజీ ముఖ్య మంత్రి వై. ఎస్. జగన్మోహన్ రెడ్డిని కోరారు.

# ఘనంగా వినాయకుని కళ్యాణం



గాజువాక, ఫిబ్రవరి 3, మేజర్ న్యూస్

సంకట మోచన గణపతి ఆలయ పుష్కర వార్షికోత్సవం పురస్కరించుకొని ఆలయ ప్రాంగణంలో ధ్వజస్తంభ , మృత్యుంజయేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట అనంతరం ఘనంగా వినాయకునికి సిద్ధి బుద్ధితో కళ్యాణం నిర్వహించారు. జీవీఎంసీ 76వ వార్డు పరిధి నడుపూరు గ్రామంలో సంకటమోచన గణపతి ఆలయ ప్రాంగణంలో వేదమంత్రాల తో శాస్త్రోక్తంగా జరిగిన ధ్వజస్తంభ మృత్యుంజయేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట, కళ్యాణం మహోత్సవ కార్యక్రమానికి అధికసంఖ్యలో భక్తులు, మహిళలు పాల్గొని పూజా కార్యక్రమాల తోపాటు సహస్ర కలశాలతో అభిషేకం చేసి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ అధ్యక్షులు మంత్రి నరసింహామూర్తి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఇంటక్ యూనియన్ జాతీయ ప్రధాన కార్యదర్శి మంత్రి రాజశేఖర్ దంపతులు, 76 వైసిపి ముఖ్య నాయకులు మంత్రి శంకర్ నారాయణ దంపతులు పాల్గొని మృత్యుంజయేశ్వర స్వామికి క్షీర జలాభిషేకలు నిర్వహించి అనంతరం హోమ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయ నిర్మాణం జరిగి పుష్కరకాలం పూర్తయిన సందర్భంగా మామిడి రంగనాద్ రూపా దంపతులచే ధ్వజస్తంభ ప్రతిష్ట పూజా కార్యక్రమం నిర్వహించామని అదేవిధంగా అన్నెపు రవిచంద్ర సాయి కీర్తి దంపతులచే మహామృత్యుంజయశ్వర స్వామి ఆలయ ప్రతిష్ట చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ సంకట మోచన గణపతి ఆలయానికి ఎంతో ప్రాముఖ్యత ఉందన్నారు. ఇక్కడ స్వామివారిని దర్శించుకుని కోరుకునే కోరికలను తప్పక నెరవేరుతాయి అని ఇక్కడ భక్తులు ప్రగాఢంగా నమ్ముతారన్నారు. స్వామివారి కరుణాకటాక్షాలు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఆలయానికి వచ్చే స్వామివారి భక్తులందరికీ అన్న సమరాధనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కే సుధాకర్ఏ హరినాథ్, వి పోలవరం,ఎండ కృష్ణ, నంబారి అప్పలరాజు, శీర చిన్నారావు, ఎండ ఆదినారాయణ, భగవతి నర్సింగరావు, ఎం శ్రీనివాసరావు, శీర రమేష్,ఢిల్లీ రావు, వై అప్పారావు,దేవుడు బాబు, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక.

పద్మనాభం, ఫిబ్రవరి 3,మేజర్ న్యూస్ :



పద్మనాభం మండలం రేవిడి వెంకటాపురం జిల్లా పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల 1996 నుండి 2000 సంవత్సరం వరకు విద్యను అభ్యసించిన ఆ పాఠశాల పూర్వ విద్యార్థులు అదే పాఠశాలలో 25 సంవత్సరాలు పాఠశాల విద్య పూర్తయిన సందర్భంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక పేరుతో సిల్వర్ జూబ్లీ వేడుకలను ఎంతో ఘనంగా నిర్వహించారు. ముందుగా సమావేశమై వారందరూ వారికి విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయుల ఇంటి వద్దకు వెళ్లి ఆహ్వానం పలికి, ఈ ఆత్మీయ కలయక సమావేశానికి తీసుకొచ్చారు. ఈ పూర్వ విద్యార్థులు కుటుంబ సమేతంగా ఈ ఆత్మీయ కలియుక సమావేశానికి హాజరైనారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులకు ప్రతి ఒక్కరూ పాదాభివందనం చేసి , పూల గుచ్చాలతో స్వాగతం పలికారు. ఒక్కొక్కరగా తమ పేరుని తెలియజేస్తూ ప్రస్తుతం తమ జీవితం గురించి అందరితో పంచుకున్నారు. ప్రతి ఒక్కరూ వాళ్ళ కష్టసుఖాలను ఒకరితో మరోకరు తెలియజేసుకుంటూ ఇకనుంచి ప్రతి ఒక్కరం కూడా ప్రతి ఏడాది ఈ విధంగానే ఆత్మీయ కలియుక సమావేశాన్ని ఏర్పాటు చేసుకుందామని తీర్మానించుకున్నారు. ఈ బ్యాచ్ విద్యార్థులు అందరూ చందా రూపంలో కొంత మొత్తం డబ్బుని పోగు చేసి, దానివల్ల వచ్చిన వడ్డీని ప్రతి ఏడాది ఇదే స్కూల్లో ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలలో ఉత్తీర్ణత అయిన పదవ తరగతి విద్యార్థులకు, వారి పై చదువులు నిమిత్తం కొంత మొత్తాన్ని ఇవ్వాలని నిర్ణయించుకున్నారు. అనంతరం ఈ 25 ఏళ్లలో వాళ్ళు చేసిన పలు సేవా కార్యక్రమాలను తమ ఉపాధ్యాయులకు తెలియపరిచారు. అనంతరం ఉపాధ్యాయులను శాలువుల తో సన్మానించి,జ్ఞాపికులు అందజేశారు. సాయంత్రం వరకు అందరూ ఎంతో ఆనందంగా గడిపి, ఒకరికొకరు వీడ్కోలు తెలియజేసుకున్నారు.

## మునగపాక వెలుగు ఆఫీసులో స్పెల్ ఉల్లాస్ శిక్షణ కార్యక్రమం



మునగపాక ఫిబ్రవరి 3 మేజర్ న్యూస్

మండల కేంద్రమైన మునగపాక వెలుగు కార్యాలయంలో శిక్షణా కార్యక్రమం సోమవారం నిర్వహించడం జరిగినది. ఉల్లాస్ సంస?స్తా ట్రైనింగ్. మెటీరియల్. ఉల్లాస బుక్స్ పంపిణీ చేశారు, ప్రతిరోజుకి రెండు గంటలు చదవు గ్రామాలు.లో అభ్యసుకులు కి వాలెంటర్ టీచర్లు చదువు చెప్పాలి ఉల్లాస్ గ్రూపులో ప్రతిరోజు పోటో లు పంపించాలి. లెషన్ ప్లాన్. వీడియో చూపించి. ఏవిదంగా సబ్యలకు చదువు నేర్పించాలి. డిజిటల్ విద్య, ఫైనాన్స్ విద్య, న్యాయం సేవలుగూర్చి తెలియ జేయుట జరిగింది ఈకార్యక్రమం లో శ్రీ ఉష రాణి, వెలుగు ఎ పి యం బాల రాజు , సీసీ లు. వేణు. రామకృష్ణ. శ్రీను. నిర్మలా. అనురాధ..వెంకట లక్ష్మి, నాగమణి .వాలెంటరీ టీచర్ లు పాల్గొన్నారు

# ఫిబ్రవరి 5 న ఫీజు పోరు

## -వైకాపా అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు



విజయనగరం బ్యూరో , ఫిబ్రవరి3 ( మేజర్ న్యూస్ ) :

విద్యార్థులకు రావాల్సిన ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని కోరుతూ ఫిబ్రవరి 5 తేదిన ఫీజు పోరు పేరుతో జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించడం జరుగుతుందని వైకాపా అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు తెలిపారు. సోమవారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ముందుగా ఫీజు పోరు గోడ పత్రికను ఆవిష్కరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ త్రైమాసికాలుగా బకాయి పెట్టిన ఫీజు రీయింబర్స్ మెంట్, వసతి దీవెన కింద ఇవ్వాల్సిన రూ.3,900 కోట్లు తక్షణమే విడుదల చేయాలన్నారు.ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకపోవడం వలన విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు.ఫీజు రీయింబర్స్ మెంట్ నిధులు విడుదల చేయకపోవడంతో యాజమాన్యాలు విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నాయన్నారు. కాలేజీల నుంచి పంపించి వేస్తున్నాయన్నారు. తక్షణమే ఈ పరిస్థితిని నివారించాలన్నారు.పెండింగ్ బకాయిలు చెల్లించక పోవడంతో విద్యార్థులు చదువు మధ్యలోనే ఆపేసి పనులకు వెళ్లే దుస్థితి వచ్చిందన్నారు. ప్రభుత్వం తక్షణమే తనవైఖరి మార్చుకొని విద్యార్థులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ కార్యక్రమాలు కూడా అమలు చేయడం లేదన్నారు. ఎన్నికల ముందు సంపద సృష్టించి.ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తామని చెప్పి మోసం చేస్తున్నారన్నారు. ఫీజు బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ 5 తేదిన జరిగే కలెక్టరేట్ ధర్నాకు అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. జిల్లా మంత్రి పత్రికలతో మాట్లాడే ముందు గతంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలూ తెలుసుకొని మాట్లాడాలన్నారు.భోగాపురం విమానాశ్రయం నిర్మాణంలో వైకాపాది ప్రధాన పాత్ర అన్నారు. మంత్రిగా శ్రీనివాస్ రావు జిల్లాకు రూపాయి నిధులు తెచ్చారా అని ప్రశ్నించారు.జిల్లాలో సమస్యలు పరిష్కారం చేసి సమర్థతను నిరూపించుకోవాలని మంత్రిని కోరారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ని శంకుస్థాపన చేసింది వైకాపా ప్రభుత్వం అన్నారు. పోలవరం ఎత్తు తగ్గించకుండా అన్ని పనులు వైసిపి చేసిందన్నారు.నేడు కూటమి ప్రభుత్వం పాలనలో పోలవరం ఎత్తు తగ్గించి ఉత్తరాంధ్రకు పోలవరం నీరు రాకుండా చేస్తున్నారన్నారు. కేంద్ర బడ్జెట్ లో గురజాడ నామజపం చేస్తూ ఈ ప్రాంతానికి తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. దీనిపై త్వరలో కార్యాచరణ చేసి పోరాడుతామన్నారు. ఉత్తరాంధ్ర కళలను కూటమి నెరవేర్చడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన తీరు బాధాకరమన్నారు. డిల్లీలో రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టుపెట్టి ,వ్యక్తిగత ప్రయోజనాలు కోసం తకట్టుపెడుతున్నరన్నారు. గిరిజన యూనివర్సిటీ కి డబ్బులు కేటాయించే పరిస్తితి లేదన్నారు. ప్రజలను మోసం చేసే ప్రయత్నాలు కూటమి ప్రభుత్వం చేస్తుందన్నారు. పెన్షన్లు విషయంలో పెన్షన్ దారులు భయాందోళన లో ఉన్నారన్నారు.పెన్షన్లు తొలగించే కార్యక్రమం సరికాదన్నారు. 22 మంది ఎంపిలు ఉన్న సమయంలో కూడా విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ చేయడానికి వీలు లేదని అసెంబ్లీ లో తీర్మానం చేయడం జరిగిందన్నారు.సెయిల్ లో విలీనం చేయాలని మేము డిమాండ్ చేయడం జరిగిందన్నారు.ఫిబ్రవరి 5 న జరిగే ఫీజు పోరు లో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.విలేకర్ల సమావేశంలో పార్టీ నాయకులు మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు, అశపు వేణు,సూర్యనారాయణ రాజు, జై హింద్, బంగారునాయుడు, సత్యలత,భానుమూర్తి , పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రగతి ప్రణాళికలు సిద్ధం చేయండి

## -15 శాతం వృద్దిరేటును సాధించాలి

## -పత్రికల్లో వార్తలపై స్పందించాలి

## -జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్



విజయనగరం బ్యూరో , ఫిబ్రవరి 03 ( మేజర్ న్యూస్ ) :

ప్రభుత్వ ప్రాధాన్యతా కార్యక్రమాల అమలు పై మూడు రోజుల్లో ప్రగతి నివేదికలను తయారు చేయాలని వివిధ శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. వివిధ ప్రభుత్వ శాఖల ప్రగతిపై కలెక్టరేట్లో సోమవారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాలకు అనుగుణంగా 15 శాతం అభివృద్ధి రేటు ఉండేలా ప్రణాళికలను రూపొందించి అమలు చేయాలని ఆదేశించారు. వివిధ కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుకు ఏడాది ప్రణాళికలను, లక్ష్యాలను తయారు చేయడంపై అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. వివిధ ప్రభుత్వ పథకాలపై సమీక్షిస్తూ, పదిరోజుల్లో అన్ని ప్రభుత్వ శాఖల్లో ప్రగతి కనిపించాలని, మూడు నెలల ప్రణాళికలను సిద్ధం చేయాలని ఆదేశించారు. వ్యవసాయ, ఉద్యాన, సూక్ష్మ సేద్య పథకాలపై సమీక్షిస్తూ, క్షేత్రస్థాయిలో రైతులను చైతన్య పరచాలని సూచించారు.ముఖ్యంగా బిందుతుంపర్ల సేద్యం, ఉద్యాన సాగు పెంపు, ఆయిల్పాం, నాణ్యమైన మొక్కల ఉత్పత్తి, డ్రోన్ టెక్నాలజీ వినియోగంపై దృష్టి పెట్టాలని సూచించారు. వీటిని నిరంతరం పర్యవేక్షించాలని జెసి సేతుమాధవన్కు సూచించారు. షెడ్యూల్ ప్రకారం జరపవలసిన శాఖాపరమైన సమావేశాలను నిర్ణీత వ్యవధిలోనే నిర్వహించాలని, లేదంటే దానికి ఆయా శాఖాధిపతులే బాధ్యత వహించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.పత్రికల్లో వచ్చిన వార్తలపై సమీక్ష వివిధ పత్రికల్లో వచ్చిన సానుకూల, వ్యతిరేక వార్తలపై ఈ సమావేశంలో కలెక్టర్ చర్చించారు. ఈ రోజు పలు పత్రికల్లో వచ్చిన వార్తలను చదివి వినిపించారు. ఇకనుంచీ పత్రికల్లో వస్తున్న వార్తలను ఏరోజుకారోజు పరిశీలించి, ఆ సమస్య పరిష్కారం అయ్యేలా వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే తప్పుడు సమాచారంతో వార్తలు రాస్తే నేరుగా గానీ, సమాచార శాఖ ద్వారా గానీ వివరణ ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జెసి ఎస్.సేతు మాధవన్, సిపిఓ పి.బాలాజీ, డిఆర్డిఏ పిడి ఎ.కల్యాణచక్రవర్తి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## హెల్మెట్ లేని ప్రయాణం ప్రమాదం ఎస్సై సంతోషి

పార్వతీపురం రూరల్ ఫిబ్రవరి 3 (మేజర్ న్యూస్):

హెల్మెట్ లేని ప్రయాణం ఎంత ప్రమాదకరమో చట్టరీత్యా అంత నేరమని ప్రధానంగా వాహనాలకు అపరాధ రుసుములు ఉంటే తక్షణమే చెల్లించాలని రూరల్ ఎస్సై బి సంతోషి అన్నారు. దీనిపై సోమవారం సాయంత్రం వెంకంపేట కూడలి వై జంక్షన్ వద్ద వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వాహనదారులతో మాట్లాడుతూ ప్రయాణ వేళలో తప్పనిసరిగా వాహన చోదకుడు పత్రాలతో పాటు విధిగా హెల్మెట్ ను ధరించాలని ఇది ప్రయాణ సమయంలో ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. అలాగే పరిమితికి మించి వాహనాల్లో కుటుంబ సభ్యులను తరలించడం కూడా మంచిది కాదని సూచించారు. రహదారి ప్రమాదాలు జరుగుతున్న వేళ వ్యక్తిగత భద్రత కూడా పాటించాలని అన్నారు.

## హెల్త్ వెల్నెస్ కేంద్రాల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలని..

### -జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు.



సీతానగరం,ఫిబ్రవరి3 మేజర్ న్యూస్:

హెల్త్‌వెల్నెస్ కేంద్రాల్లో గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలని వైద్యారోగ్యశాఖ జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు సూచించారు. నిడగల్లు, కె.డి.వలస గ్రామాల్లో వెల్నెస్ కేంద్రాలను సోమవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులు తనిఖీ చేసి ఆరోగ్య తనిఖీలు,వైద్య పరీక్షల వివరాలు,ఆరోగ్య సర్వేల నిర్వహణ తీరు పరిశీలించారు. ప్రతీ రోజూ ఆరోగ్య కేంద్రాల్లో విధిగా ఒపి నిర్వహించాలని, ప్రజల ఆరోగ్య సమస్యలు స్పష్టంగా తెలుసుకొని తగు వైద్యం అందించాలని సూచించారు. మందుల లభ్యత పరిశీలించి సకాలంలో సద్వినియోగం చేయాలన్నారు. కేంద్రంలో సిబ్బంది అందుబాటులో ఉండాలని,ఆరోగ్య కార్యక్రమాల రీత్యా కేంద్రం నుండి వెళ్ళేటప్పుడు మూమెంట్ రిజిస్టర్ లో నమోదు చేయాలన్నారు.వైద్య పరికరాల పనితీరును పరిశీలించి అక్కడ అందుబాటులో ఉన్న వైద్య సేవలు ప్రజలకు వినియోగించాలన్నారు.తగు నిర్దేశం చేస్తూ వైద్య అవసరాల నిమిత్తం ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్ళే ప్రయాస లేకుండా చూడాలన్నారు.దీర్ఘకాలిక రోగుల పర్యవేక్షణ ఉండాలన్నారు.రక్త హీనత నివారణపై సమిష్టి కృషి చేయాలన్నారు.హెల్త్ పోస్టర్స్,కర పత్రాల ద్వారా ప్రజల్లో అవగాహన పెంపొందించి వ్యాధులు ప్రబలకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది ధరణి,సంధ్య,జయలక్ష్మి, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్ అన్ని వర్గాల వారికీ బాగుంది.



పాయకరావుపేట ఫిబ్రవరి 3 మేజర్ న్యూస్.

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్ని వర్గాల వారికి బాగుందని,వికసిత్ భారత్ లక్ష్యంగా బడ్జెట్ కేటాయింపులు చేశారని పాయకరావుపేట బిజెపి నియోజకవర్గ కన్వీనర్ శ్రీ రంగం రమేష్ పత్రికా ముఖంగా తెలిపారు.పేదరికం లేని సమాజం,రైతులకు పూర్తి సహకారం,తక్కువ ఖర్చుతో విద్యా వైద్యం, నైపుణ్య శిక్షణకు బడ్జెట్లో పెద్దపీట వేశారని తెలిపారు మధ్యతరగతి వర్గాలకు టాక్సేషన్ చాల ఉపశమనం ఇచ్చిందని,వార్షిక ఆదయ పన్ను పరిమితి 12 లక్షలకు పెంచడం హర్షణీయమని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మంచాల గాంధీ,కువ్వల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అదృశ్యమైన బాలుడ్ని మూడు రోజుల్లో అగర్తలాలో కనుగొన్న పోలీసులు



విజయనగరం క్రైమ్ , ఫిబ్రవరి3 ( మేజర్ న్యూస్ ) :

విజయనగరం మండలం కోరుకొండ సైనికల్ స్కూలులో 8వ తరగతి చదువుతున్న ఉత్కర్ష్ బనాకా (13సం.లు)అనే విద్యార్థి తప్పిపోగా, విజయనగరం రూరల్ పోలీసులు అతడిని అగర్తలాలో కనుగొని, వారి తల్లిదండ్రులకుజిల్లా పోలీసు కార్యాలయంలో అప్పగించినట్లుగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ సోమవారం తెలిపారు.కోరుకొండ సైనిక్ స్కూలులో ప్రస్తుతం 8వ తరగతి చదువుతున్న విద్యార్థి ఉత్కర్ష్ బనాక (13సం.లు)కనిపించుట లేదని సైనిక్ స్కూలు స్టాఫ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు విజయనగరం రూరల్ పోలీసులు బాయ్ మిస్సింగు కేసునమోదు చేసి, దర్యాప్తు చేపట్టారన్నారు. మోహన్ బనాక, స్మిత దంపతుల కుమారుడు ఉత్కర్ష్ (13 సం.లు) ప్రస్తుతంకోరుకొండ సైనిక్ స్కూలులో 8వ తరగతి చదువుతూ, సంక్రాంతి సెలవులకు వారింటికి హైదరాబాద్ వెళ్ళారు. సెలవులువినియోగించుకున్న తరువాత కోరుకొండ సైనికు స్కూలుకు వచ్చేందుకుగాను ఉత్కర్ష్ బనాక జనవరి 18న హైదరాబాద్‌నుండి విజయనగరం వచ్చేందుకు నాగావళి ట్రైను ఎక్కారన్నారు. జనవరి 19న సైనిక్ స్కూలుకు సదరు విద్యార్థి చేరుకోవాల్సి ఉండగా, కుమారుడి నుండి ఎటువంటి సమాచారం లేకపోవడంతో తండ్రి మోహన్ బనాకా సైనికు స్కూలుఫోను చేయగా, ఇంకనూ ఉత్కర్ష్ బనాక సైనికు స్కూలుకు చేరలేదని తెలపగా, విద్యార్థి తండ్రి సూచనలతో విజయనగరం రూరల్ పోలీసు స్టేషనులో ఫిర్యాదు చేయగా, పోలీసులు బాయ్ మిస్సింగు కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించారని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. ఈ కేసు విషయంలో జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ప్రత్యేక శ్రద్ధ కనబర్చి, ఆర్.పి.ఎఫ్, జి.ఆర్.పి. , స్థానిక పోలీసులను అప్రమత్తం చేసి అన్ని విభాగాలకు అబ్బాయి వివరాలు పంపి, కేసును ఎప్పటికప్పుడు స్వయంగాపర్యవేక్షించారన్నారు. పోలీసు అధికారులు, సిబ్బంది పలు ప్రాంతాల్లో విచారణ చేసి, కనిపించకుండా పోయిన ఉత్కర్ష్‌బనాక (13సం.లు)ను చివరకు అగర్తలాలో ఉన్నట్లుగా గుర్తించామన్నారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ కనిపించకుండాపోయిన అబ్బాయి వివరాలను అగర్తలా రైల్వే పోలీసులకు పంపి, వారితో మాట్లాడి, వారి సహకారంతో విజయనగరం తీసుకొని వచ్చామన్నారు.తప్పిపోయిన బాలుడ్ని వారిసంరక్షణలో తీసుకున్నారన్నారు. అనంతరం విజయనగరం రూరల్ ఎస్ఐ వి.అశోక్ కుమార్ సిబ్బంది అగర్తలా వెళ్ళి, అబ్బాయిని విజయనగరం తీసుకొని వచ్చామన్నారు. ఉత్కర్ష్ బనాకను వారి తల్లిదండ్రులు మోహన్ బనాక, స్మితలకు జిల్లా పోలీసు కార్యాలయంలోఅప్పగించడంతో, కథ సుఖాంతం అయ్యిందని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ అన్నారు.ఈ కేసులో క్రియాశీలకంగా పని చేసిన విజయనగరం రూరల్ ఎస్ఐ వి.అశోక్ కుమార్ ,ఇతర పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ అభినందించారు

## .శ్రీ సత్య సాయి విద్యా విహార్ లో సామూహిక అక్షరాభ్యాసం.




పలాస,ఫిబ్రవరి 03,మేజర్ న్యూస్.

పలాస మండలం రామకృష్ణాపురం శ్రీ సత్య సాయి విద్యా విహార్ లో సోమవారం సామూహిక అక్షరాభ్యాసం జరిగింది.వసంత పంచమి పర్వదినం సందర్భంగా సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో శ్రీ సత్య సాయి విద్యా విహార్ ట్రస్ట్ చైర్మన్ మల్లా రామేశ్వరరావు, ఉపాధ్యక్షులు శ్రీనివాస్,కార్యదర్శి శరత్, ప్రిన్సిపాల్ ప్రీతిచౌదరి,చిన్నారులు మరియు చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని రిషికేష్ పురోహితులు పిల్లలుచే అక్షరాభ్యాసము నిర్వహించారు.

## మెంటాడ గిరిజన గ్రామాల్లో మంచినీటి సమస్య పరిష్కారం చేయాలి : ఐద్వా, ఆదివాసీ గిరిజన సంఘాలు




విజయనగరం టౌన్, ఫిబ్రవరి3 ( మేజర్ న్యూస్ ) :

మెంటాడ మండలంలోని గిరిజన గ్రామాలలో మంచినీటి సౌకర్యం కల్పించాలని ఐద్వా జిల్లా కార్యదర్శి పి రమణమ్మ, ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి టి.సోములు డిమాండ్ చేశారు. సోమవారం రెండు సంఘాల ఆధ్వర్యంలో ఖాళీ బిందెలతో జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి నేతలు మాట్లాడుతూ %% మెంటాడ మండలంలోని ఆంధ్ర, లోతు గెడ్డ గ్రామాల్లో గిరిజనులు నివాసం ఉన్న చోట మంచినీటి కొళాయిలు లేని కారణంగా వేసవికాలం వచ్చిందంటే నీటికోసం చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. అలాగే కూనేరు పంచాయితీలోని ఎగువగుడ్డివలస, దిగువగుడ్డివలస గ్రామాల్లోను, కొండలింగాల వలస పంచాయితీలో శీరవలస, సరవిల్లి గ్రామాల్లోను, ఆగూరు పంచాయితిలో సంఘంగుడ్డివలస, క్రిందగూడెం గ్రామాల్లోను ఆంధ్ర పంచాయితీ వేపగుంట వలస, కుంబివలస, కొండ జీరికి వలస గ్రామాల్లోను మంచినీటి సమస్య తీవ్రంగా ఉందన్నారు. గిరిజనులు ఎక్కడో కొండ పైన ఊటనీరు, గెడ్డనీరు తాగుతున్నారు. దీని కారణంగా అనారోగ్యాలకు లోనవుతున్నారన్నారు. వేసవి వచ్చిందంటే ఊటనీరు, గెడ్డనీరు కూడా దొరకని పరిస్థితి, కాబట్టి ఈ గిరిజన గ్రామాల్లో మంచినీటి ట్యాంకులు, కొళాయిలు నిర్మించి మంచినీటి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నామన్నారు. అదే విధంగా గిరిజన గ్రామాలు కు రోడ్లు వేసి రోడ్డు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నా లో వి.రాములు, హరికృష్ణ, వి.లక్ష్మి,రామారావు, బలరాం, గిరిజనులు పాల్గొన్నారు.

## మా పొట్ట కొట్టొద్దు : ఆటో కార్మికుల ధర్నా




విజయనగరం టౌన్, ఫిబ్రవరి 3 , మేజర్ న్యూస్ :

' మా పొట్ట కొట్టొద్దు ' అంటూ .. విజయనగరంలోని ఆటో కార్మికులంతా సోమవారం ధర్నా నిర్వహించారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు లక్షలాదిమంది ఆటో డ్రైవర్లు పొట్టలు కొడుతున్న రాఫిడ్ బైక్స్, ఓలా, ఓభర్ వంటి కంపెనీలతో జిల్లాలో రైల్వే స్టేషన్ లు, బస్ స్టాండు కు వద్ద లైసెన్స్ లు ఇవ్వడాన్ని విరమించుకోవాలని శ్రీ విజయదుర్గ ఆటో యూనియన్ (ఎ. ఐ ఎఫ్ టి యు ) నాయకులు బెహరా శంకరరావు,రెడ్డి నారాయణరావు, అప్పలరాజు లు డిమాండ్ చేశారు.సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి వారు మాట్లాడుతూ %% రాష్ట్రంలో ఏర్పాటు చేయనున్న ఎ.టి.యస్ల ద్వారా ఫిట్నెస్ సర్టిఫికేటు జారీ చేసే విధానాన్ని రద్దు చేయాలని కోరుతున్నామన్నారు. విజయనగరం జిల్లాలో ఉన్న పరిశ్రమలు మూతబడ్డాయని, కొత్త పరిశ్రమలు లేవు అని చెప్పారు. రాష్ట్రంలో విజయనగరం జిల్లా వెనుకబడిన జిల్లాగా గుర్తింపు ఉన్న విషయం అందరికి తెలిసినదేనన్నారు. లక్షలాది మందికి ఉపాధి అవకాశాలు లేక స్వయం ఉపాధిగా ఆటో రంగాన్ని ఎంచుకొని, ఫైనాన్సులు లేక ప్రైవేటు వ్యక్తులు వద్ద నుండి అప్పులు చేసి ఆటోలని నడుపుకుంటున్నామన్నారు. ఒక ప్రక్క పెట్రోల్, డీజల్, స్పేర్ పార్టులు ధరలు పెరిగిపోతుంటే మరో ప్రక్క ఇ.చలానాలు పేరుతో ఆర్.టి.ఓ., పోలీ, వేల రూపాయిలు ఫైన్లు విధిస్తున్నారని అన్నారు. ఆటో నడుపుకుంటూ పిల్లలను చదివించలేక చేసిన అప్పులకు వడ్డీలు కట్టలేక వైద్య ఖర్చులు కోసం అనేక ఆర్థిక ఇబ్బందులకు గురికాబడుతున్న సమయంలో మూలిగే నక్కమీద తాటి పండు పడ్డచందంగా రాపిడో, బైక్సు, ఓలా, ఓబర్ లాంటి బహుళజాతి కంపెనీల పేరుతో ప్రవేశపెట్టడాన్ని రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించి నిలుపుదల చేయాలని కోరుతున్నామన్నారు. ఈ ధర్నా లో ఆటో కార్మికులు పాల్గొన్నారు.

## డా లయన్ 'తెప్పల'కు శత మాస సాహితీ సమ్మేళన పురస్కారం.



పలాస,ఫిబ్రవరి 03,మేజర్ న్యూస్.

స్థానిక జన జాగృతి సాంస్కృతిక సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు లయన్ డాక్టర్ తెప్పల కృష్ణమూర్తికి శతమాస సాహితీ సమ్మేళన పురస్కారం లభించింది.సోమవారం శ్రీకాకుళం శాంతినికేతన్ కళాశాలలో తెలుగు రచయితల వేదిక నెలవారీ కవి సమ్మేళనం లో పలాస కు చెందిన రచయిత,జనజాగృతి వ్యవస్థాపక అధ్యక్షులు లయన్ డా.తెప్పల కృష్ణ మూర్తి పాల్గొని'సర్వకర్మ సాక్షి సూర్య భగవానుడు'అను కవితా గానం చేసి ప్రశంసలు పొందారు.శతమాస సాహితీ సమ్మేళనం-హంస వాహిని పుస్తకావిష్కరణ సందర్భాన్ని పురస్కరించుకుని దుశ్శాలువ్వాపిక,గ్రంధములతో తె.ర.వే అధ్యక్షులు యు.నాగేశ్వర రావు,కార్యవర్గ సభ్యులు కృష్ణ మూర్తి ని ఘనంగా సత్కరించారు.

## జిల్లా కి వంద పడకల క్యాన్సర్ ఆసుపత్రి కావాలి :భీశెట్టి బాబ్జి



విజయనగరం టౌన్ , ఫిబ్రవరి3 ( మేజర్ న్యూస్ ):

విజయనగరం, శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం జిల్లాల్లో పెరిగిపోతున్న క్యాన్సర్ రోగులకు ఆధునిక చికిత్స అందించే వంద పడకల క్యాన్సర్ ఆసుపత్రిని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మంజూరు చేయాలని జిల్లా పౌర వేదిక అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి రాష్ట్ర ప్రభుత్వాని డిమాండ్ చేశారు. సోమవారం పౌర వేదిక బృందం తో కలిసి పెద్ద చెరువు గట్టున ఉన్న మహాత్మా గాంధీ విగ్రహం కి నివాళులు అర్పించి ప్లకార్డులు చూపిస్తూ ఒక గంట సేపు మౌన దీక్ష నిర్వహించారు. అనంతరం భీశెట్టి మాట్లాడుతూ విజయనగరం, శ్రీకాకుళం, పార్వతీపురం జిల్లాల్లో క్యాన్సర్ బాధితులకు సరైన వైద్యం అందక రాకాసి కణాలతో తెగించి పోరాటం చేస్తూనే ప్రాణాలు కోల్పోతున్నారని,క్యాన్సర్ బాధితుల కుటుంబాల పరిస్థితి చూసి మనసు కుదేలయిపోతుందని ముఖ్యంగా యువతకు గొంతు క్యాన్సర్, మహిళలకు గర్భాశయ క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్ లు తీవ్రంగా ఉన్నాయని,రాష్ట్ర ప్రభుత్వం సర్వే ప్రకారం ప్రతి వంద ఇళ్లలో ఒక క్యాన్సర్ బాధితుడు ఉన్నాడని,క్యాన్సర్ మహమ్మరి గా మారిపోయి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతోందని క్యాన్సర్ లక్షణాలు బయట పడేటప్పటికే మొదటి దశ,రెండో దశ, మూడో దశ దాటిపోయి మృత్యువాత పడుతున్నారని మంత్రి నారా లోకేష్ యువ గళం పాదయాత్రలో జిల్లా కి ప్రభుత్వ క్యాన్సర్ ఆసుపత్రి మంజూరు చేస్తామని హామీ ఇచ్చారని దాని అమలు చెయ్యాలని భీశెట్టి కోరారు.ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హ్యాండ్స్ ఇజ్రాస్ అసోసియేషన్ ప్రతినిధులు మీనా, స్రవంతి, దవడ కొండబాబు, శ్రీను,జె.ఈశ్వర ప్రసాద్,టి. రామ్మోహన్ రావు, టి.రాజారావు,శ్రీను,రమణ,తిరుపతి రావు,చిరంజీవి, నాగభూషణం, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ జ్ఞాన జ్యోతిలో సామూహిక అక్షరాభ్యాసాలు..



నరసన్నపేట ఫిబ్రవరి 3 మేజర్ న్యూస్ :

వసంత పంచమి సందర్భంగా శ్రీ జ్ఞాన జ్యోతి పాఠశాల ఆవరణలో సామూహిక అక్షరాభ్యాసాలు ఘనంగా నిర్వహించారు. ఈ సామూహిక అక్షరాభ్యాసాలకు 126 మంది విద్యార్థినీ విద్యార్థులకు సరస్వతీ పూజ అక్షరభ్యాస కార్యక్రమాలను పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో నిర్వహించారు. విద్యార్థుల అక్షరాభ్యాస కార్యక్రమాన్ని వేద పండితులు సుబ్రహ్మణ్యస్వామి పంతులు నిర్వహించారు ఈ కార్యక్రమానికి శ్రీ జ్ఞాన జ్యోతి స్కూల్ మేనేజ్మెంట్ బోర రామారావు, వెలమల భాస్కరరావు, తర్ర సత్యనారాయణ, పాగోటి లక్ష్మీ మరియు ఉపాధ్యాయ బృందం విద్యార్థుల తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నాటకరంగాన్ని బ్రతికించండి

### - సీనియర్ నటి కేశిరెడ్డి.రాజ్యలక్ష్మి - శ్రీకాకుళంలో ఉభయ రాష్ట్రాలకు నాటక పోటీలు



శ్రీకాకుళం ఫిబ్రవరి 3 మేజర్ న్యూస్

నాటకరంగానికి ప్రాణంపోసి బ్రతికించాలని, శ్రీ ముత్యాలమ్మ కళానికేతన్ వ్యవస్థాపకులు కేశిరెడ్డి రాజేశ్వరి సోమవారం అన్నారు. పిఎన్ కోలనీలో జరిగిన కార్యక్రమంలో శ్రీ ముత్యాలమ్మ కళానికేతన్ వ్యవస్థాపకురాలు కేశిరెడ్డి రాజేశ్వరి మాట్లాడుతూ నాటకరంగానికి పూర్వవైభవం తేవాలని, నాటక రంగంపై మక్కువతో చాలా మంది నటీ, నటులు ఇప్పటికీ వీటిమీద ఆధారపడుతున్నారని గుర్తుచేశారు. ఇందులో భాగంగా శ్రీ ముత్యాలమ్మ కళానికేతన్, పి.కె.ఎంటర్టైన్మెంట్ వారి సంయుక్త ఆధ్వర్యంలో ఉభయ రాష్ట్రాల ఆహ్వాన నాటిక పోటీలు నిర్వహిస్తున్నామని, స్థానిక బాపూజీ కళామందిర్ లో ఫిబ్రవరి 9,10,11 తేదీలలో సాయంత్రం 6 గంటల నుండి జరగుతాయని, కేశిరెడ్డి రాజేశ్వరితోపాటు, పి.కె.ఎంటర్టైన్మెంట్ నిర్వహకులు ప్రసాద్, కుమారి ప్రజలందరికీ ఆహ్వానం పలికారు. అందరూ ఈ 3రోజుల కార్యక్రమానికి విచ్చేసి నాటికలను వీక్షించి, మన సంస్కృతిని కాపాడుకోవాలని చెప్పారు. అలాజె మాకార్యక్రమ నిర్వాహణకు ప్రముఖులు అండగా నిలిచారని, ప్రతీ ఒక్కరికీ పేరు, పేరుపేరునా ధన్యవాదాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ ముత్యాలమ్మ కళానికేతన్ వ్యవస్థాపకులు కేశిరెడ్డి రాజేశ్వరి, శ్యామ్ కుమార్, పి. కె ఎంటర్టైన్మెంట్ నిర్వహకులు ప్రసాద్,కుమారి, సభ్యులు రొక్కం భాస్కర్, కీర్తి, అభిరామ్, గోవింద(ఆర్టిఎఫ్), పూర్విశ్రీ, విశ్వ చైతన్య నల్లి, రమణ, శ్రీనివాస్, రాజశేఖర్, లక్ష్మి నారాయణ, విశ్వంత్ తదితరులు పాల్గొన్నారు..

## మీడియా సమావేశంలో సీఎంతో కేంద్ర మంత్రి రామ్మోహన్.



శ్రీకాకుళం ఫిబ్రవరి 3 మేజర్ న్యూస్:

న్యూ ఢిల్లీలో మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తో పాటు పాల్గొన్న పౌర విమానయాన శాఖ మంత్రివర్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు సహచర మంత్రులు,పార్లమెంట్ సభ్యులు పాల్గొన్నారు.

# మాఘహేలా శ్రీ సూర్యవైభవములు

## -శ్రీ పంచమి సందర్భంగా సామూహిక అక్షరాభ్యాసాలు.







పార్వతీపురం, ఫిబ్రవరి 03, మేజర్ న్యూస్ :

మాఘహేలా శ్రీ సూర్యవైభవ వార్షికోత్సవాంతర్గతంగా మోదటి రోజు సౌరయాగశాలలో సుప్రభాతసేవ, ప్రాతఃకాలార్చన,విఘ్నేశ్వర పుణ్యాహవాచనం, పరిషత్, కృచ్ఛ్రత్రయం, పంచగవ్య ప్రాశన, రక్షాసూత్రధారణ, ఆచార్యాది ఋత్విక్ వరుణ, పాలికాస్థాపన, అఖండ దీపస్థాపన, అగ్నిప్రతిష్ఠాపన, కుండమంటప సంస్కారం, శాలావిహరణాదులు, యోగినీ, క్షేత్రపాలక, వాస్తు నవగ్రహ మంటపసహిత,సర్వతో భద్రమండల, సౌరయంత్రార్చనలు నిర్వహించామని యాగాధ్వర్యులు అశేషశేముషీనిధి బ్రహ్మశ్రీ వేమకోటి నరహరిశాస్త్రి తెలిపారు.రెండవ రోజు శ్రీపంచమి సందర్భంగా సామూహిక అక్షరాభ్యాసాల అనంతరం మహా సరస్వతి , లక్ష్మీగణపతి, మేధాదక్షిణామూర్తి మూలమంత్ర హవనములు , యాగాంతర్గత ప్రత్యేక మంత్రహోమముల జరిగాయని, శ్రీ శాస్త్రి తెలిపారు.మాఘహేలా శ్రీ సూర్యవైభవ వార్షికోత్సవాలు. మాఘహేలా శ్రీ సూర్యవైభవ వార్షికోత్సవాంతర్గత ఆదిత్య పంచాయతన త్రయాహ్నిక యాగంలో రెండవ రోజు స్కందషష్ఠి సందర్భంగా వల్లీదేవసేనా సమేత శ్రీ సుబ్రహ్మణ్య స్వామి మూర్తులకు, శ్వేతలింగమునకు, ఆదిత్య పంచాయతనమునకు, పీఠంలో వేంచేసియున్న శ్రీఉమామృత్యుంజయేశ్వర స్వామి ప్రీత్యర్థం మహాన్యాస పూర్వకంగా భక్తులచే సహస్ర కలశాభిషేకం జరిపించామని యాగాధ్వర్యులు అశేషశేముషీనిధి బ్రహ్మశ్రీ వేమకోటి నరహరిశాస్త్రి తెలిపారు. ద్వాదశ నదీజలాలు, అష్టమృత్తికలు, అష్టగంధములు,అష్టధాతువులు, పంచపల్లవములు, పంచత్వక్కులు,108 వనమూలికలు, మొదలైన విశేష ద్రవ్యములను వినియోగించి సహస్ర కలశాభిషేకం జరిపామని శ్రీ శాస్త్రి వివరించారు.ప్రదోషకాలంలో అష్ట దిగ్బలిహరణ, శ్రీసూర్య పీఠంలో వేంచేసియున్న సకల దేవతలకు సాయంకాల అర్చనులు, మూలమంత్ర హవనములు జరుగుతున్నాయని , ఈ కార్యక్రమానికి వెమకోటి వివేకానంద్, జా. సూ.శర్మ, దా.ఉమాశర్మ, హర్ష శర్మ, కేశవ శర్మ , అర్.కే. శర్మ వైదిక సహకారం అందించారని యాగాధ్వర్యులు అన్నారు.

# స్వచ్ఛంద సంస్థల సహకారంతో నూతన పాఠశాల భవనం ప్రారంభం



ఆనందపురం ఫిబ్రవరి3 మేజర్ న్యూస్

మండలంలోని గంభీరం లో స్వచ్ఛంద సంస్థల సహకారంతో పాఠశాల భవనం ప్రారంభించారు.విశాఖపట్నం రౌండ్ టేబుల్ స్వచ్ఛంద సంస్థ గంభీరం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల 4 గదుల పాఠశాల భవనం 50 లక్షల వ్యయంతో నిర్మించారు. కేశవ మజ్జి, అనికేతవర్మ, మురళి గన్నమని దాతలు, రౌండ్ టేబుల్ సభ్యులు మొత్తం 50 లక్షల వ్యయంతో ఈ భవనం నిర్మించారు. పాఠశాలకు కావలసిన మిగిలిన వసతులు కూడా సమకూరుస్తామని చెప్పారు. ముఖ్యఅతిథిగా వచ్చిన కేసి వెంకటేశ్వర్లు చక్కని భవనం సమకూర్చినందుకు పెద్ద సంఖ్యలో పిల్లల్ని చేర్చుకోవాలని, ఉపాధ్యాయులు కష్టపడి మరింత అభివృద్ధిలోకి పాఠశాలను తీసుకురావాలని కోరారు. ప్రధానోపాధ్యాయుడు యు వి వి ప్రసాద్ అన్ని సౌకర్యాలతో భవనం నిర్మించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారిని జానకి, విద్యాశాఖ అధికారులు వి. జోగీందర్ నాథ్, గంగరాజు, రౌండ్ టేబుల్ సభ్యులు అభిషేక్, చైతన్య, అమిత్ చౌదరి, మక్సూద్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలు చేపడున్న వారిపై చర్యలు ఉండవా

## -అధికారులకు గిరిజనాభ్యుదయ సంఘం సూటి ప్రశ్న.

గుమ్మలక్ష్మీపురం ఫిబ్రవరి 3, (మేజర్ న్యూస్).

గుమ్మలక్ష్మీపురం మండలం గుణుపూర్ జంక్షన్ వద్ద గిరిజనేతరులు అక్రమంగా భూ బదలాయింపు 1/70 చట్టానికి వ్యతిరేకంగా నిర్మాణాలు చేపడుతున్నా మండల అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం ఏమిటని ఆదివాసీ గిరిజన అభ్యుదయ సంఘం జిల్లా అధ్యక్షుడు ఆరిక చంద్రశేఖర్ అన్నారు. వాస్తవానికి ఆ స్థలం గ్రామకంఠం అయినప్పటికీ సంబంధించిన సర్పంచ్ కి కానీ, అధికారులకు అనుమతులు లేకుండా ఆ స్థలమును పూర్తిగా కబ్జా చేసి బైక్ మెకానిక్ షాప్ తో పాటు వాటి వెనుకాల కూడా కొత్తగా షాప్ లు నిర్మాణం చేపడుతున్నారన్నారు. దీనిపై తమ సంఘం ఆధ్వర్యంలో జిల్లా ఉన్నతాధికారులకు పిర్యాదు చేసి వాటిపై సమగ్ర దర్యాప్తు జరిపించి అక్రమ కట్టడాలను నిలుపుదల చేయాలని కోరనున్నామన్నారు.

# పలాస రైల్వే స్టేషన్ అభివృద్ధి కి సహకరించాలి.

## -రైల్వే జనరల్ మేనేజర్ ను కోరిన పలాస ఎమ్మెల్యే శిరీష.

పలాస,ఫిబ్రవరి 03,మేజర్ న్యూస్.



పలాస రైల్వే స్టేషన్ అభివృద్ధికి సహకరించాలని రైల్వే మేనేజర్ పరమేశ్వర్ పంక్వాల్ ను పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష కోరారు.పలాస రైల్వే స్టేషన్ ను సోమవారం రైల్వే జనరల్ మేనేజర్ పరమేశ్వర్ పంక్వాల్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పలాస రైల్వే స్టేషన్ పరిధిలో గల పలు సమస్యలపై రైల్వే జనరల్ మేనేజర్ పరమేశ్వర్ పంక్వాల్ ను కలిసి ఎమ్మెల్యే గౌతు శిరిష వినతి పత్రాన్ని అందజేసారు.ప్రధాన సమస్య అయిన రైల్వే ఫ్లైఓవర్ వంతెన నిర్మాణం పూర్తి చేయాలని,విభిన్న ప్రతిభా వంతులకు స్టేషన్ లో బ్యాటరీ వాహనాలు ఏర్పాటు చేయాలని,మందస,పూండి రైల్వే స్టేషన్ లో పలు రైళ్లు ను నిలపాలని,హౌరా చెన్నై,విశాఖ ఎక్స్ ప్రెస్,బరంపురం విశాఖపట్నం రైలు లను మందస,పూండి లో నిలపాలని,పూరి తిరుపతి రైలు పూండి లో నిలపాలని,ప్రయాణికులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరుతూ పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు.యుద్ధ ప్రాతిపదికను పనులు చేపట్టాలని ఎమ్మెల్యే గౌతు శిరిష కొరారు.ఈ కార్యక్రమంలో ఏపీ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ చైర్మన్ వజ్జ బాబురావు,తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శి పీరికట్ల విఠల్ రావు,పుచ్చ ఈశ్వరరావు,లొడగల కామేశ్వరరావు, సవర రాంబాబు,చంద్రశేఖర్ త్యాడి,సార నోములు రావు,జనసేన నేత కోన.కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి శ్రీ కన్యకా పరమేశ్వరి మహా కుంభాభిషేకం.

## ప్రతిష్ట శతజయంతి ముగింపు మహోత్సవానికి ఏర్పాట్లు పూర్తి.







అనకాపల్లి, ఫిబ్రవరి 3, మేజర్ న్యూస్:

పట్టణంలోని ప్రసిద్ధి చెందిన శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం ఆధ్వర్యంలో అమ్మవారి ప్రతిష్ఠా శతజయంతి ముగింపు ఉత్సవాల్లో మహా కుంభాభిషేక మహోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ప్రతిష్ఠ శత జయంతి ఉత్సవముల చైర్మన్ కోరుకొండ బుచ్చిరాజు తెలియజేశారు. ఈ నెల 4వ తారీఖు మంగళవారం ఆలయ మండపంలో విగ్నేశ్వర పూజ, సూర్య నమస్కారాలు, ఉత్సవ ప్రారంభం నీరాజుల మంత్రపుష్పం జరుగుతాయని, సాయంత్రం వెండి రథంపై నగర తిరువీధుల్లో మేళతాళాలతో కోలాటాలతో అమ్మవారు ఊరేగింపు శోభయాత్ర జరుగుతుందని ఆయన తెలియజేశారు. ఐదవ తేదీ బుధవారం శ్రీ విఘ్నేశ్వర పూజ దంపతులచే సంకల్పం, శ్రీ జనార్ధన్ స్వామి వారికి అష్టోత్తర సహస్ర నామార్చన, సామూహిక లక్ష తులసి అర్చన, 6వ తేది గురువారం నగరేశ్వర స్వామి వారికి మహన్యాస పూర్వక ఏకాదశి రుద్రాభిషేకము,108 మంది మహిళలకు సువాసినీల పూజ జరుగుతాయని, 7వ తేదీ శుక్రవారం అమ్మవారి సన్నిధిలో లక్ష కుంకుమ నామార్చన, చండీ హోమం, (1001) ఏ కోత్తర సహస్ర కలశ మండపారాధన జరుగుతయాన్నారు. 8వ తేది శనివారం దంపతులు విగ్నేశ్వరపూజ, పూర్ణహుతి, పరమహంస తమిళనాడు కుర్తాళం శంకరాచార్యులు, సిద్ధేశ్వర పీఠాధిపతులు, సిద్ధేశ్వరానంద భారతి మహాస్వామి, సిద్దేశ్వరపేట ఉత్తరాధికారి దత్తీశ్వరానంద భారతీ స్వామి వారిచే మహా కుంభాభిషేకము జరుగుతాయని, అమ్మవారికి అభిషేకం, ఏకోత్తీర సహస్ర 1001 కలశ స్నపనం జరుగుతాయని, సాయంత్రం నగరేశ్వర స్వామి, జనార్ధన్ స్వామివార్ల వార్షిక తిరు కల్యాణ మహోత్సవం, పుష్పయాగం, నీ రాజనం మంత్రపుష్పం పై కార్యక్రమాలు అన్ని రేజేటి శ్రీరామ చార్యులు సంపూర్ణ పర్యవేక్షణలో జరుగుతాయని తెలియజేశారు. ఆలయ ప్రధాన అర్చకులు కొడమంచిలి వీర వెంకట సత్యనారాయణ మూర్తి బేబీ, కొడమంచిలి కమలాకర శ్రీరామ్ ప్రసాద్ కమల ఆధ్వర్యంలో జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో కో చైర్మన్ డాక్టర్ గ్రంధి శేషు కుమార్, ఆలయ అధ్యక్షులు బిళ్ళపాటి కృష్ణ కుమార్, కార్యదర్శి కొరుపోలు జగదీశ్వరరావు, కోశాధికారి శ్రీధరాల సోమరాజు, ఉపాధ్యక్షులు వుప్పల రవి రామ్ జవహర్, సహాయ కార్యదర్శి గ్రంధి వి.వి.యుఎస్.మాణిక్యం, ఉత్సవ కమిటీ చైర్మన్ వుప్పల శ్రీనివాసరావు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# పోలమాంబ మారు జాతరకు మరిన్ని ఏర్పాట్లు

**ఎండల తీవ్రత తో భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు**
**తాగునీటికి ఇబ్బందులు లేకుండా చర్యలు**
**చదురు గుడి , వనం గుడిల వద్ద మరుగుదొడ్లు ఏర్పాటు**
**బెంగళూరు పుష్పాలతో చదురు గుడి , వనం గుడులు అలంకరణ**
**కలువలంటే పోలమాంబ కు ఎంతో ప్రీతి**



మక్కువ, ఫిబ్రవరి 3 , మేజర్ న్యూస్ :-

మంగళవారం జరగనున్న శ్రీ పోలమాంబ అమ్మవారి మారు జాతరకు దేవదాయ ధర్మదాయ శాఖ ఆధ్వర్యంలో మరిన్ని ఏర్పాట్లు చేపడుతున్నారు. తొలి జాతరకు అమ్మవారిని దర్శించుకునే భక్తుల సంఖ్య తగ్గడంతో మారు జాతరకు భక్తుల రద్దీ పెరగవచ్చున్న అంచనాలతో ఆలయ కార్య నిర్వహణ అధికారి వివి సూర్యనారాయణ ఆధ్వర్యంలో ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా శ్రీ పోలమాంబ అమ్మవారి చదురు గుడి , వనం గుడులు వద్ద అమ్మవారిని దర్శించుకునే భక్తులకు సౌకర్యంతంగా ఉండేందుకు క్యూలైన్లు ఏర్పాటు చేశారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని అమ్మవారిని దర్శించుకునే భక్తులకు తాగునీటి ఇబ్బంది కలగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టారు. తొలి జాతర మాదిరిగానే మారు జాతరకు వచ్చే భక్తులకు కూడా సౌకర్యాలు కల్పిస్తున్నారు. అమ్మవారిని దర్శించుకోవడానికి వచ్చిన భక్తులకు కావలసిన ప్రసాదాలు సోమవారం నాడే తయారు చేసి అందుబాటులో ఉంచారు. చదురు గుడిలో అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులు పవిత్ర గోముఖీ నదిలో స్నానాలు చేసేందుకు అనుగుణంగా పరిసరాలను శుభ్రం చేశారు. మహిళలు దుస్తులు మార్చుకునేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. బెంగళూరు నుండి తెప్పించిన రక రకాల పుష్ప జాతులతో అమ్మవారి ఆలయాలతో పాటు విగ్రహాలను అలంకరిస్తున్నారు.



**కలువలంటే అమ్మవారికి ఎంతో ప్రీతి...**

పువ్వులంటే మహిళలు ఎంతో మక్కువ. అలాగే శ్రీ పోలమాంబ వారు కూడా పువ్వులంటే చాలా ఇష్టపడతారు. అందులో కళువపూలంటే అమ్మవారికి ఎంతో ప్రీతి పదం. అందుకే ఆనవాయితీ ప్రకారం శ్రీ పోలమాంబ అమ్మవారికి జాతర ముందు వారం, రోజుకో పూలతో అలంకరిస్తారు. శ్రీ చిన్న పోలమాంబ అమ్మవారికి ఆనవాయితీ ప్రకారం గ్రామానికి చెందిన ఒక కులస్తులు కళువ పువ్వులు అలంకరణ నిమిత్తం తెచ్చి ఇవ్వడం ఆనవాయితీ. ఈ ఆనవాయితీ ప్రకారం శ్రీ పోలమాంబ అమ్మవారికి నీటిలో పెరిగే అతి సుందరంగా కనిపించే రంగురంగుల కళువ పూలు ప్రధాన జాతరకు ముందు ఇవ్వడం ఆ కుటుంబీకుల ఆనవాయితి. ఈ అనవాయితీ ప్రకారము ప్రతి ఏట జాతర సమయంలో అమ్మవారికి కళువలు సమర్పిస్తారు.అంతేకాదు జాతర సమయంలో బెంగళూరు నుంచి తెప్పించిన పూలతో అమ్మవారి అలంకరణతో పాటు , చదురు గుడి వద్ద గర్భగుడిని రకరకాల సుందరమైన, పరిమళభరితమైన పువ్వులతో అలంకరించి అమ్మవారిని ఆనందింప చేస్తారు.

# శ్రీ నేలమణి దేవి పాతపట్నం అమ్మ తల్లి ఆలయం ప్రతిష్టాత్మకం



సారవకోట, ఫిబ్రవరి 3, మేజర్ న్యూస్:

కిన్నెరవాడ గ్రామంలో నూతనంగా నిర్మించిన దేవి పాతపట్నం అమ్మ తల్లి ఆలయం ప్రతిష్టాత్మక ప్రారంభోత్సవం సోమవారం జరిగింది పురోహితులచే హోమం ప్రత్యేక పూజ కార్యక్ర మాలు చేపట్టగా భక్తులు అనేకమంది వచ్చి పూజల్లో పాల్గొన్నారు రాత్రి ఈ గ్రామంలో సాంస్కృతిక సాంఘిక నాటకారంగా కళా ప్రదర్శనలు నిర్వహించారు ఈ గ్రామంలో శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆలయ 55వ యాత్ర మహోత్సవాలు కొనసాగుతున్నాయి కార్యక్రమాలు స్థానిక సర్పంచ్ పంచ రడ్డి పద్మావతి సర్పంచ్ ప్రతినిధి పంచి రెడ్డి సూర్యనారాయణ ఆలయ కమిటీ సభ్యులు మాజీ సర్పంచులు గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు

# 'ఫీజు పోరు' మార్చి 12కు వాయిదా

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్

నరసన్నపేట ఫిబ్రవరి 3 మేజర్ న్యూస్ :



" విద్యార్థులకు వెంటనే ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వాలని కోరుతూ, ఈనెల 5న తలపెట్టిన 'ఫీజు పోరు' కార్యక్రమాన్ని మార్చి 12వ తేదీకి వాయిదా వేస్తున్నాం. " అన్నారు మాజీ డిప్యూటీ సీఎం, వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్. రాష్ట్రంలోని మెజారిటీ జిల్లాల్లో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నాం. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున, మా 'ఫీజు పోరు' కార్యక్రమానికి అనుమతి ఇవ్వాలని కోరినా, ఎన్నికల సంఘం నుంచి ఎలాంటి స్పందన రాలేదు. దీంతో ఆ ఎన్నికల ప్రక్రియ ముగిసిన తర్వాత, మార్చి 12వ తేదీన 'ఫీజు పోరు' నిర్వహించాలని నిర్ణయించాం. అని ఆయన చెప్పారు. జిల్లా పార్టీ శ్రేణులు ఈ విషయాన్ని గమనించాలని, మార్చి 12వ తేదీ పోరు బాటకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.

# విద్యార్థుల విద్యా సామర్థ్యాలను తనిఖీ చేసిన ఎంఈఓ



సారవకోట, జనవరి 3, మేజర్ న్యూస్:

అంగూరు మరియు వడ్డిన వలస పాఠశాలలను సందర్శించి ఎంఈఓ ఎంవి రమణ సోమవారం విద్యార్థుల యొక్క సామర్థ్యాలను తనిఖీ చేసి మెనూ ప్రకారం భోజనం పరిశీలించారు

# విద్యార్థులు నైపుణ్యాలు పెంపొందించుకోవాలి...

## :వ్యక్తిత్వ వికాస నిపుణులు డా" సతీష్ మాకెనా
## - పద్మావతి డిగ్రీ కళాశాలలో వైభవంగా ' ఉత్సవ్ '




నరసన్నపేట ఫిబ్రవరి 3 మేజర్ న్యూస్:

విద్యార్థులకు నైపుణ్యతతోనే ఉపాధి అవకాశాలు పొందవచ్చని వ్యక్తిత్వ వికాస నిపుణులు డా సతీష్ మాకేన అన్నారు. సోమవారం స్థానిక పద్మావతి డిగ్రీ కళాశాల ' ఉత్సవ్ ' పేరిట నిర్వహించిన వార్షికోత్సవం సందడిగా సాగింది. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నైపుణ్యాలు సాధించడంలో యువత వెనుకబడి ఉందని, డిగ్రీతో పాటు పరిశ్రమలకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని కోరారు. సాంకేతికంగా ప్రపంచం మారుతోందని ,రేపటి రోజుల్లో విప్లవాత్మకమైన మార్పులు రాబోతున్నాయన్నారు.దీర్ఘకాలిక ప్రయోజనాల కోసం యువత పాటుపడాలని కోరారు. కళాశాల డైరక్టర్ సిహెచ్ దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ విద్యా వ్యవస్థలో వస్తున్న మార్పులు గమనించి ఆధునిక ప్రపంచానికి అవసరమైన కోర్సులు పూర్తి చేయాలని కోరారు. ఏ డిగ్రీ చదువుతున్నప్పటికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా సైన్స్ వంటి కోర్సులు ఆన్లైన్ లో చదివి వాటిపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ ఇంచార్జీ శ్రీనివాస రావు , యూట్యూబ్ సింగర్ లావేటి మహేష్ ,అధ్యాపక, విద్యార్థుల బృందం పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు వేడుకుగా సాగాయి .

# రాష్ట్ర స్థాయి టైక్వాండో పోటిల్లో టెక్కలి క్రీడాకారుల హావా




టెక్కలి మేజర్ న్యూస్:03

జనవరి 31మరియు 1,2 తేదీల్లో మొదటి ఎన్టీఆర్ రాష్ట్ర స్థాయి టైక్వాండో పోటీలు కాకినాడ లో గల జేఎన్టీయూ యూనివర్సిటీ స్టేడియంలో జరిగాయి ఈ పోటీల్లో శ్రీకాకుళం జిల్లా తరుపున టెక్కలి క్రీడాకారులు కు 08 ??స్వర్ణ పతకాలు, ??06 వెండి పతకాలు, ??07 రజత పతకం సాధించగా ఉత్తమ ఫైటర్ గా తాస్వవి కృష్ణా సామీ మరియు మెండ తపస్వి లకు ట్రోఫీ మరియు స్పోర్ట్స్ కిట్ ఇచ్చి సత్కరించిగా శ్రీకాకుళం జిల్లా కు ఓవరాల్ ఛాంపియన్ షిప్ మూడో స్థానం లభించిగా ట్రోఫీతో పాటు 10,000/- రూపాయలు క్యాష్ ప్రైజ్ గెలిచినందుకు కోచ్ పాండవులు జగదీశ్ కు రిఫరీ గా చేసినందుకు జస్వంత్ కు టీం మేనేజర్ గా వ్యవహరించిన పడాల అక్షా మరియు ఆరంగి సాగర్ ల కు కోచ్ నర్సిపురం శేఖర్ అభినందనలు తెలిపారు.

## సమర్ధులకే ఉద్యోగాలు : సిఎస్ఐ చైర్మన్



టెక్కలి మేజర్ న్యూస్:03

ఏ కంపెనీ అయినా సమర్ధులకే ఉద్యోగాలు ఇస్తుందని కనుక ప్రతీ వ్యక్తి నైపుణ్యతలను పెంపొందించుకోవాల ని కంప్యూటర్ సొసైటీ ఆఫ్ ఇండియా (సిఎస్ఐ) హైదరాబాదు చైర్మన్ సుధాకర్ సిహెచ్ అన్నారు. టెక్కలి ఆదిత్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ ఇంజినీరింగ్ కళాశాల కంప్యూటర్ సైన్స్ విభాగం ఆద్వర్యంలో సోమవారం ప్రారంభమైన రాష్ట్ర స్థాయి టెక్నోవిజన్ సదస్సు ప్రారంభోత్సవంలో ఆయన ముఖ్య అతిదిగా పాల్గొని జ్యోతిప్రజ్వలన చేశారు. అనంతరం విద్యార్థులు, అధ్యాపకులనుద్దేశించి ఆయన మాట్లాడు తూ మానవ మేదస్సుకు సాంకేతికత తోడైతే అద్భుతాలు సృష్టించవచ్చున్నారు. గౌరవ అతిదిగా పాల్గొన్న సిఎస్ఐ కార్యదర్శి డాక్టర్ డి.వి. రమణ మాట్లాడుతూ సాంకేతికత వైపు ప్రపంచం పరుగులు తీస్తుందన్నారు. ప్రతీ ఒక్కరూ నాయకత్వ లక్షణాలను, ఎంటర్ పెన్యూర్ షిప్ మరియు నూతన ఆవిష్కరణలకు అవసరమైన లక్షణాలను అభివృద్ధి చేయాలని భారత ప్రధాని నరేంద్ర మోదీ ఆకాంక్షిస్తున్నారన్నారు. ఇటు వంటి సదస్సులు యువకుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయుటకు దోహదపడతాయన్నారు. ఇటు వంటి వేదికలను యువకులు సువర్ణ అవకాశంగా భావించి వినియోగించుకోవాలన్నారు. ప్రతీ కళాశాల కొన్ని గ్రామాలను దత్తత తీసుకొని వారి సమస్యలను పరిష్కరించుటకు కృషిచేయాలన్నారు. ఈ సందర్భంగా ఉత్తరాఖాండ్లోని ఒక గ్రామం మొత్తం ఇంటర్నెట్ హబ్ గా మార్చేందుకు విద్యార్థులు చేసిన కృషిని గుర్తుచేశారు. విద్యార్థులు గ్రంధాలయాన్ని, పైతాన్ వంటి సహాయం లేకుండా ప్రాజెక్టులను పూర్తి చేయాలని బిట్సపిలానీ సంస్థ అసైన్ మెంట్ ఇస్తుందని ఆ విదంగా విద్యార్థులు స్వతహాగా ఆలోచించాలని ఆయన సూచించారు. కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి.నాగేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థుల నైపుణ్యతలను పెంచుటకు అనేక క్లబ్లను ఏర్పాటు చేశామన్నారు. ఐతమ్ ఇనిస్టిట్యూట్ ఇన్నోవేషన్ సెల్కు ఇటీవల ఫోర్ స్టార్ ర్యాంక్ వచ్చిందని అన్నారు. పాఠ్యాంశాలతో పాటు ఇతర సాంకేతిక నైపుణ్యతలను అభివృద్ధి చేసుకోవాలన్నారు. అకడమిక్ డీన్గాక్టర్ బి.వి.రమణ, కన్వీనర్, సిఎస్ఈ హెచ్కడి డాక్టర్ వై. రమేష్, పలువురు డీన్లు, హెచడిలు పాల్గొన్నారు

## విలువలతో కూడిన విద్య విజ్ఞాన భారతి సొంతం: ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి.



నరసన్నపేట జనవరి 3 మేజర్ న్యూస్ :

నరసన్నపేట పట్టణం విజ్ఞాన భారతి పాఠశాల ఆవరణలో ఏర్పాటుచేసిన జ్ఞాన సరస్వతి దేవి విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విలువలతో కూడిన విద్యను, దేశభక్తిని పెంపొందించేందుకు విజ్ఞాన భారతి పాఠశాలలు కృషి చేస్తాయని, విద్యార్థుల మానసిక సామర్థ్యాలు పెంచుతూ దైవచింతన, సోదర భావన, దేశ సమగ్రత జాతీయత భావన విద్యార్థులకు అందించడంలో విజ్ఞాన భారతీయ సంస్థలు కృషి ప్రశంసనీయమైనదని అన్నారు. వసంత పంచమి సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నరసన్నపేట, పోలాకి మండలాల కూటమి నాయకులు బైరి భాస్కరరావు, శిమ్మ చంద్రశేఖర్, గొద్దు చిట్టిబాబు, సాసుపల్లి కృష్ణబాబు, ఎం.వి నాయుడు, వార్డు సభ్యురాలు సంతోషి కార్యకర్తలు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది చిన్నారులు, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంతో తక్కువ ఖర్చుతో అధిక పంట దిగుబడి

### ఎంపీడీవో ఎస్ రామకృష్ణ



బాడంగి, ఫిబ్రవరి 3,మేజర్ న్యూస్:

రైతులంతా ప్రకృతి వ్యవసాయం చేయడం వలన తక్కువ ఖర్చుతో ఆరోగ్యకరమైన అధిక పంట దిగుబడిని సాధించవచ్చునని ఆ ఉత్పత్తులను వినియోగించడం వలన సంపూర్ణ ఆరోగ్యం అని ఎంపీడీవో ఎస్ రామకృష్ణ అన్నారు సోమవారం ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఎల్ టు వై సత్యనారాయణ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల స్టాల్ ను ఏర్పాటు చేసి ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించే కాయగూరలు, ఆకుకూరలు ను మండల పరిషత్ కార్యాలయం ముందు ఉంచి విక్రయించారు ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఎలాంటి రసాయనిక ఎరువులను వినియోగించకుండా ప్రకృతి సిద్ధమైన కూరగాయలు , ఆకుకూరలు పండించే విధానం పై ప్రజలలో అవగాహన కల్పించాలని ఆయన ప్రకృతి సిబ్బందికి సూచించారు ఎక్కువ రసాయనిక ఎరువులు వాడటం వలన మృత్తికా తన సహజ గుణాన్ని కోల్పోయి నిస్సరం అవుతుంది అని మానవుని ఆరోగ్యం పై చెడు ప్రభావాన్ని చూపుతుందని కావున వీలైనంతవరకు ప్రజలు రైతులు ప్రకృతి వ్యవసాయ విధానాన్ని అవగాహన చేసుకొని అమలు చేయాలని ఆయన కోరారు మండల పరిషత్ ప్రాంగణంలో ఖాళీ స్థలం లో ప్రకృతి వ్యవసాయం ద్వారా కూరగాయల పంటలు వేసి ఈ విధాన్ని ప్రోత్సాహ హిస్తున్నమని ఈ సందర్భంగా ఆయనతెలిపారు ప్రతి రైతు కూడా ప్రధాన పంటలో ఆరు రకాలు ఆర్డీఎస్ విత్తనాలు విత్తుకోవాలి అని ఆయన తెలిపారు ఈ కార్యక్రమం లో ఆయన తో పాటు అడ్మిని ఆఫీసర్ శ్రీలక్ష్మి ఆర్డబ్ల్యూఎస్ ఏఈ చంద్రశేఖర రావు ప్రకృతి వ్యవసాయ సిబ్బందిఐ సి ఆర్ పి టి. రామలక్ష్మి, సుభద్ర, హైమా, లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## విక్టరీ స్కూల్ లో వసంత పంచమి ఆధ్యాత్మిక శోభ..

పాతపట్నం మేజర్ న్యూస్: ఫిబ్రవరి 3:



పాతపట్నం స్థానిక విక్టరీ పాఠశాలలో వసంత పంచమిని పురస్కరించుకుని సరస్వతి పూజ నిర్వహించారు. చిన్న పిల్లలు సరస్వతి మాత శ్లోకాలు పఠించారు. ఉపాధ్యాయులు ఎ్రా జా ది కా లు చేశారు. అనంతరం చిన్న పిల్లలతో సామూహిక అక్షరాభ్యాసాలు చేయించారు. ఈ కార్యక్రమములో ప్రిన్సిపాల్, యాజమాన్య సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బడ్జెట్ నిరాస పర్చిందని నిరసన



పూసపాటిరేగ, ఇటీవల ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ రాష్ట్రానికిగాని, వెనుకబడిన ఉత్తరాంధ్రకు గాను నిరాశని మిగల్చగ, కార్పోరేటర్లకు మాత్రం మేలు చేసే విధంగా ఉందని సిపిఎం జిల్లా కార్యదర్శి బచ్చల సూర్యనారాయణ అన్నారు. కేంద్ర బడ్జెట్ కు నిరసనగా పూసపాటిరేగ స్థానిక జాతీయ రహదారి వద్ద కార్మిక అనుబంధ సంఘ నాయకులతో కలిసి నిరసన కార్యక్రమాన్ని సిపిఎం జిల్లా కార్యదర్శి సూర్యనారాయణ ఆధ్వర్యంలో సోమవారం జరిగింది. మానవహారంగా ఏర్పడి నిరసన కార్యక్రమాన్ని నిర్వహించిన సూర్యనారాయణ అనంతరం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ నిర్వహించిన బడ్జెట్ కార్పొరేటర్లకు మాత్రమే ప్రగతిసేలా బడ్జెట్ అని పేద మధ్యతరగతి వర్గాలకు మాత్రం మరింత నిరాశాజనకంగానే మిగిల్చిందంటూ బడ్జెట్ పై తీవ్రమైన విమర్శలు చేశారు. బడ్జెట్లో సింహభాగం కొమ్ము కాసే విధంగా ఉందంటూ ఆరోపించారు. కార్పోరేటర్లకు 10 లక్షల కోట్లు కేటాయింపులు చేయడం సామాన్య మధ్యతరగతి వర్గాలకు ఎటువంటి ప్రయోజనం లేదన్నారు. గతంలో మధ్యాహ్న భోజన పథకానికి రూ. 2,800 కోట్లు కేటాయింపులు చేయగా తాజాగా ప్రవేశపెట్టిన బడ్జెట్లో రూ. 300 కోట్లు తగ్గించడమే కాకుండా అంగన్వాడీ కేంద్రాలకు కూడా ఆరకూర నిధులు ఏ సమకూర్చారు అంటూ కేంద్ర బడ్జెట్ తీరును తప్పు పట్టారు. ధరల నియంత్రణ కూడా తీసుకోకపోవడం పేద మధ్యతరగతి వర్గాల పట్ల బిజెపి ప్రభుత్వానికి ఎంత ప్రేమ ఉందో కేంద్ర బడ్జెట్ ఇందుకు నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్మికులు కూడా పాల్గొన్నారు.

## సంపద కేంద్రాలతోనే గ్రామాలలో పరిశుభ్రత.

**మార్చి 31నాటికి ఇంటి పన్ను శత శాతం వసూలు చేయాలి.**
**- డీపీఓ శిరీష రాణి**




అనకాపల్లి, ఫిబ్రవరి 3, మేజర్ న్యూస్



: సంపద కేంద్రాలతోనే గ్రామాలలో పరిశుభ్రత వాతావరణం ఏర్పడుతుందని జిల్లా గ్రామ పంచాయతీ అధికారిణి ఆర్. శిరీష రాణి అన్నారు. మండలంలోని పిసినికాడ పంచాయతీ పరిధిలోని బీ ఆర్ టీ కొలని గ్రామంలో గల చెత్త నుంచి సంపద తయారి కేంద్రాన్ని జిల్లా కోఆర్డినేటర్ ఈ.నాగలక్ష్మితో కలిసి ఆమె సోమవారం పరిశీలించారు. ఈ సందర్శనలో భాగంగా పంచాయతీ కార్యదర్శి నగేష్ కి, గ్రీన్ అంబాసడర్స్, గ్రీన్ గార్డులకు తగు సూచనలు జారీ చేశారు. ప్రతి ఇంటి నుండి తడి చెత్త, పొడి చెత్తను వేరువేరుగా పారిశుధ్య సిబ్బంది ద్వారా సేకరించి సంపద తయారీ కేంద్రానికి చెరవేయాలని, తడి చెత్త నుండి ఎరువును తయారు చేయించాలని తద్వారా గ్రామాన్ని మిక్కిలి పరిశుభ్రంగా, ఓడీఎఫ్ ప్లస్ రహిత గ్రామంగా తయారు చేయించాలని ఆదేశించారు. అదేవిధంగా వర్మి, డ్రై వేస్ట్, ప్లాస్టిక్ అమ్మకాలు జరిపించాలని, ప్రతిరోజూ వాటర్ ట్యాంక్ లు క్లోరినేషన్ చేయించాలని, వాటర్ ట్యాంక్ క్లీనింగ్లు చేయించాలని, శానిటేషన్ కు సంబంధించి అన్ని వివరాలు పీఆర్ – వన్ యాప్ లో ప్రతిరోజూ అప్డేట్ చేయాలని సూచనలు జారీ చేశారు. ఫిబ్రవరి 15 వ నాటికి ఎస్డబ్యూపీసీ షెడ్ పూర్తి కార్యాచరణలోకి తేవాలని, మార్చ్ 31వ తేది నాటికి ఇంటి పన్ను వసూలు 100 శాతం పూర్తి అయ్యేలా తగు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఈఓపీఆర్డి సత్యప్రసాద్, పంచాయతీ కార్యదర్శి నాగేష్, కూండ్రం పంచాయతీ కార్యదర్శి ఏ.లక్ష్మీ, సచివాలయం సిబ్బంది, పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## కారులో మంటలు..! ప్రయాణికులు సురక్షితం..

**- రోడ్లపై పంటల అరవేయడంతో సంభవిస్తున్న ప్రమాదాలు..**



నరసన్నపేట ఫిబ్రవరి 3 మేజర్ న్యూస్ :

జలుమూరు మండలం దొంపాక వద్ద మంటలు చెలరేగి కారు దగ్ధమైన దృశ్యం పలువురు చిత్రీకరించి సోషల్ మీడియాలో హల్చల్ చేశారు. విశాఖపట్నం మద్దిలపాలెం చెందిన ఐదుగురు భక్తులు అరసవెల్లి శ్రీ సూర్యనారాయణ స్వామి ఆలయాన్ని దర్శించుకుని, శ్రీకూర్మం కూర్మనాథ ఆలయాన్ని దర్శించుకుని శ్రీముఖలింగేశ్వరుని దర్శనానికి వెళ్తున్న క్రమంలో దొంపాక వద్దకు వచ్చేసరికి రోడ్డుపై ఆరవేసిన పెసర చేను దాటే సమయంలో అకస్మత్తుగా కారులో మంటలు చలరేగడంతో భయాందోళనకు గురైన ప్రయాణికులు వెంటనే కారును వదిలి పరుగులు తీశారు. వెంటనే అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించారు. గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లపై పంటలను ఆరవేసి, నూర్పులు చేపట్టడం వల్ల ఇలాంటి ప్రమాదాలు సంభవిస్తున్నాయని, అధికారులు చర్యలు చేపట్టాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.

## చైర్మన్ ఎన్నిక వాయిదా

పాలకొండ, మేజర్ న్యూస్



నగర పంచాయతీ లో చైర్మన్ కు జరగాల్సిన ఎన్నిక వాయిదా పడింది. ఎన్నికల అధికారి యశ్వంత్ రెడ్డి ఈ ప్రక్రియ ను మంగళవారం కు వాయిదా వేశారు. నగర పంచాయతీ చైర్మన్ ఎన్నికకు నోటిఫికేషన్ విడుదలైనప్పటి నుంచి రాజకీయాలు ఆసక్తికరమైన చర్చలు సాగాయి. సోమవారం ఎన్నికకు అధికారులంతా సిద్ధం చేశారు. ఉదయం 9 గంటల నుంచి సీఐ చంద్రమౌళి ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. నగర పంచాయతీ కమిషనర్ సర్వేశ్వరరావు సారథ్యంలో ఎన్నికలకు సర్వం సిద్ధం చేశారు. జేసీ యశ్వంత్ రెడ్డి ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. నగర పంచాయతీల్లో 20 వార్డులు ఉండగా తాజ మాజీ చైర్మన్ రాధా కుమారి రాజీనామాతో 19 మంది కౌన్సిలర్లు ఉన్నారు. వీరిలో ముగ్గురు టీడీపీ, చైర్మన్ అభ్యర్థిగా బరిలో ఉన్న 2 వార్డు కౌన్సిలర్లు, మిగిలిన వారంతా వైసీపీ కౌన్సిలర్లు ఉన్నారు. నగర పంచాయతీ సమావేశం మందిరంలో ఎన్నికకు ఏర్పాట్లు చేశారు. రిజర్వేషను ప్రాతిపాదికన అర్హత కలిగిన వ్యక్తి 2వ వార్డు కౌన్సిలరు మల్లేశ్వరి మాత్రమే ఉన్నారు. ఆమె నామినేషన్ దాఖలాలు చేయగా, వైసీపీ కౌన్సిలర్లు ఆమెకు వైసీపీ బిఫాం ద్వారా నామినేషన్ వేయాలని సూచించారు. దీనిపై సున్నితంగా తిరస్కరించింది. దీనిపై కొద్దిసేపు చిన్నపాటి సంభాషణ జరిగింది. ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ, టీడీపీ, జనసేన కౌన్సిలర్లు, మల్లేశ్వరి కలిసి కొద్దిగా చర్చలు జరుపుకుని వచ్చి.. స్వతంత్ర్య అభ్యర్థిగా ప్రకటించాలని కోరారు. దీనిపై జేసీ యశ్వంత్ రెడ్డి మాట్లాడుతూ మల్లేశ్వరి కౌన్సిలరుగా ఏ పార్టీ గుర్తుతో ఎన్నికయ్యారో.. ఆ పార్టీ అభ్యర్థిగా మాత్రమే ప్రకటించాల్సి ఉందని వివరించారు. దీనిపై ఎమ్మెల్యే వివరణ ఇచ్చినప్పటికీ సంతృప్తి లేకపోవడంతో ఎమ్మెల్యేతోపాటు, టీడీపీ, జనసేన సభ్యులు, నామినేషన్ వేసిన మల్లేశ్వరి బయటకు వెళ్లిపోయారు. దీంతో ఎన్నికల అధికారి యశ్వంత్ రెడ్డి ఉన్నతాధికారులను సంప్రదించి కోరం ఉన్నప్పటికీ ఎన్నిక జరగకపోవడానికి కారణాలను వివరించి ఎన్నిక మంగళవారంకు వాయిదా వేశారు.

### ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ గారి సేవా స్ఫూర్తితో పలు వార్డులలో సేవా కార్యక్రమాలులో

## నిమగ్నమైన కూటమి శ్రేణులు

**వాడ వాడలా వెల్లువెత్తిన సేవా కార్యక్రమాలు**

**నియోజకవర్గం లో పండుగలా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ గారి జన్మదిన వేడుకలు**





ఈరోజు దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ వంశీకృష్ణ శ్రీనివాస్ గారి జన్మదిన వేడుకలు పురస్కరించుకొని 36 వార్డు 34 వార్డు కూటమి స్రేణుల ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు . 36వ వార్డు ఏవిఎన్ కాలేజీ ఎదురుగా ఉన్న ప్రేమ సమాజంలో వున్న వారితో కలసి కేక్ కటింగ్ చేశారు. అదేవిధంగా దక్షిణ నియోజకవర్గం లో కాలుష్యం నియంత్రించాలని కోరుతూ మొక్కను నాటారు. ప్రజలందరూ కాలుష్య నివారణ కు తమ వంతుగా ప్రతి ఒక్కరు మొక్కలు విరివిగా నాటాలని పిలుపునిచ్చారు. అనంతరం ఉచిత మెడికల్ క్యాంపును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉచిత మెడికల్ క్యాంపును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో వంశీకృష్ణ శ్రీనివాస్ గారు మాట్లాడుతూ జన్మదిన సందర్భంగా అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్న కూటమి శ్రేణులకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని అన్నారు. కార్యక్రమంలో అనంతరం 34వ వార్డులో గీతం సంగీత్ ఎదురుగా ఉన్న ఎస్ జి సి కళ్యాణమండపం లో జరిగిన కేక్ కటింగ్ కార్యక్రమం అనంతరం ఏర్పాటు చేసిన అన్న సమారాధన కార్యక్రమంలో ఎమ్మెల్యే వంశీ శ్రీనివాస్ గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూటమి శ్రేణులు భారీ గజమాల వేసి సన్మానించారు ఎమ్మెల్యేగా సౌత్ ఎమ్మెల్యేగా వంశీకృష్ణ శ్రీనివాస్ గారు రాకతో ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపారని ఆనందం వ్యక్తం చేశారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్న వంశీకృష్ణ శ్రీనివాస్ గారిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కూటమి శ్రేణులు పాల్గొన్నారు..

## రాజకీయ పార్టీ లు ఎన్నికల నిబంధనలు కచ్చితంగా పాటించాలి: బొబ్బిలి ఆర్డీవో రామ్మోహనరావు



బొబ్బిలి, ఫిబ్రవరి 03: మేజర్ న్యూస్:

రానున్న ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ఆయా రాజకీయ పార్టీలు ఎన్నికల నిబంధనలు కచ్చితంగా పాటించాలని బొబ్బిలి ఆర్డీవో వి ఎస్ ఎస్ రామ్మోహనరావు తెలిపారు. ఈ మేరకు సోమవారం ఆర్డీవో కార్యాలయంలో పలు రాజకీయ పార్టీలు తో ఎన్నికల నిబంధనలు పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఎన్నికలు లో రాజకీయ పార్టీలు తమ విధి నిర్వహణలో ఎలాంటి ఉల్లంఘనలకు పాల్పడకుండా చూడాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఎం శ్రీను, ఎన్నికల డిటి గౌరీ శంకర్రావు, తెలుగు దేశం పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు వాసిరెడ్డి సత్యనారాయణ, వైఎస్సార్ సీపీ, బీజెపి నాయకులు పాల్గొన్నారు.

## హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో రథసప్తమి వేడుకలు!




విశాఖపట్నం తూర్పు, ఫిబ్రవరి 3.

తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మ ప్రచార పరిషత్ విశాఖపట్నం జిల్లా శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం విశాఖ నగరంలోని మురళీనగర్ వైశాఖి స్పోర్ట్స్ పార్కులో రథసప్తమి వేడుకలు ఘనంగా నిర్వహిస్తామని ప్రోగ్రాం అసిస్టెంట్ చల్లా సత్యన్నారాయణ సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. దీనికి సంబంధించిన బ్యానర్ ను ప్రదర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మంగళవారం ఉదయం ముందుగా ఆదిత్య పారాయణం చేసి, అనంతరం సూర్య నమస్కారాలు యోగా చేస్తామన్నారు. అనంతరం ప్రముఖుల దార్మికోపన్యాసం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమాన్ని విశాఖపట్నం జిల్లా హిందూ ధర్మ ప్రచార కమిటీ మరియు ఆర్ట్ ఆఫ్ లివింగ్ సమన్వయంతో నిర్వహిస్తా రన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మ ప్రచార పరిషత్ సభ్యులు పి.సత్యకుమార్, ఎంకెవివి సత్యన్నారాయణ, వి.వి.గోపాలరావు, ఎం.కాంతి కుమార్ పాల్గొన్నారు.

## త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం

ఆమదాలవలస, ఫిబ్రవరి 3, మేజర్ న్యూస్



రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకొని త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి హిందూ జ్ఞాన వేదిక (శ్రీకాకుళం) కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో సోమవారం ఆమదాలవలస పట్టణంలో ప్రచారాన్ని నిర్వహించారు. హిందూ జ్ఞాన వేదిక అధ్యక్షుడు సంతోష్ కుమార్ మాట్లాడుతూ త్రైత సిద్ధాంత ఆదికర్త ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల వారి ఆశీస్సులతో ధర్మ ప్రచారాన్ని నిర్వహిస్తూ ఉన్నామని చెప్పారు. రథసప్తమి విశిష్టత, ధర్మ ప్రచారం నిర్వహిస్తున్నామన్నారు. భగవద్గీత జ్ఞానం ప్రకారం క్రాంతి అంటే తిరుగుబాటని "సంక్రాంతి"అంటే మనిషి లోని దుర్గుణాలు తిరోగమనం అవుతాయని, సుఖ, భోగ వాంఛలను అగ్నికి ఆహుతి చేయాలని ధర్మ శాస్త్రం చెబుతుందన్నారు. అందుకే బోగి మంటలలో కోరికలు, సకల కర్మలు ఆహుతి చేయడమని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని అన్నారు. ధర్మ మార్గం లో ఎవరి కోరికలు ఉంటాయో అటువంటివారు ఉత్తరాయణం లో మోక్షం పొందగలుగు తారని చెప్పారు. శరీరం అనే రథంలో సప్తనాడీ కేంద్రాల అధిపతిగా ఆత్మ ఉందని తెలిసిన వారికే మోక్షం లభిస్తుందని విషయం గుర్తించినాడు అసలైన రథసప్తమని ధర్మ ప్రచారాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో జ్ఞాన వేదిక సభ్యులు దుర్గారావు వెంకటరావు రామకృష్ణ అప్పన్న లక్ష్మి వాసుదేవరావు అప్పలనాయుడు పాల్గొన్నారు.